జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 17 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 60 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు ,సూర్యోదయం : 05:52 AM , సూర్యాస్తమయం : 06:39 PM.దిన ఆనందాది యోగము : మాతంగ యోగము , ఫలితము: వాహన లాభం ,పెద్దల దర్శన భాగ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సుప్రీం జడ్జి జస్టిస్ బేలా త్రివేది పదవీవిరమణ

**ఎలాంటి ఫేర్‌వెల్ లేకుండా సాదాసీదాగా ముగిసిన ప్రస్థానం**

న్యూఢిల్లీ,మే16(ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టులో జడ్జిగా విధులు నిర్వర్తించిన జస్టిస్ బేలా ఎం త్రివేది శుక్రవారం పదవీవిరమణ చేశారు. సుప్రీంకోర్టులో ఆమె మూడున్నర ఏళ్ల పాటు జడ్జిగా విధులు నిర్వర్తించారు. సుప్రీంకోర్టులో

మిగతా1 2లో..

## ముగిసిన కాళేశ్వరం కమిషన్ విచారణ

**ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు కసరత్తు**

హైదరాబాద్,మే16(ప్రజాజ్యోతి): కాళేశ్వరంపై విచారణ చేస్తున్న కమిషన్ తన విచారణ ప్రక్రియను పూర్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి అందించాల్సిన నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ ఇప్పటికే సిద్ధం చేస్తున్నారు. నివేదికకు తుది

మిగతా 2లో..

# గ్రేటర్‌లో స్మార్ట్ పోల్స్

## ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్

- స్మార్ట్ పోల్స్ వినియోగంపై దృష్టి సారించాలి
- రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్
- వచ్చే మూడేళ్లలో మరింతగా పెరిగే ఛాన్స్
- డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి లక్ష్యం
- ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడేషన్‌పై దృష్టి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ స్పష్టీకరణ



File Photo

హైదరాబాద్,మే16(ప్రజాజ్యోతి): వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. విద్యుత్‌శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబోతోంది. విద్యుత్ లైన్ల ఆధునికీకరణపై దృష్టి సారించాలి. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఓఆర్ఆర్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరినట్లు–అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025–26లో విద్యుత్ డిమాండ్ 18,138 మెగావాట్లకు పెరుగుతుందని, 2034–35 నాటికి విద్యుత్ డిమాండ్ 31,808 మెగావాట్లకు చేరుతుందని అధికారులు

మిగతా 2లో..

**ఫ్యూచర్‌సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ఇక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదని ఆదేశించారు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని సూచించారు. సచివాలయం, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో ముందుగా ప్రయత్నించాలన్నారు. 160 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్ వినియోగించుకునేలా ప్రణాళిక చేయాలని, జీహెచ్ఎంసీ పరిధిలోని పుట్ పాత్‌లు, నాలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు.**

## 2025లో భారత్ జీడీపీ వృద్ధి 6.3 శాతం అంచనా

- అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థ
- ఐక్యరాజ్యసమితి కీలక నివేదిక విడుదల




న్యూఢిల్లీ,మే16(ప్రజాజ్యోతి): భారత జీడీపీ 2025 సంవత్సరానికి గానూ 6.3 శాతం ఉండనుందని ఐక్యరాజ్యసమితి అంచనా వేస్తోంది. ఆర్థిక వృద్ధి తక్కువగా ఉంటుందని అంచనా వేసినప్పటికీ.. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలుస్తుందని ఐరాసా తెలిపింది. స్థిరమైన వినియోగం, ప్రభుత్వ వ్యయం మద్దతుగా దేశం పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలిచింది. గురువారం ఐక్యరాజ్యసమితి ఓ కీలక నివేదికను విడుదల చేసింది. '2025 మధ్యలో ప్రపంచ ఆర్థిక పరిస్థితి– అవకాశాలు' పేరిట ఈ రిపోర్ట్ వెలువడింది.'2025లో వృద్ధి అంచనాలను 6.3 శాతానికి తగ్గించినప్పటికీ, బలమైన ప్రైవేట్ వినియోగం, ప్రభుత్వ పెట్టుబడుల కారణంగా భారతదేశం వేగంగా అభివృద్ధి

మిగతా 12లో..

## ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపాం

- అసలు సినిమా చూస్తామంటే చూపిస్తాం
- ఉగ్రవాదాన్ని ఆపకపోతే తడాఖా చూపుతాం
- మరోమారు పాక్‌కు రాజ్‌నాథ్ ఘాటు హెచ్చరిక
- భుజ్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన రక్షణ మంత్రి



భుజ్,మే16(ప్రజాజ్యోతి): దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాక్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆపరేషన్ సిందూర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు చూసిందంతా ఓ ట్రైలర్ మాత్రమేనని అన్నారు. శుక్రవారం భుజ్ ఏయిర్‌బేస్‌లో రాజ్‌నాథ్ పర్యటించారు.

మిగతా 12లో..

## వానాకాలం సాగుకు సన్నద్ధం కండి

- విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండాలి
- నకిలీ విత్తనాలవిక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- వ్యవసాయశాఖ అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం
- శాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష

హైదరాబాద్,మే16(ప్రజాజ్యోతి): వానాకాలం పంటల సాగుకు వ్యవసాయ శాఖ సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని జిల్లాల్లో సాగు విస్తీర్ణానికి సరిపడే విత్తనాలు, ఎరువులు రైతాంగానికి అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. నకిలీ విత్తనాలు, రైతులను మోసం చేసే కంపెనీలు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు గారితో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి వానాకాలం పంటల సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కల్తీ, నకిలీ విత్తనాల దందాను అరికట్టేందుకు అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాల వారీగా వ్యవసాయ శాఖ, పోలీస్ విభాగం సంయుక్తంగా టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించాలని, రాష్ట్ర సరిహద్దులు అన్ని చోట్ల టాస్క్ ఫోర్స్ నిఘా ఉంచాలని చెప్పారు. కల్తీ విత్తనాలు విక్రయించే,

మిగతా 2లో..



## ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

**ఆర్మీకి కృతజ్ఞతగా నేడు బీజేపీ తిరంగా యాత్ర**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**



హైదరాబాద్,మే16(ప్రజాజ్యోతి): భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు నిరూపించామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాక్ దిక్కుతోచని స్థితిలో కాళ్ల బేరానికి వచ్చిందని అన్నారు. దాని వైమానిక స్థావరాలు భారత్ దాడిలో ధ్వంసం అయ్యాయని అన్నారు. ఉగ్రవాదులకు ఊతమిస్తే ఇక పాక్ అంతు చూస్తామని ప్రధాని

మిగతా 12లో..

## హరీష్ రావు నివాసానికి కేటీఆర్

**దాదాపు రెండు గంటల పాటు సమావేశం**

హైదరాబాద్,మే16(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా, మాజీ మంత్రి, సిద్ధిపేట్ ఎమ్మెల్యే హరీశ్ రావు నివాసానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. ఈ సందర్భంగా దాదాపు రెండు గంటల పాటు– హరీష్ రావుతో సమావేశం అయినట్లు– తెలుస్తుంది. తాజా రాజకీయలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. దీంతో పాటు హరీష్ రావు తండ్రి ఆరోగ్య పరిస్థితిని కూడా కేటీఆర్ అడిగి తెలుసుకున్నట్లు– తెలుస్తుంది. అయితే, మరోవైపు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అమెరికాకు ప్రయాణమై వెళ్ళనున్నారు. తన కుమారుడి గ్రాడ్యుయేషన్ కార్యక్రమం కోసం ఆమె అమెరికాకు వెళ్తున్నారు. ఇప్పటికే యూఎస్ లో కవిత భర్త అనిల్ ఉన్నారు. ఈ నెల 23వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఇటువంటి సమయంలో కేటీ–ఆర్, హరీశ్ రావు సమావేశం కావడం పార్టీ వర్గాల్లో ఉత్కంఠ రేపుతుంది. కాగా శుక్రవారం ఉదయం

మిగతా 12లో..



## పిల్లలమర్రిని సందర్శించిన ప్రపంచ సుందరీమణులు

**గద్వాల, నారాయణపేట చేనేత చీరల ప్రదర్శన**

మహబూబ్‌నగర్,మే16(ప్రజాజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లాలోని 700 ఏళ్లనాటి పిల్లల మర్రిని ప్రపంచ సుందరీమణులు సందర్శించారు. పిల్లలమర్రి చరిత్ర, ప్రాముఖ్యతను అధికారులు వారికి వివరించారు. మే 10 నుంచి హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ 2025 పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీల్లో భాగంగా ఇవాళ 22 మంది అందగత్తెలతో కూడిన బృందం పిల్లలమర్రిని సందర్శించింది. అక్కడే ఉన్న విజయనగర కాలంనాటి రాజరాజేశ్వర ఆలయాన్ని సందర్శించారు. అక్కడి నుంచి సమీపంలోని పురావస్తుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మ్యూజియాన్ని వీక్షించారు. 16, 17, 18వ శతాబ్దం కాలం నాటి వస్తువులను, విగ్రహాలను పరిశీలించారు. సుమారు 3 నుంచి 4 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పిల్లలమర్రి మర్రి చెట్టు ఆవరణలో సుందరీమణులు మొక్కలు నాటారు. వారికి ఈ భారీ వృక్షం ప్రాధాన్యత గురించి తెలియజేస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ మర్రిచెట్టు సంరక్షణ తీరు, భావితరాలకు అందించేందుకు తీసుకుంటున్న చర్యలపై అధికారులు ముద్దుగుమ్మలకు వివరించారు. ప్రత్యేక అతిథులను ఆకట్టుకునేలా పిల్లలమర్రి ప్రాంతాన్ని ఆకట్టుకునేలా అధికారులు తీర్చిదిద్దారు. వాల్ పెయింటింగ్, ల్యాండ్ స్కేపింగ్, పచ్చదనం, మహావృక్షం వద్ద ఆకర్షణీయమైన పూలమొక్కలు, ఫొటో షూట్‌కు అనుగుణంగా వ్యూ పాయింట్‌లను ఉంచారు. ప్రపంచ సుందరీమణుల సందర్శన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పిల్లలమర్రి అందాలను అందాల భామలు వారి ఫోన్లలో బంధించుకున్నారు.



## మంత్రి కొండా సురేఖ నిజాలు మాట్లాడారు

**తెలంగాణలో కాంగ్రెస్ కమిషన్ సర్కార్**

**ఎక్స్ వేదికగా పోస్ట్‌చేసిన కేటీఆర్**

**తన వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేస్తున్నారన్న సురేఖ**

హైదరాబాద్,మే16(ప్రజాజ్యోతి): వరంగల్‌లో గురువారం మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి.

మిగతా 2లో..

## భారత్ సిందూర్ ఆపరేషన్ భేష్

**పాక్‌లో ఎక్కడైనా దాడిచేయగల సమర్థత**

**అమెరికా రక్షణ రంగ నిపుణుడు జాన్ స్పెన్సర్**

న్యూయార్క్,మే 16(ప్రజాజ్యోతి): ఉగ్రవాదాన్ని పోత్సహిస్తున్న పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను అమెరికా రక్షణ రంగ నిపుణుడు జాన్ స్పెన్సర్ సమర్థించారు. పాక్‌పై భారత్ దాడి, రక్షణాత్మక ఆధిపత్యాన్ని ప్రదర్శించిందన్నారు. ఈ ఆపరేషన్‌తో పాకిస్థాన్‌లోని

మిగతా 2లో..




## ఇస్రో మరో ముందడుగు..

**18న నింగిలోకి పీఎస్ఎల్వీసి 61 రాకెట్**

**దేశ భద్రత లక్ష్యంగా ఇస్రో 101వ రాకెట్ ప్రయోగం**

న్యూఢిల్లీ,మే16(ప్రజాజ్యోతి): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో భారతదేశ భద్రతే లక్ష్యంగా మరో అడుగు ముందుకు వేసి ఈనెల 18న ఉదయం 5.59 ని,, లకు శ్రీహరి కోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి పీఎస్ఎల్వీ సి 61 రాకెట్ ప్రయోగం ద్వారా %జూూ%-09 అనే సాటిలైట్ విజయవంతం గా కక్షలోకి పంపనుంది. భారత దేశ రక్షణ రంగానికి దోహదపడే ఈ భూ పరిశీలన ఉపగ్రహం ఉపగ్రహాన్ని నింగికి పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు శ్రీహరికోటలో అన్ని సన్నాహాలు సిద్ధం చేసింది. రాకెట్ అసెంబ్లింగ్ భవనం వద్ద రాకెట్ అనుసంధాన పనులు పూర్తి చేసి %ూూాఎ.. జ%61 రాకెట్ ను ప్రయోగ వేదిక వద్దకు విజయవంతం గా తరలించి రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఇస్రోకు ఎంతో పేరు ప్రతిష్ఠలు తీసుకు వస్తున్న పిఎస్ఎల్వి లాంచ్ వెహికల్ ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పీఎస్ఎల్వీ సి 61 రాకెట్ ప్రయోగం ద్వారా ఈవో ఎస్ జీరో నైన్

మిగతా 12లో..

# సంపాదకీయం

## అకాల వర్షాలతో కుదేలు !

ఏ ప్రభుత్వం వచ్చినా అన్నదాతలను ఆదుకోవడం లేదన్నది అర్థం అయ్యింది. అకాల వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు లబోదిబోమంటున్నా అధికారులు మాత్రం రైతుల వద్దకు వెళ్లడం లేదు. మార్కెట్ కమిటీలు ఉన్నా ఉత్తిదే అని తేలింది. మంత్రులు ప్రకటనలకే పరిమితం అయ్యారు. ఇటీవల ధాన్యం అకాల వర్షాలకు పూర్తిగా తడిసిపోయింది. అలాగే ధాన్యం కొనుగోళ్లు చురుకుగా సాగడం లేదు. గత ప్రభుత్వం ప్రచారార్భాటం చేసిందే తప్ప కొనుగోళ్లపై చిత్తశుద్ధి ప్రకటించలేదు. ఇప్పుడేమో ధర్నాలు, ఆందోళనలకు బిఆర్ఎస్ పిలుపునివ్వడం సిగ్గుచేటు. ఇకపోతే కాంగ్రెస్ కూడా అదే దారిలో నాడుస్తోంది. క్షేత్రస్థాయిలో మార్కెటింగ్ సిబ్బందిని పంపి ధాన్యం మొత్తాన్ని కొనేలా ప్రణాళికలు సిద్ధం చేయలేదు. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడం అన్నదాతలకు కష్టంగా మారింది. ఇప్పటికే ధరల హెచ్చు తగ్గులతో తీవ్రంగా నష్టపోతుండగా, పంటను అమ్ముకోలేని పరిస్థితి నెలకొంది. వరి, వేరుశనగ, జొన్న,మక్క జొన్న ఇలా పంట ఏదైనా కొనుగోళు సక్రమంగా లేవు. మిల్లుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో రైతులు ఆందోళనకు దిగుతున్నారు. కొన్నిచోట్ల రైతులు మార్కెట్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేయగా వ్యాపారులను అడగాలని సూచించారు. రైతులు మిల్లుల వద్దకు వెళ్లి కొనుగోలు చేయాలని కోరగా కొందరు నిరాకరించారు. ఓ వైపు మబ్బులు కమ్ముకొస్తున్న వేళ ఉదయం నుంచి సాయంత్రం వరకు చూసి ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో చేసేదేమీ లేక జిల్లాల్లో వేరుశనగ రైతులు మళ్లీ బస్తాల్లో నింపుకొని ఇళ్లకు తీసుకెళ్లారు. పంట పండించడం ఒక ఎత్తయితే పంట అమ్ముకోవడం మరో ఎత్తవుతున్నది. మార్కెట్‌లో వేరుశనగను ఎవరూ ఖరీదు చేయకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. మిల్లుల వద్దకు వెళ్లి అడిగితే తక్కువ ధరకు కొంటామంటున్నరు. ఎకరానికి 10 క్వింటాళ్లకు పైగా దిగుబడి రావాల్సి ఉండగా, 5 క్వింటాళ్లే వచ్చింది. దిగుబడి తగ్గి నష్టపోగా, ధర లేకపోవడం, వ్యాపారులు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడంతో సాగుచేయడం భారంగా మారుతోంది. పెట్టిన పెట్టుబడి రాక ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. మద్దతు ధర చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైంది. ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో అకాల వర్షానికి వడ్ల బస్తాలు తడిసి ముద్దయ్యాయని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ధాన్యం తూకం వేయకుండా, తూకం వేసిన ధాన్యం తరలించకుండా నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయని, రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ధాన్యం తడుస్తున్నదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటాల సంఖ్య పెంచి లారీల కొరత తీరుస్తామని హామీ ఇవ్వాలని కోరుతున్నారు. తామే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం పది రోజుల నుంచి తూకం చేయడం లేదు. సొసైటీ వాళ్లను అడిగితే రైస్‌మిల్లర్లు వద్దని చెబుతున్నారని సమాధానం ఇస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి మా రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ధాన్యం కొనకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసింది. మొలకలు వస్తున్నాయి. అధికారులు స్పందించి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాల్సి ఉంది. ఇకపోతే ఇటీవల కురిసిన అకాల వర్షం రైతులకు అపార నష్టం మిగిల్చింది. పలు గ్రామాల రైతులు విక్రయానికి తీసుకొచ్చిన జొన్నలతోపాటు తూకం వేసిన జొన్న బస్తాలు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. జొన్నలను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చామని, తూకం వేసిన అనంతరం లారీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని రైతులు తెలిపారు. జొన్న బస్తాలను తరలించేందుకు ఒక్కో బస్తాకి రూ.10-రూ.20 తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రం అంతటా ఇదే దుస్థితి నెలకొంది. వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టి రైతులకు ఊరట కల్పించాల్సి ఉంది. ఇకపోతే గత నాలుగేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్న రైతన్నలకు వాతావరణశాఖ శుభవార్త అందజేసింది. ఈ ఏడాది ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉంది. మే 27ననే నైరుతి రుతుపవనాలు రానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.. వాతావరణశాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం నమోదు కావచ్చని అంచనా వేసింది. ఆగస్టు- సెప్టెంబరు నాటికి ఎక్కువ వర్షపాతం నమోదు కావచ్చని వెల్లడించింది. వాయవ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. గతేడాది నైరుతి రుతుపవనాలు రాక ఆలస్యం కావడంతోపాటు..దేశంలోనూ వివిధ ప్రాంతాలకు ఆలస్యంగా విస్తరించడంతో తొలకరి జల్లుల కోసం రైతులు కళ్లు కాయలు కాసే వరకు ఎదురు చూశారు. పైగా నైరుతి రుతుపవనాల ప్రభావం కూడా తొలినాళ్లలో పెద్దగా లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండుతున్న ఎండాకాలం ప్రజలందరికీ వాతావరణశాఖ చల్లటి కబురు పంపింది. నైరుతి రుతుపవనాలు ఇప్పటికే అండమాన్‌ను తాకాయి. ఇప్పటికే వర్షాలు లేక జలాశయాలన్నీ ఖాళీ అయ్యాయి. రుతుపవనాలు రాకతో విస్తరంగా వర్షాలు కురవనున్నాయి. సరైన సమయంలో రుతుపవనాలు పలకరిస్తే....సకాలంలో పంటలు వేయడం వల్ల ఆ తర్వాత వచ్చే తుపాన్‌లు, వరదల నుంచి పంటను కాపాడుకునే అవకాశం ఉంది. వాతావరణశాఖ తెలిపిన చల్లని కబురుతో రైతుల ముఖంలో వెలుగులు నిండాయి. ఇప్పటికే పంటపొలాలను సిద్ధం చేసుకుని వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. మనదేశంలో నైరుతి రుతుపవనాల వల్లే విస్తరంగా వర్షాలు కురుస్తాయి. వర్షాధార పంటలకూ ఇవే ఆధారం. దేశంలో జూన్, జులై నెలలో పడే వర్షాలే అత్యంత కీలకం. సాధారణంగా నైరుతి రుతుపవనాలు కొంచెం అటు, ఇటుగా జూన్ తొలివారంలోనే దేశంలోకి ప్రవేశిస్తాయి. గతేడాది జూన్ 8న రాగా...ఈసారి వారం రోజులు ముందుగానే పలకరించనున్నాయి. ఒకసారి కేరళలోకి ప్రవేశించిన తర్వాత వారం పదిరోజుల్లోనే దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. తెలంగాణ ఏపీ భూభాగంపైకి విస్తరించి సమృద్ధిగా వర్షాలు కురిపిస్తాయి. వర్షాధార పంటలపైనే ఆధారపడే తెలుగు రాష్ట్రాల ప్రజలకు నైరుతి రుతుపవనాల రాక ఎంతో కీలకం. అనుకున్న సమయం కన్నా ఆలస్యం కావడం వల్ల తొలినాళ్లలో వర్షాలు లేక ఇబ్బందిపడిన రైతులు... ఆ తర్వాత పంటలు చేతికొచ్చే సమయంలో కుంభవృష్టితో మరోసారి నష్టపోయారు. ఈసారి సకాలంలో వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ కబురుతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి.

## మంత్రి కొండా సురేఖ నిజాలు మాట్లాడారు

మొదటిపేజీ తరువాయి..

మంత్రులు డబ్బులు తీసిన తర్వాతే ఫైళ్లపై సంతకాలు పెడతారని ఆమె చెప్పిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా శుక్రవారం స్పందించారు. కొండా సురేఖ మాట్లాడిన కొన్ని నిజాలకు అభినందనలు అని, తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ కమిషన్ సర్కార్ నడుస్తోందని విమర్శించారు. 30 శాతం కమిషన్ లేకుండా ఫైళ్లపై మంత్రులు సంతకాలు పెట్టరని వారి సహచర మంత్రులే చెబుతున్నారని, సచివాలయం లోపల కాంట్రాక్టర్లు ధర్నాలు చేయడం చూస్తే, ఈ వ్యవస్థలో కమిషన్ వ్యవహారం ఎంత లోతుగా ఉందో స్పష్టమవుతోందన్నారు. మంత్రుల పేర్లను బహిర్గతం చేసి ప్రజలకు సత్యం చెప్పాలని కొండా సురేఖని కోరుతున్నానని, రేవంత్ రెడ్డి లేదా రాహుల్ గాంధీ, ఈ ఆరోపణలపై విచారణకు ఆదేశిస్తారా? అంటూ కేటీఆర్ విమర్శల వర్షం కురిపించారు. అయితే దీనిపై కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తాను చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తప్పుగా ప్రచారం చేస్తోందని, తన మాటల ఉద్దేశం గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులపైనేనని స్పష్టం చేశారు. పనులకు అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారు అన్నదే నా మాట. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతలపై ఎలాంటి విమర్శలు చేయలేదంటూ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారానికి తావు ఇవ్వడం సరైంది కాదని ఆమె పేర్కొన్నారు. ఓ అభివృద్ధి కార్యక్రమానికి భూమి పూజ సందర్భంగా తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. వరంగల్‌లోని కృష్ణా కాలనీలో బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి అరబిందో ఫార్మా కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రూ.4.5కోట్లతో భవనం నిర్మించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. 'క్లియరెన్స్ కోసం మంత్రుల వద్దకు కొన్ని ఫైల్స్ వస్తుంటాయి. మామూలుగా మంత్రులు అలాంటి ఫైల్స్ వచ్చినప్పుడు డబ్బులు తీసుకుని క్లియరెన్స్ ఇస్తుంటారు. మేం మాత్రం మాకు నయా పైసా ఇవ్వాల్సిన అవసరం లేదు.. సామాజిక బాధ్యతగా స్కూల్‌ను అభివృద్ధి చేయాలని కోరాం' అని ఆమె వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. తన వ్యాఖ్యలు కలకలం సృష్టించడంతో కొండా సురేఖ వివరణ ఇచ్చారు. భారాస ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారన్నారు. ఇలా తప్పుడు ప్రచారం చేయడం సహేతుకం కాదని చెప్పారు. ఏ పని-కై-నా అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారని అన్నానని తెలిపారు.

## వానాకాలం సాగుకు సన్నద్ధం కండి

మొదటిపేజీ తరువాయి..

నిల్వలు, రవాణా చేస్తున్న వారెవరినీ ఉపేక్షించకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. నకిలీ దందా చేసే వ్యాపారులపై పీడీ యాక్ట్ కేసులు పెట్టాలన్నారు. విత్తనాలు, ఎరువులకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మాట్లాడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారిని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. కల్తీ విత్తనాల బారిన పడకుండా రైతుల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు చెప్పారు. అన్ని జిల్లాల్లో సరిపడే విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రి గారికి వివరించారు. ఈ సీజన్లో వరి, పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుందని, రైతుల నుంచి డిమాండ్ ఉన్న అన్ని కంపెనీల విత్తనాలు మార్కెట్లో ఉన్నాయని చెప్పారు. ఎరువులు, విత్తనాల గురించి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి భరోసానిచ్చారు. ఈసారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో, రాష్ట్రంలోనూ వానలు ముందుగానే కురిసే అవకాశముందని వాతావరణ శాఖ చేసిన సూచనలను రైతులు గమనించాలన్నారు.

# గ్రేటర్‌లో స్మార్ట్ పోల్స్

మొదటిపేజీ తరువాయి..

వివరించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎంకి అధికారులు వివరించారు.



File Photo

గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది అన్నారు. 2025-26లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగుతుందని అంచనా వేశారు. 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు- ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది అన్నారు. విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి.. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్టులకు విద్యుత్ అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు- ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను లెక్కలోకి తీసుకోవాలి.. కొత్తగా ఏర్పాటు- చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ ను దృష్టిలో పెట్టు-కుని ముందుకు కొనసాగాలని చెప్పుకొచ్చారు.


భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుంది.. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నా మని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. అయితే, రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైనా దృష్టి సారించాలి.. ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు- చేయాలని ఆయన తెలిపారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదు.. హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు- చేయాలని సూచించారు. అలాగే, సెక్రటె-రియట్, నెక్లస్ రోడ్, కేబీఆర్ పార్కు లాంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను అందుబాటులోకి తీసుకు రావాలని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# ఆపరేషన్ సిందూర్‌తో పెరగనున్న రక్షణ బడ్జెట్

## మరో 50వేల కోట్లు కేటాయించున్న కేంద్రం

## తాజా కేటాయింపులపై సన్నాహాలు?

న్యూఢిల్లీ,మే16(ప్రజాజ్యోతి): భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణరంగం విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు- సమాచారం. ఆ రంగానికి రూ.50,000 కోట్ల మేర బడ్జెట్ లో అదనపు కేటాయింపులు చేపట్టవచ్చని తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రభుత్వం ఈ దిశగా సన్నాహాలు చేస్తుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. తాజాగా పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో రక్షణశాఖకు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు- దాటుతాయని ఆ వర్గాలు తెలిపాయి. ఇండియన్ ఆర్మీ వరుస విజయాలు సాధించిన నేపథ్యంలో.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రక్షణ శాఖకు మరో 50 వేల కోట్ల రూపాయల నిధుల్ని కేటాయించాలని భావిస్తున్నట్లు- తెలుస్తోంది. పహల్గామ్ దాడి తర్వాత భారత్ ఏ విధంగా స్పందిస్తుందా.. అని ప్రతీ భారత పౌరుడితో పాటు ప్రపంచం మొత్తం ఎంతో ఆత్రుతగా ఎదురు చూసింది. ఎవ్వరూ ఊహించని విధంగా ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. పాకిస్తాన్‌లోకి చొచ్చుకెళ్లి మరీ ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదులపై దాడులు చేసింది. వంద మంది ఉగ్రవాదులు ఈ దాడుల్లో చనిపోయారు. తర్వాత రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధంలో కూడా భారత్ తన సత్తా ఏంటో చూపించింది. పాకిస్తాన్‌లోని ఏయిర్‌బేస్‌లు, ఆర్మీ పోస్టులను ధ్వంసం చేసింది. 2025.. 2026 సంవత్సరానికి గాను భారత ప్రభుత్వం రక్షణ శాఖకు 6.81 లక్షల కోట్లను కేటాయించింది. గత సంవత్సరం కంటే ఇది చాలా ఎక్కువ. 2024..2025 సంవత్సరానికి గానూ కేంద్రం 6.22 కోట్లను కేటాయించింది. 2025..2026 సంవత్సరానికి ఆ నిధుల్ని 9.2



శాతం పెంచేసింది. వచ్చే బడ్జెట్.. అంటే 2026, 2027 సంవత్సరానికి గాను 6.81 లక్షల కోట్లకు మరో 50 వేల కోట్లు వచ్చి చేరే అవకాశం ఉంది. మొత్తంగా రక్షణ శాఖ బడ్జెట్ ఏకంగా 7 లక్షల కోట్లకు పైకే చేరుతుంది. ఇందుకు సంబంధించిన ఫైల్ వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం పొందనుంది. ఏడు లక్షల కోట్ల బడ్జెట్ మొత్తాన్ని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆయుధాల కొనుగోళ్లు, ఇతర అవసరమైన వస్తువుల కొనుగోలుకు వాడనున్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రక్షణ శాఖపై ఎక్కువగా శ్రద్ధ చూపుతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే ఏకంగా రూ. 2.29 లక్షల కోట్లను కేటాయించారు. చైనా, పాకిస్థాన్ నుంచి భద్రతా సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో రక్షణరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఆర్థిక సంవత్సరానికి కేంద్రం బడ్జెట్‌లో కేటాయింపులను ప్రభుత్వం పెంచిన సంగతి తెలిసిందే. రూ.50వేల కోట్ల అనుబంధ బడ్జెట్‌లో నిధులను పరిశోధన, ఆయుధాలు, అవసరమైన పరికరాల కొనుగోలుకు ఉపయోగించే అవకాశాలున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరానికి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో డిఫెన్స్ కేటాయింపులు రూ.2.29 లక్షల కోట్లుగా ఉన్నాయి. మొత్తం వార్షిక పద్దులో 13 శాతం రక్షణకే కేటాయించారు.

# ఆపరేషన్ సిందూర్‌తో భారత్ శక్తి చాటాం

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,మే16(ప్రజాజ్యోతి): ఇటీవలి ఆపరేషన్ సిందూర్ భారతదేశపు త్రివిధ దళాల శక్తి సంపన్నతను ప్రపంచానికి చాటి చెప్పిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ప్రధాని మోడీ స్థిరమైన రాజకీయ సంకల్పం, మరోవైపు పలు కీలక సంస్థల నిర్దిష్ట ఇంటలిజెన్స్ సమాచార క్రోడీకరణ, దేశ సాయుధ బలగాల పోరాట పటిమ, ఈ మూడు అంశాలు భారత్ అంటే ఏమిటీ,మన శక్తి ఏ పాటిది? అనే కీలక విషయాలను వెల్లడించిందని వివరించారు. దేశ రాజధానిలో శుక్రవారం అధునాతన మల్టి ఏజెన్సీ సెంటర్ ప్రారంభం తరువాతి సభలో ఆయన మాట్లాడారు. ఎప్పటికప్పుడు ఇంటలిజెన్స్ సమాచార సేకరణ , పలు సంస్థల మధ్య పంపిణీ, సముచిత సమన్వయం నిర్వహణకు ఈ కీలక కేంద్రం ఏర్పాటు- జరిగింది. ఓ ధృఢమైన నాయకత్వం, గురి తప్పని సమాచార సేకరణ, నిరుపమాన దాడుల శక్తియుక్తులు ఇప్పుడు దేశాన్ని మరింత శక్తివంతం చేశాయని అమిత్ షా ఈ సందర్భంగా తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత చోటు-చేసుకున్న మన అత్యంత కీలకమైన ఆపరేషన్ సిదూర ప్రధాని మోడీ చెక్కుచెదరని రాజకీయ చిత్తశుద్ధికి, మొక్కవోని ధక్షతకు నిదర్శనం అయిందని పేర్కొన్నారు. ఇక్కడ ప్రారంభం అయిన మల్టీ ఏజెన్సీ సెంటర్ దేశ ఇంటలిజెన్స్ బ్యూరో పరిధిలో పనిచేస్తుంది. 26/11 ముంబై దాడుల తరువాతి క్రమంలో దేశంలో పలు స్థాయిల నిఘా సమాచార వ్యవస్థల మధ్య సత్వర సమగ్ర రీతి సమన్వయానికి ఈ మల్టీ ఏజెన్సీ సెంటర్ ఏర్పాటు- జరిగింది. సకాలంలో సమాచారం సేకరించడం తరువాతి



క్రమంలో పలు సంస్థల సమన్వయంతో తీసుకోవల్సిన చర్యల గురించి ఆలోచించి తాత్సారం లేకుండా స్పందించడం ఈ ఏజెన్సీ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల ఏప్రిల్ 19న ప్రపంచంలోని ఐదో ఎత్తైన శిఖరం మౌంట్ మాకాలును(8,485 మీటర్లు) విజయవంతంగా అధిరోహించిన ఐటీబీపీని అమిత్ షా అభినందించారు. "ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ %ఖదీూ% సిబ్బంది పర్వత శిఖరంపై తిరంగ జెండాను ఎగురవేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకొచ్చిన స్వచ్ఛ భారత్ అభియాన్ స్ఫూర్తితో పరిశుభ్రతా డ్రైవ్‌ను నిర్వహించారు. 150 కిలోల చెత్తను తొలగించారు" అని ఐటీబీపీ జవాన్లను కొనియాడారు. సిబ్బంది ధైర్యం, నిబద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. కేంద్ర సాయుధ పోలీసు దళం (%జూ్రాఖీ%) విభాగమైన ఐటీబీపీ ఈ శిఖరాన్ని అధిరోహించడం ఇదే మొదటిసారి అని సీఏపీఎఫ్ తెలిపింది. మౌంట్ మకాలు చైనా-నేపాల్ సరిహద్దులో ఉంది. మార్చి 21న దిల్లీలోని ఐటీపీబీ ప్రధాన కార్యాలయంలో ఈ చారిత్రాత్మక అంతర్జాతీయ పర్వతారోహణ యాత్ర ప్రారంభమైంది. డిప్యూటీ కమాండెంట్ అనూప్ కుమార్ నేగి నేతృత్వంలో, డిప్యూటీ కమాండెంట్ నిహాస్ సురేష్ డిప్యూటీ లీడర్‌గా, 12 మంది సభ్యుల యాత్రా బృందాన్ని ఆరుగురు సభ్యులతో రెండు గ్రూపులుగా విభజించారు. ఈ యాత్రలో భాగంగా రెండు బృందాలు మౌంట్ మకాలు, మౌంట్ అన్నపూర్ణను (8,091 మీటర్లు) అధిరోహించారు. విజయవంతమైన అధిరోహకులలో అసిస్టెంట్ కమాండెంట్ సంజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ (%ఎజ%) సోనమ్ స్టోబ్డాన్, %ఎజ% ప్రదీప్ పన్వర్, %ఎజ% బహదూర్ చంద్, కానిస్టేబుల్ విమల్ కుమార్ ఉన్నారు.

## ముగిసిన కాళేశ్వరం కమిషన్ విచారణ

మొదటిపేజీ తరువాయి..

మెరుగులు దిద్ది ఈనెల మూడో వారంలో రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గతేడాది నుంచి విచారణ చేస్తోంది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై కమిషన్ విచారణ జరిపింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను విచారించింది. వారి నుంచి అఫిడవిట్లు- తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. కాగ్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికలను కూడా కమిషన్ పరిశీలించింది. అన్ని అంశాలను కమిషన్ పరిగణనలోకి తీసుకొంది. గత ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ను కూడా విచారణకు పిలవాలని కమిషన్ మొదట భావించింది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో వారిని విచారణకు పిలవాల్సిన అవసరం లేదన్న అభిప్రాయానికి కమిషన్ వచ్చినట్టు- సమాచారం.

## సుప్రీం జడ్జి జస్టిస్ బేలా త్రివేది పదవీవిరమణ

మొదటిపేజీ తరువాయి..

జడ్జిగా చేసిన 11వ మహిళగా ఆమె కీర్తికెక్కారు. 1995 జూలైలో గుజరాత్‌లోని ట్రయల్ కోర్టు నుంచి ఆమె జర్నీ స్టార్ట్ అయ్యింది. సుప్రీంకోర్టు ఇచ్చిన అనేక కీలక



తీర్పుల్లో బేలా త్రివేది పాత్ర ఉన్నది. బేలా త్రివేది జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన కోర్టులోనే.. ఆమె తండ్రి కూడా జడ్జిగా ఉన్నారు. ఈ విషయం అప్పట్లో చర్చనీయాంశమైంది. లిమ్కా బుక్ ఆఫ్ ఇండియన్ రికార్డుల్లోకి కూడా ఆమె ఎక్కారు. 2021, ఆగస్టు 31వ తేదీన అత్యున్నత న్యాయస్థానం బేలా త్రివేదిని జడ్జిగా ప్రమోషన్ కల్పించారు. ఆ సమయంలో మొత్తం 9 మంది కొత్త జడ్జీలను ప్రకటించారు. ముగ్గురు మహిళల్లో ఈమె ఒకరు. వెనుకబడిన తరగతుల వారికి 10 శాతం కోటా ఇవ్వాలని తీర్పు ఇచ్చిన అయిదుగురు సభ్యుల ధర్మాసనంలో బేలా త్రివేది ఉన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటు- చేసిన ఏడుగురు సభ్యుల ధర్మాసనంలోనూ ఆమె ఉన్నారు. ఎస్సీ జాబితాలో మార్పులు చేయంటే అది పార్లమెంట్ ద్వారే చేయాలని ఆమె ఓ 85 పేజీల నివేదిక తయారు చేసింది. పోక్సో చట్టానికి చెందిన ఓ కేసులో కీలక తీర్పు ఇచ్చారు. కామవాంఛతో మైనర్లను తాకితే అది లైంగిక దాడి అవుతుందని 2021లో తీర్పు ఇచ్చిన బెంచ్‌లో ఆమె ఉన్నారు. గుజరాత్‌లోని పటాన్‌లో 1960, జూన్ 10వ తేదీన ఆమె జన్మించారు. గుజరాత్ హైకోర్టులో ఆమె పదేళ్ల పాటు- లాయర్గా ప్రాక్టీస్ చేశారు. 1995, జూలై 1వ తేదీన అహ్మదాబాద్‌లోని సెషన్స్ కోర్టులో జడ్జిగా నియమించారు. హైకోర్టులో రిజిస్ట్రార్ విజిలెన్స్, గుజరాత్ సర్కారులో న్యాయ కార్యదర్శిగా చేశారు. రిటైర్మెంట్ సందర్భంగా సుప్రీకోర్టు న్యాయవాదుల సంఘాలు ఎటువంటి ఫేర్‌వెల్ కార్యక్రమాన్ని ఏర్పాటు- చేయలేదు. దీని పట్ల విమర్శలు వస్తున్నాయి. సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఏజీ మాషి.. లాయర్ సంఘాలను తప్పుపట్టారు. సాధారణంగా సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్, సుప్రీంకోర్టు అడ్వకేట్స్ ఆన్ రికార్డు అసోసియేషన్ సంఘాలు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తుంటాయి. అయితే జస్టిస్ బేలా త్రివేది రిటైర్మెంట్ గురించి మాత్రం ఆ సంఘాలు ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వలేదు.

## భారత్ సిందూర్ ఆపరేషన్ భేష్

మొదటిపేజీ తరువాయి..

ఏ ప్రదేశంలోనైనా ఎప్పుడైనా దాడి చేయగలమన్న సందేశాన్ని దాయాదికి పంపిందన్నారు. ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడేకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో జాన్ స్పెన్సర్ మాట్లాడుతూ.. భారత రక్షణ వ్యవస్థలతో పోలిస్తే చైనా, పాక్ ఎయిర్ డిఫెన్స్ చాలా బలహీనమని అభిప్రాయపడ్డారు. భారత్ సామర్థ్యం ముందు అవి ఎందుకూ పనికిరావన్నారు. 'అటు- దాడికి అవసరమైన దూకుడును, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని భారత్ చూపించింది. పాక్ డ్రోన్ దాడులు, హై-స్పీడ్ క్షిపణులను ఎదుర్కోవడంతో సహా తనను తాను విజయవంతంగా రక్షించుకోవడంలో భారత్ విజయవంతమైంది. పాక్‌ను ఎప్పుడైనా, ఎక్కడైనా దెబ్బ కొట్టగలమని నిరూపించింది. భారత్‌పై దాడికి చైనా వైమానిక రక్షణ వ్యవస్థను పాక్ ఉపయోగించింది. అవి ఘోరంగా విఫలమయ్యాయి. భారత సామర్థ్యం ముందు అవి నిలువలేకపోయాయి. భారతదేశ అధునాతన సైనిక సామర్థ్యానికి బ్రహ్మోస్ క్షిపణి నిదర్శనం. చైనా, పాక్ వైమానిక రక్షణ వ్యవస్థలను బ్రహ్మోస్ ధ్వంసం చేసేసింది' అంటూ భారత్ సామర్థ్యాన్ని కీర్తించారు. కాగా, పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్‌తో గట్టి బదులు తీర్చుకున్న విషయం తెలిసిందే. దీనికి ప్రతిదాడిగా మే 10న భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇస్లామాబాద్ డ్రోన్, క్షిపణి దాడులకు యత్నించింది. దీంతో భారత్ పాక్ భూభాగంలోని 11 వైమానిక స్థావరాలపై దాడి చేసింది. ఈ దాడులకు భారత్ 'బ్రహ్మోస్' క్షిపణులను వాడింది.

# భూభారతితో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి









**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే16, (ప్రజాజ్యోతి) :** రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ హాలులో శుక్రవారం నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో మంత్రి డి. అనసూయ (సీతక్క), సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, కలెక్టర్ అభిలాష అభినవ్, శాసన సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల భూసమస్యలు తొలగించేందుకు భూభారతి చట్టం ప్రభావవంతంగా అమలవుతుందన్నారు. రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. భూములకు సంబంధించి వాస్తవిక డేటాతో పత్రాలు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో వివాదాలు తలెత్తే అవకాశం ఉండదన్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్టు తెలిపారు. భూభారతిలో అప్పీల్ వ్యవస్థను క్రమబద్ధీకరించినట్లు పేర్కొన్నారు. భూ యజమానులకు భూ మ్యాపులను పట్టాదారు పాస్‌బుక్‌లో ముద్రించి అందించనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా భూ పరిమితుల గుర్తింపునకు రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. అలాగే త్వరలో గ్రామ రెవెన్యూ అధికారులను నియమించనున్నట్టు వెల్లడించారు. అర్హులైన పోడు భూముల రైతులకు పట్టాలు, సొంత ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించనున్నట్టు పేర్కొన్నారు. మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు కేటాయించామని, మిగతా నాలుగు విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ, భూమికి మించిన ఆస్తి మనిషికి లేదన్నారు. అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతులకు వరంగా నిలుస్తుందన్నారు. నిజమైన భూ యజమానులకు న్యాయం జరిగేలా చట్టం ఉందన్నారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, రైతుల భూసమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం కీలకం అన్నారు. పలు రాష్ట్రాల చట్టాలను అధ్యయనం చేసి, నిపుణుల సలహాలు తీసుకున్న తర్వాతనే ఈ చట్టాన్ని రూపొందించామన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఇప్పటికే అనేక దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించామని తెలిపారు. ఈ సందర్భంగా పరిష్కరించిన భూదరఖాస్తులకు సంబంధించి పత్రాలను మంత్రులు, అధికారులు పంపిణీ చేశారు. అలాగే కడెం మండలంలోని పునరావాసిత గ్రామాలైన రాంపూర్, మైసంపేట్ వాసులకు యాజమాన్య హక్కు పత్రాలు అందజేశారు. ఈ సదస్సులో ఎమ్మెల్యేలు పవర్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆనంద్ రావు పటేల్, భీమ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్లు, మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ పట్టణ బిజెపి పూర్తి కార్యవర్గం



**ఖానాపూర్ మే 16( ప్రజా జ్యోతి) :** భారతీయ జనతా పార్టీ ఖానాపూర్ పట్టన పూర్తి స్థాయి కమిటీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ అంకం.మహేందర్, నల్ల రవీందర్ రెడ్డి సమక్షంలో ప్రకటించిన బీజేపీ ఖానాపూర్ పట్టాన అధ్యక్షులు కీర్తి మనోజ్ ఈ కమిటీ బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్.రాథోడ్ ఆదేశానుసారం ప్రకటించడం జరిగిందని అన్నారు ఉపాధ్యక్షులుగా జెట్టి సురేందర్ ఆసం సాయి.మాదాసు మురళి.దానపెల్లి సుధాకర్., జనరల్ సెక్రెటరిలుగా కొండవేణి రమేష్, దాసరి శ్రీనివాస్.సెక్రెటరిలుగ కత్తుల శ్రీకాంత్. బొండిగల్ల సుమంత్.దుర్గి అజయ్ గౌడ్.పంబాల ప్రశాంత్. కోషాదికారిగా అన్నపెన్న రాజశేఖర్ లను నియమించడం జరిగింధని మనోజ్ తెలిపారు కార్యవర్గ సభ్యులు గా29మంది బీజేపీ నాయకులు5గురు మహిళ కార్యవర్గ సభ్యులు మొత్తం34మంది బీజేపీ సభ్యులతో పూర్తీ స్థాయి పట్టణ కమిటీ ఏర్పాటు చేసి ప్రకటించడం జరిగిందని పట్టణ అధ్యక్షులు మనోజ్ తెలిపారు

## బోధనకుర్తి చింతల పెట సిసి రోడ్లకు భూమి పూజ



**ఖానాపూర్ మే 16( ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఖానాపూర్ మండలంలోని బాధనకుర్తి చింతలపేట గ్రామాల లోని నూతన సిసి రోడ్లకు భూమి పూజ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజిద్ చేశారు ఖానాపూర్ పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఇందులో భాగంగానే ఈ గ్రామాల్లో ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోనికేని దయానంద్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, గ్రామ అధ్యక్షులు సజ్జు, ఖానాపూర్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, నాయకులు ఆకుల వెంక గౌడ్ తోట సత్యం జంగిలి శంకర్, మసుల లక్ష్మీ రాజం,గుడాల రాజన్న,బాశెట్టి నరసయ్య, అద్వల శంకర్, గంగారెడ్డి,బాదనకుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి గుంతలను పూడిచాలి

- జిల్లా కేంద్రంలోని రహదారిపై గుంతలు పడ్డ అధికారులకు పట్టింపు లేకపాయే
- గుంతలు పడ్డ రహదారి - వాహనదారులకు ప్రాణాపాయం
- భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రహదారిపై నిరసన




**కొమురం భీం జిల్లా ప్రతినిధి మే 16 ప్రజా జ్యోతి :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లో నీ ఆసిఫాబాద్ నుంచి జంకాపూర్ అదిలాబాద్ ఎక్స్ రోడ్డు వెళ్లే రహదారి గుంతల మయంతో వర్షపు నీరు మరియు మురికి కాలువల నీరు చేరి బురద మయంగా మారిన వైనం రోడ్డుపై, పెద్ద పెద్ద గుంతలు పడడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు నిత్యం జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు నడిచే రహదారి పై గుంతలతో ఉన్నప్పటికీ అధికారులకు పట్టింపు లేదు చూసి చూడనట్టుగా వేవరిస్తున్న పరిస్థితి మున్సిపాల్ అధికారులు రోడ్డు భవనాల శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో వాహనదారుకు పొంచి ఉన్న ప్రమాదాలు ప్రాణాలు పోయే పరిస్థితి అధికారులకు సోయి బాధ్యత లేకపోవడం బాధాకరమన్నారు కార్యక్రమంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టికానంద్ గౌడిసెల కార్తీక్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ నుంచి అదిలాబాద్ ఎక్స్ రోడ్ వరకు వెళ్లే రహదారి గుంతలు పడి ఉన్నాయని రోడ్డపై నిత్యం జిల్లా యంత్రాంగము మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రయాణించే రహదారి ఒకరికి కూడా రోడ్డుపైన గుంతలు కనబడడం లేదా? రోడ్డు భవనాల శాఖ అధికారులు ఏం చేస్తున్నారు రోడ్డు మొత్తం గుంతల మాయంతో ఉన్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులు రోడ్డుపై పడి గాయాలపాలు అవుతున్న పాలకులకు



అధికారులకు కనబడడం లేదా అని అన్నారు వెంటనే గుంతలు పడ్డ రోడ్డుని గుంతలు పూర్చి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు లేనిపక్షంలో జిల్లా రోడ్డు భవనాల శాఖ కార్యాలయం ముందు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి శ్రావణి దుర్గం నిఖిల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## వెల్మల్ వెంకటేశ్వర ఆలయంలో శరణాగత దీక్షలు

- అర్చకులు ఆచార్య మంత్రరాజం వెంకట రామకృష్ణ



**ఖానాపూర్ మే 16(ప్రజాజ్యోతి) :** వినా వెంకటేశం ననాథో ననాథో సదా వెంకటేశం స్మరామి స్మరామి వెంకటరమణ సంకటహరన శ్రీవేంకటేశ్వర శరణాగత దీక్షలు పూనితే (సంకటములు) కష్టాలు తొలగిపోతాయని నిర్మల్ జిల్లా వెల్మల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ అర్చకులు ఆచార్య మంత్ర రాజ్యం వెంకట రామకృష్ణ అన్నారు ప్రతి ఏటా వైశాఖ మాసంలో ఈ దీక్షలను భక్తులు తీసుకుంటారని దీన్ని శరణాగత దీక్షగా పిలవబడుతుందన్నారు అత్యంత నిష్టతో ఉదయం సాయంకాలలో రెండుసార్లు స్నానాలు ఆచరించి శ్రీ వెంకటేశ్వర ఆరాధన ధ్యేయంగా వారి నామాలు స్మరిస్తూ తరిస్తారని వెంకట రామకృష్ణ తెలిపారు అతి పురాతనమైన వెలుమలు బొప్పారం గ్రామంలో గల లక్ష్మీ వెంకటేశ్వర ఆలయాన్ని మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల రేవతి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో పునర్నిర్మాణం పునర్ ప్రతిష్టింపబడిందని గ్రామస్తులు తెలిపారు. కమిటీ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి కార్యక్రమాన్ని వైభవంగా శ్రీలక్ష్మి వెంకటేశ్వర కళ్యాణం చేస్తారని అర్చకులు తెలిపారు. దీక్షల వల్ల కుటుంబాల్లో అష్ట ఐశ్వర్యాలతో పాటు ఆయురా రోగ్యాలు ఇళ్లలో కలుగుతాయి అన్న నమ్మకంతో వెంకటేశ్వర దీక్షలు ప్రతి ఏటా తీసుకుంటామని దీక్ష పరులు తెలిపారు.

# జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుంది-కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే16, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా సజావుగా సాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. హైదరాబాద్ నుండి శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటివరకు జిల్లాల వారీగా కొనుగోలు చేసిన ధాన్యం, అంచనాల వివరాలను కలెక్టర్లతో సమీక్షించారు. రైతుల నుంచి వరి ధాన్యాన్ని సమర్థవంతంగా కొనుగోలు చేసి, వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా అధికంగా తూకం వేయకూడదని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో కొనుగోలు చేసిన వరి ధాన్యం వివరాలు, ఇంకను కొనుగోలు చేయాల్సిన అంచనాలు వెల్లడించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచాలని, ట్యాబ్‌ల ద్వారా రోజువారీగా కొనుగోలు వివరాలు నమోదు చేయాలని సూచించారు. రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని, తేమ పేరుతో రైతులనుండి అధికంగా ధాన్యం సేకరిస్తే సంబంధిత కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే 60 శాతం ధాన్యం సేకరణ పూర్తీ అయిందని, రైతులెవరూ ఆందోళన చెందవద్దని ప్రతి ధాన్యపు గింజను కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో, ఇంచార్జ్ డి ఎస్ ఓ కోమల్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డిఎం సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమం





**బెల్లంపల్లి, మే 16(ప్రజాజ్యోతి) :** బిజెపి నాయకురాలు నల్లుల సంగీత మోడీ క్యాంటీన్ సేవా కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి నిరుపేదలకు కూలీలకు శుక్రవారం రోజున ఉప్మా మరియు టి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ నల్లుల సంగీత, అడ్వకేట్ చేను రవికుమార్, బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల బిజెపి టౌన్ ఉపాధ్యక్షురాలు ఉప్పులేటి స్రవంతి రాజేష్ టౌన్ ప్రధాన కార్యదర్శి ముడిమడుగుల శ్రీనివాస్ 99 బూత్ అధ్యక్షుడు పుల్లూరు రామ్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకుని పుట్టినరోజు వేడుకలు



**బాసర మే 16 (ప్రజా జ్యోతి) :** బాసర మండల కేంద్రంలోని వాసవి రెస్టారెంట్ యజమాన్యం శుక్రవారం సామాజిక సేవకుడు వాసవి రెస్టారెంట్ సిబ్బంది అయినటువంటి జంగం మహేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు వాసవి రెస్టారెంట్ యజమాని గా దేవర్ సంతోష్ గాదేవర్ గణేష్ సిబ్బంది అయినటువంటి జంగం మహేష్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మీడియా మిత్రుడు రాజేందర్ వాసవి రెస్టారెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాసర క్షేత్రాన్ని వివాదాల్లోకి లాగడం పద్ధతి కాదు



**బాసర మే 16 (ప్రజా జ్యోతి) :** బాసర బాసర క్షేత్రాన్ని అనవసరంగా వివాదాల్లోకి లాగడం పద్ధతి కాదని మాజీపీఏసీఎస్ ఎస్ చైర్మన్ నూకం రామారావు అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలయ ప్రధాన అర్చకుని పై దాడి చేయడం అనే పదం వాడడం సబబు కాదన్నారు. పూజారితో వాగ్వాదం జరిగిన మాట వాస్తవమే గాని దాడి చేశాను అని అనడం అవివేకమని పేర్కొన్నారు. ఆలయానికి చెందిన ప్రధాన అర్చకునిగా వేద భారతి పీఠంపై ఆకస్ చూపెట్టడం పద్ధతి కాదని వారించా అనే తప్ప దాడి అనే పదం వాడడం పై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. చిన్న విషయాన్ని పెద్దదిగా చూపెట్టి మిగతా పార్టీ నాయకులు తమ పబ్బం కడుపుకోవడానికి ప్రధాన అర్చకుని పావుగా వాడుకుంటున్నారు. ప్రజలకు అన్ని నిజాలు బయటపడతాయని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఆయా పార్టీల నాయకులు బి రమేష్ శివాజీ గంగారావు విజయరావు గణేష్ రాజేందర్ నరేష్ తదితరులు ఉన్నారు.

## ఖానాపూర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య పూర్తికాని రోడ్డు వెడల్పు పనులు

- ఇబ్బందుల్లో వాహనదారులు ప్రజలు ప్రయాణికులు



**ఖానాపూర్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు గత మూడేళ్లుగా పెండింగ్లో ఉండడం వల్ల తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడింది దీంతో వాహనదారులు ప్రయాణికులు నాన ఇబ్బందులకు గురి అవుతున్నారు స్థానిక జంగల్ హనుమాన్ శివ సాయి ఆలయం నుండి ఖానాపూర్ బస్టాండ్ వరకు జరగవలసిన రోడ్డు పనులు ప్రభుత్వ జూనియర్ కళాశాల వైపు ప్రహార గోడా కూల్చి దాని ముందు కబ్రస్థానం ఉండటం వల్ల అక్కడే వరకే పనులు ఆపేశారు దానికి వంద మీటర్ల ముందు నుంచి రోడ్డు వెడల్పు కాకుండానే మద్య డివైడర్ నిర్మించ డం వల్ల ప్రమాదాలు జరిగేందుకు సూచి కలుగా మారాయి కాంట్రాక్టర్ ఇష్టానుసారం పనులు చేయడం వల్ల స్థానిక నాయకత్వలోపంతో సెంటర్ లైటింగ్ తో కూడిన రోడ్డు వెడల్పు పనులు అత్యంత దారుణంగా తయారై బస్సులు ప్రైవేట్ వాహనాలు ఒకే సార్ రావడంతో తీవ్ర అంతరాయం కలిగి ప్రయాణికులతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి బస్టాండ్ మూలమలుపు అంబేద్కర్ చౌక్ వద్ద మరి ఇరుకు కావడం వల్ల బస్టాండ్ వెలపాల నుండి బయటకు వచ్చే వాహనాల ఒకటి ఒకటి ఢీకొనే పరిస్థితులు నెలకొంటున్నాయి పాత బస్టాండ్ అంబేద్కర్ చౌక్ నుండి నేరుగా తాసిల్ కార్యాలయం ప్రభుత్వ ఆసుపత్రి పోలీస్ స్టేషన్ అంగడి బజార్ అత్యంత ట్రాఫిక్ తో కూడి ఉండడం వల్ల ఇబ్బందులు కలగగ దీనికి తోడు రోడ్డుకు ఇరువైపులా తాత్కాలిక పండ్ల ఇతరత్రా దుకాణాలు ఏర్పాటు చేసి మరింత ఇబ్బందికర పరిస్థితి నెలకొంది ఇప్పటికైనా ఖానాపూర్ పట్టణంలో కుల మతాలకతీతంగా రోడ్డు వెడల్పు కార్యక్రమాలు స్థానిక జంగల్ హనుమాన్ దేవాలయం నుండి తెలంగాణ చౌక్ నుండి నేరుగా పోలీస్ స్టేషన్ వరకు వెంటనే పూర్తి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్ర వేత్తలు

- హాజరైన అధికారులు రైతులు
- జాతర్లలో రైతులకు అవగాహన సదస్సు



**బజారత్నూర్ ప్రజా జ్యోతి మే 16 :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని జాతర్ల గ్రామంలో రైతు అవగాహన సదస్సు భాగంలో రైతు ముంగిట శాస్త్ర వేత్తలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు బజార్ హత్నూర్ మండలంలోని జాతర్ల గ్రామం లో రైతు సదస్సు ఏర్పాటు చేసి వ్యవసాయ శాస్త్ర వేత్తలతో రైతులకు అవగాహన కల్పించారు. ఎటువంటి విత్తనాలు కొనాలి, భూమి రకాలు, వ్యవసాయ పద్ధతులు, తదితర అంశాలు రైతులకు శాస్త్ర వేత్తలు క్షుణ్ణంగా వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ పంటలు అధికంగా దిగుబడులు సాదించాలనేధి తెలిపారు. పెట్టుబడులు తక్కువ పెట్టి లాభం పొందే తీరు వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో శాస్త్ర



వేత్తలు ఎం. రాజేందర్ రెడ్డి, రఘువీర్, అనిల్ కుమార్ లు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ సౌద్, వ్యవసాయ విస్తరణ అధికారి ఏ. రాజేశ్వర్, జాతర్ల ప్రముఖులు నాగోరావ్, ఈశ్వర్, దేవురావ్, బలిరామ్, చందన్సార్, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద గట్టి బందోబస్తు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల మే16(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం)లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ శుక్రవారం సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖిలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు.గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్,సురేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి





**గద్వాల మే16(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు వరి ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,వర్షాలు పడే అవకాశమున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.ధాన్యం తేమ శాతం 17% కు చేరగానే సంచుల్లో నింపి,లారీలలో వెంటనే లోడ్ చేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు.కేంద్రాల వారీగా గన్ని బ్యాగులు,లారీల అవసరాన్ని ముందుగా పౌరసరఫరాల జిల్లా మేనేజర్‌కు తెలియజేసి,సమర్థవంతమైన ప్రణాళికతో సరఫరా జరిగేలా చూడాలన్నారు.కోనుగోలు కేంద్రాల వారీగా ధాన్యం మోతాదుతో పాటు జారీ చేసిన టోకెన్ల వివరాలను వ్యవసాయ విస్తరణాధికారుల నుండి సేకరించి,తేమ శాతం వచ్చిన వెంటనే టోకెన్లు జారీ చేయాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు.గన్ని బ్యాగులు,లారీల కొరత ఏర్పడకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఆదేశించారు.రైస్ మిల్లుల వద్ద ధాన్యం ధాన్యం తరలింపులో జాప్యం జరుగకుండా వాహనాలను వెంటనే తరలించాలని సూచించారు.అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా సరిపడా సంఖ్యలో టార్పాలిన్లు సమకూర్చుకోవాలని అన్నారు.ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను సమకూర్చాలని రవాణా అధికారిని ఆదేశించారు.ట్రక్ షీట్ వచ్చిన వెంటనే ఓపియంఎస్ లో డాటా ఎంట్రీని వెంటనే పూర్తి చేసి,రైతులకు తక్షణమే డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేసి,రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ,వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,అడిషనల్ డి.ఆర్.డి.ఓ నర్సింహులు,మండల వ్యవసాయాధికారులు, ఏపియం లు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మహమ్మద్ తహిర్ మృతి

– జర్నలిస్టుగా నిబద్ధతగా పనిచేసిన తాహెర్

– తాహెర్‌కు జర్నలిస్ట్‌ల ఘన నివాళి



**నాగర్ కర్నూల్, టౌన్ -16 మే ప్రజా జ్యోతి** రాష్ట్రీయ సహారా ఉర్దూ దినపత్రిక నాగర్ కర్నూల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మహమ్మద్ తాహెర్ నిజామీ జర్నలిస్టుగా నిబద్ధతగా వ్యవహరించే వారిని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) నాయకులు అన్నారు. గురువారం రాత్రి మరణించిన నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి చెందిన రాష్ట్రీయ సహారా ఉర్దూ దినపత్రిక రిపోర్టర్ మహమ్మద్ తాహెర్ నిజామి భౌతిక కాయానికి ఆ సంఘం తరపున ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు అబ్దుల్లా ఖాన్, జాతీయ నాయకుడు ఉమా శంకర్,టి యు డబ్ల్యు (హెచ్ 143 ) జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు,ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్,తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించి జర్నలిస్టులుగా ఆయన అందించిన సేవలను కొని ఆడారు.వీరితోపాటు యూనియన్ నాయకులు స్థానిక జర్నలిస్టులు, ఏటిగడ్డ వెంకటేష్,మొహమ్మద్ సాదిక్,జంగిటి రాజేష్,మహమూద్.19 టీవీ శేఖర్,మహమ్మద్ రియాజ్ తదితరులు ఉన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

– రాజీవ్ యువ వికాసం కోసం వచ్చిన దరఖాస్తులు పరిశీలన వేగవంతం చేయాలి



**గద్వాల మే16(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లాలో లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి.కాన్ఫరెన్స్ హాల్‌లో ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అన్నారు.గ్రామ పంచాయతీ వారీగా లబ్ధిదారుల ఎంపికను త్వరగా పూర్తిచేసి,ఎంతమందికి ఇళ్లు కేటాయించారో, ఎంతమందిని అర్హులుగా గుర్తించారో, ఎంతమందిని నిరాకరించారో స్పష్టమైన జాబితా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.అర్హత లేనివారి నిరాకరణకు గల కారణాలను కూడా జాబితాలో పేర్కొనాలని తెలిపారు. ఎంపీడీవోలు ప్రత్యేక అధికారులతో సమన్వయం చేసి ఇందిరమ్మ ఇళ్లు పరిశీలనను పూర్తిచేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు.రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో ఎంపిక జరగాలని అన్నారు.ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి అర్హత ఉన్నవారిని మాత్రమే ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేస్తూ,నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు,డిపిఓ నాగేంద్రం,ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు,ఎల్డీయం శ్రీనివాస రావు,మున్సిపల్ కమిషనర్లు,ఎంపిడిఓలు,స్పెషల్ ఆఫీసర్లు,తదితరులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణ మనందరి బాధ్యత ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జిల్లా వైద్య అధికారి కృష్ణ








**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 16:** దోమల నియంత్రణ మనందరి బాధ్యతహా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామయ్య బౌలి ఏరియాలో శుక్రవారం నాడు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా నాన్ కమిన్ కబుల్ డిసీజెస్ అధికారి డాక్టర్ శశికాంత్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఏడీస్ ఈజిప్ట్ అనే దోమ కుట్టడం వలన వస్తుంది ఈ డెంగ్యూ వ్యాధి ప్లేవి అనే సూక్ష్మ జీవి( వైరస్) ద్వారా వ్యాపిస్తుందని ఆయన తెలిపారు. డెంగ్యూ వ్యాధికి ప్రత్యేకమైన చికిత్స లేదు నివారణ ఒక్కటే మార్గం అని ఆయన తెలిపారు. డెంగ్యూ వ్యాధి ద్వారా వచ్చే వ్యాధులు త్రివ్రమైన తలనొప్పి తీవ్రమైన జ్వరం శరీరంపై దద్దుర్లు చర్మం ద్వారా రక్తస్రావం కండరాల నొప్పి కీళ్ల నొప్పులు ఆకలి మందగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. నీటి నిలువలను తనిఖీలు చేయండి శుభ్రపరచండి మూతలు పెట్టండి అనే నినాదంతోహా కార్యక్రమం నిర్వహించారు. ఇండ్లలో పరిసరాలలో ఎక్కడైనా నీటి నిలువలను గుర్తించి కూలర్లు పనికిరాని పాత్రలలో కుండలలో టైర్లలో నీటి నిల్వహా ఉన్నట్లయితే వాటిని తొలగించాలి అన్ని నీటి పాత్రలు సంపుకు డ్రమ్ములకు మూతలు పెట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాంహాఅధికారులు డాక్టర్ పద్మజ. భాస్కర్ నాయక్. డెమో మంజుల. వైద్యాధికారులు డాక్టర్ రమ్య డాక్టర్ శివకుమార్ వైద్యాధికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ వీరన్న 26వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన సిపిఐ, ఎంఎల్, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు

– కామ్రేడ్ మారోజు వీరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ప్రజాసంఘాల నాయకులు



**గద్వాల (ప్రజాజ్యోతి)మే 16:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ మారోజు వీరన్న చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ..వందల సంవత్సరాలుగా పీడనకు గురైన తెలంగాణ విముక్తి కోసం ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తెలంగాణ మహాసభ ను ఏర్పాటు చేసి మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారభించడమే కాకుండా ఏక కాలంలో తెలంగాణలో బహుజన రాజ్య స్థాపన కోసం దేశంలోనే అత్యున్నత, ఆదర్శవంతమైన పోరాటం చేసిన కామ్రేడ్ మారోజు వీరన్నను ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్ తో కాల్చి చంపింది అని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే,బాబాసాహెబ్ అంబేద్కర్,కాన్షీరామ్ చూపిన సిద్ధాంత మార్గములో సామాజిక న్యాయం,బహుజన రాజ్యం కోసం దేశంలోనే వినూత్నంగా ఉద్యమాన్ని ప్రారంభించిన తరువాత మారోజు వీరన్న ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని బడుగు బలహీన వర్గాలరాజ్య స్థాపనకు కృషి చేయాల్సిన అవసరముంది అని అన్నారు.మారోజు వీరన్న 26వ వర్ధంతి పురస్కరించుకొని బహుజన రాజ్య స్థాపన కోసం బీసీ,ఎస్సీ,ఎస్టీ, సమాజం చేయి చేయి కలిపి రాజకీయంగా ముందుకు సాగాల్సిన అవసరముందఎన్నారు. సామాజిక న్యాయం, బహుజన రాజ్యం అనే నినాదంతో తెలంగాణలో ఉధృతంగా కొనసాగుతున్న ఉద్యమాన్ని మారోజు వీరన్న స్ఫూర్తితో,వీరన్న సిద్ధాంతంతో మరింత శాస్త్రీయంగా ముందుకు తీసుకపోవాల్సిన అవసరముంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మి చెడు కార్తీక్,పి వై ఎల్, జిల్లా అధ్యక్షులు.బీరెల్లి దానయ్య,సిపిఐ ఎంఎల్ నాయకులు హరీష్ కుమార్,గంజిపేట కోళ్ల అంజి,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

– మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే16:** ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగాచేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు.మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు.గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి అని నిత్యవసర సరుకులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు.ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు. సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు.మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదు అని ఎస్పీ తెలిపారు.అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి,లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే.ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు,కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

– ఎస్సై కుర్మయ్య



**నర్వ మే - 16 ప్రజా జ్యోతి:** నిబంధనలను ఉల్లంఘించి మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై కుర్మయ్య హెచ్చరించారు. శుక్రవారం నర్వ మండల పరిధిలోని కల్వాల గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎలాంటి పత్రాలు లేని,నెంబర్ ప్లేట్ లేని,సగంనెంబర్ ప్లేట్ ఉన్న వాహనాలను నడపరాదన్నారు.అలాంటి వారిపై క్రిమినల్ కేసులు తప్పన్నారు.తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని,మైనర్లకు వాహనాలు నడపటానికి అవకాశం ఇవ్వకూడదన్నారు.మద్యం తాగి వాహనాలు నడిపిన,మైనర్లు వాహనం నడిపిన ప్రమాదాలు జరగడంతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. కాబట్టి నిబంధన ఉల్లంఘించి మైనర్లు వాహనాలు నడిపిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన క్రిమినల్ కేసులతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.



## వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి టౌన్, మే 16 (ప్రజా జ్యోతి):** వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా అల్లె శ్రీనివాసులు అధ్యక్షతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాల్లోని జిల్లా అధికారులకు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లకు, ప్రైవేట్ డయాగ్నోస్టిక్ పరీక్ష కేంద్రాల ల్యాబ్ టెక్నీషన్లకు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య సమన్వయంతో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ బాధ్యత వహించాలని సూచించారు. వ్యాధి కారకం గుర్తించి అవసరమైన స్వతర చర్య వల్ల వ్యాధిని నిరోధించవచ్చునని తెలిపారు. నీటి నిలువ ఉండే ప్రదేశాలను, మురికి కాలువలు ఎప్పటికపుడు పరిశుభ్రం చేయాలనీ, పాత టైరులు, సీసాలు, డబ్బులు, కొబ్బరి బొండలలో నీటి నిలువ లేకుండ చూడాలని అన్నారు. ప్రతి శుక్రవారం పారిశుధ్య, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం వర్ష కాలంలో వచ్చే సీజినల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేయాలని సూచించారు. రానున్న వర్ష కాలంలో మంగళవారం శుక్రవారం పరిసరాల పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో డెంగ్యూ రాపిడ్ టెస్టులు ఎక్కువగా చేయాలనీ, రాపిడ్ టెస్టు పాజిటవ్ వచ్చిన వారికీ ఏలిసా టెస్టు ఖచ్చితంగా చేయించుటపై శ్రద్ద వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిజిహెచ్ సూపర్డెంట్ డా రంగారావు, డిసిహెచ్ఎస్ డా చైతన్య గౌడ్, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా బండారి శ్రీనివాసులు, ప్రోగాం అధికారి డా సాయి నాథ్ రెడ్డి, ఇతర పోగ్రామ్ అధికారులు డా రామచంద్ర రావు, డా జాన్సి, డా పరిమళ, డా మంజుల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, ల్యాబ్ నిర్వాహకులు, ల్యాబ్ టెక్నీషన్లు పాల్గొన్నారు.



# చివరి వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు



- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్
- తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
- హమాలీలు, రవాణా కొరత లేకుండా చర్యలు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 17, ప్రజాజ్యోతి :** యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్‌లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని, వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియా లో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తల స్పందించాలని, తప్పుడు వార్తలను తిప్పికొట్టాలని సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగ్లు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. తడిచిన ధాన్యాన్ని కూడా రైతు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. జనవరి 26, 2025 తరువాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57, 467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు.

మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి అరులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వైవి గణేష్, డిఆర్డిఓ మేన శీను, డిసిఓ సంజీవరెడ్డి పాల్గొన్నారు.

# ఉర్సు షరీఫ్ గంధము జాతరను విజయవంతం చేయాలి



- కులమతాలతో సంబంధం లేకుండా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ఆధ్యాత్మిక లాభం పొందండి
- దర్గా పీఠాధిపతి అబ్దుల్ హమీద్ షా మియా (సైలానీ బాబా)



**దామెర, మే 16 (ప్రజా జ్యోతి) :** గందం ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని, కులమతాలతో సంబంధం లేకుండా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ఆధ్యాత్మిక లాభం పొందాలని దర్గా పీఠాధిపతి అబ్దుల్ హమీద్ షా మియా (సైలానీ బాబా) భక్తులకు తెలిపారు. దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామంలోని సైలానీ బాబా దర్గా ప్రాంగణంలో నిర్వహించనున్న హజ్రత్ సైలానీ బాబా గంధం ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా పీఠాధిపతి అబ్దుల్ హమీద్ షా మియా (సైలానీ బాబా) తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం సైలానీ బాబా దర్గా ఆవరణలో రెవెన్యూ పోలీసు, మిషన్ భగీరథ, పీఆర్, ఆర్టీసీ, మెడికల్, ఫైర్, అర్ అండ్ బీ, విద్యుత్ తదితర శాఖలతో ఏర్పాటు చేసిన సమావేశంలో హమీద్ షా మియా మాట్లాడారు. ఇందులో బాగంగా ఈ నెల 21 నుంచి రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఉర్సు షరీఫ్ గంధం (జాతర) ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఇందులో భాగంగా 21న బుధవారం సందల్ ఊరేగింపులో ఒంటె మీద గందం తీసుకరావడం. ప్రముఖ అంతర్జాతీయ జనాబ్ మోయిన్ ఖద్రి నాత్ ఖా ఖవ్వాలి ఉంటుందని వివరించారు. అలాగే 22న గురువారం రాత్రి 9గంటలకు జనాబ్ షుజాత్ నియాజీ ఖవ్వాలి కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ ఉత్స వాల్లో హైదరాబాద్. మహారాష్ట్ర, చత్తీస్ గడ్, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక ఖవ్వాలి బృందాలు హాజరవుతున్నట్లు తెలిపారు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు హైదరాబాద్, ఖమ్మం, మహారాష్ట్ర, చత్తీస్ గఢ్, బెంగళూరు, తదితర ప్రాంతాల నుండి లక్షలాదిగా భక్తులు హాజరవుతారని వివరించారు. పెద్ద సంఖ్యలో హాజరయ్యే భక్తులకు రెండు రోజుల పాటు మహాన్నదానం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం పరకాల అర్డీవో డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ.. మిషన్ భగీరథ, పీఆర్, ఆర్టీసీ, మెడికల్, పోలీస్, రెవెన్యూ, ఫైర్, ఆర్ అండ్ బీ, విద్యుత్ వంటి అయా శాఖల సమన్వయంతో జాతర విజయవంతం చేసేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మస్తాన్ బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల ఏసీపీ జి.సతీష్ బాబు, ఆత్మకూరు సీఐ సంతోష్, రషీద్, అమీర్, ఎస్. కె. మోయిన్, విద్యుత్ ఏడీఏ దేవేందర్, ఎంపీడీవో గుమ్మడి కల్పన, తహసీల్దార్ ఎం.జ్యోతివరలక్ష్మీదేవి, ఎస్సై కొంక అశోక్, విద్యుత్ ఏఈ గుర్రం రమేష్, జీపీ సెక్రటరీ ఇంజపెల్లి నరేష్, పోతుల కొమ్మాలు తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో ఫైనాన్స్ అప్పులు తీర్చలేక మనోవేదనతో యువకుడు మృతి





**భీమదేవరపల్లి మే 16 ప్రజా జ్యోతి :** మైక్రో ఫైనాన్స్ అప్పులు తీర్చలేక మనోవేదనతో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ముల్కనూరులో శుక్రవారం నాడు చోటుచేసుకుంది. మృతుని భార్య రుచిత తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల కిరణ్(35) సుతారి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.

కుటుంబ ఆర్థిక పరిస్థితిల రిత్యా అతని ఇటీవలే ఐదు మైక్రో ఫైనాన్స్ సంస్థలకు సంబంధించిన వాటి ద్వారా మూడు లక్షల వరకు రుణం తీసుకున్నాడు. భార్యాభర్తలిద్దరూ కూలి పని చేసుకుంటూ అప్పులు సకాలంలో తీర్చుకుంటున్నారు. ఈ క్రమంలో బిల్డింగు నిర్మాణం పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కిరణ్ చేయికి గాయం కావడంతో పది కుట్లు పడ్డాయి. అనారోగ్యం రిత్యా పనికి వెళ్లకపోవడం మైక్రోఫైనా సంస్థలకు అప్పులు కట్టలేక ఎప్పుడు దిగులుగా ఉండేవాడని ఆమె తెలిపింది. భర్త బాధను చూడలేక కుటుంబ సమస్యలను తీర్చడం కోసం బుధవారం నాడు రుచిత తన తల్లి గారి ఇంటికి వెళ్ళింది. గురువారం నాడు పనికి వెళ్లిన కిరణ్ తన భార్య రుచిత కు ఫోన్ చేసి టెన్షన్ అవుతుందని చెప్పాడు. శుక్రవారం ఉదయం ఆమె ఫోన్ చేసినప్పటికీ రెస్పాన్స్ కాకపోవడంతో ఇరుగు పొరుగు వారికి సమాచారం అందించగా కిరణ్ మంచంపై విగత జీవి లాగా కనిపించాడు. కాగా నిరు పేద కుటుంబానికి చెందిన దంపతుల్లో కుటుంబ యజమానిని కోల్పోవడంతో చిన్నారులైన ప్రజ్ఞ, నైనికలను చూసి కాలనీవాసులు కంటతడి పెట్టారు. కిరణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

## మైనారిటీ గురుకులంలో నాణ్యమైన విద్య



**ములుగు, మే 16 (ప్రజాజ్యోతి) :** మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందించడం జరుగుతుందని కలెక్టర్ టీ ఎస్.దివాకర అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాల అడ్మిషన్‌ల పోస్టర్లు ఆవిష్కరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గురుకుల విద్యా సంస్థల్లో విద్యార్థులను చేర్పించాలి అన్నారు. తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎండబ్ల్యు ఓ రవీందర్ రెడ్డి, ఆర్ఎల్‌సి రమేష్ లాల్ హట్కర్, పాఠశాల ప్రిన్సిపాల్ వై శ్రీలత, కళాశాల ప్రిన్సిపాల్ వందన ఉపాధ్యాయిని లు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయారు
- ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి
- బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం పరిశీలన



**గణపురం ప్రజాజ్యోతి మే 16 :** రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గణపురం మండలం సీతారాంపూర్ గ్రామంలోని ఐకేపీ సెంటర్ లో వర్షానికి తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతాంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని గడిచిన నెల రోజుల్లో భారీ వర్షాలు పడడం వల్ల వరి రైతులకు తీరని నష్టం జరిగిందని దీంతో పెట్టుబడి కూడా విపరీతంగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తేమ శాతం లేదని కాంటాలు నిలిచిపోయాయని దీంతో రైతులు మళ్లీ వర్షం పడితే పూర్తిగా నష్టపోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారని కరుణాకర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కాంటాలు వేసి తరలించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కొండాపూర్ మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి సీతారాంపురం గ్రామ శాఖ అధ్యక్షులు వైనాల వెంకటేష్, కుంట రణదిర్, పక్కల భద్రయ్య, గుండు సుభాష్, కోట ఐలయ్య, గుండు విష్ణు, ఈర్ల అంబేద్కర్, తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తిలో ప్రారంభమైన భీరన్న కామరతి కళ్యాణ ఉత్సవం





**హసన్ పర్తి, మే-16(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల కేంద్రంలోని గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప కామరతి మహోత్స వం శుక్రవారం ఘనంగా ప్రారభంఅయినవి. శుక్రవారం ఉదయం బీరన్న పూజారులు, ఒగ్గు కళాకారులు, డోలు బృందాలు, శివసత్తుల నృత్యాల మధ్యన గొల్ల కురుమల కుటుంబ సభ్యులు పాలు,నీళు ,,నెయ్యి బిందెలతో బీరన్న గుడి వద్దకు బయలుదేరారు. భీరన్న పూజా రులు చేస్తున్న శివశక్తుల విన్యాసాలు అంద రినీ మైమరిపించాయి. భీరన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలకు పాలు, నెయ్యి,పూలతో అభిషేకం చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న పెద్దమ్మతల్లి,ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి, వెంకటేశ్వర, శివాలయాలకు, మార్కండేయ ఆలయాల కు చేరుకొని విగ్రహాలకు పసుపు నీళ్లు, పాలు అభిషేకం చేశారు. అనంతరం కురుమ పెద్ద మనిషి ఐదు ఇండ్లల లో జోగు పట్టారు. ఈ సందర్భంగా గొల్ల కురుమలు పెద్ద మనుషులు మాట్లాడుతూ...గత 50 ఏళ్ల క్రితం హసన్ పర్తి లో భీరన్న ఉత్సవం జరిపరన్నారు. బీరన్న ఉత్సవాలు ఈనెల 23 నుండి ఎనిమిది రోజులు జరిగే బీరప్ప ఉత్సవం ఊరంతా జాతరలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమల పెద్ద మనుషులు కోరే కుమారస్వామి, మారం సుధాకర్, దాడి రాజు, దాడి చిరంజీవి, కోరే లక్ష్మణ్,కోరే సంపత్, కాలే తిరుపతి, వేల్పుల తిరుపతి, నలిగెటి సాంబయ్య,వేల్పుల సాయి కుమార్,మారం శ్రీను, కాల్వ మల్లయ్య,నంద రవి, కోరే రమేష్,కాలే సందీప్, కాలే రవి,తదితరులు పాల్గొన్నారు,

## ములుగు మైనారిటీ పాఠశాలలో నాణ్యమైన విద్య



**దామెర, మే 16 (ప్రజాజ్యోతి) :** ములుగు మండలంలోని దేవగిరిపట్నం లోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సైలాని బాబా దర్గా పీఠాధి పతి అబ్దుల్ హమీద్ అన్నారు. శుక్రవారం ప్రిన్సిపాల్ వై.శ్రీలత ఆధ్వర్యంలో పాఠశాల అడ్మిషన్ల కొరకు ప్రచారం నిర్వహించారు. దర్గా పీఠాధిపతి అబ్దుల్ హమీద్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై శ్రీలత, మైనారిటీ ప్రతినిధి ఎస్ కే మోయిన్, ఉపాధ్యాయిని లు పాల్గొన్నారు.

## గుణాత్మక విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యం





**దామెర, మే 16 (ప్రజాజ్యోతి) :** గుణాత్మక విద్యను అందించడం ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమవుతుందని మణికంఠ గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు కొత్తపల్లి స్వప్న తెలిపారు. శుక్రవారం దామెర మండలం తక్కళ్లపాడు గ్రామం లోని ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్తపల్లి స్వప్న మాట్లాడుతూ.. పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించాలని ఆమె తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు మాట్లాడుతూ.. పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించేందుకు మహిళా సంఘం సభ్యులు తోడ్పాటు అందించాలని కోరారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమ, గోపాల్ రెడ్డి, మాధవి, రమ్య, మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భరతమాత మండల సమాఖ్య భీమదేవవరపల్లికి బస్సు మంజూరు



**భీమదేవరపల్లి మే 16 ప్రజాజ్యోతి :** భరతమాత మండల సమాఖ్య భీమదేవరపల్లికి ఆర్టీసీ బస్సు మంజూరైనట్లు ఏపీఎం దేవానంద్ తెలిపారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఏపిఎం మాట్లాడుతూ ఆర్టీసీ బస్ కొనుగోలు కోసం ప్రబుత్వం నుండి 30,00,000 లక్షలు (అక్షరాల ముప్పై లక్షల) రూపాయాలు సిఐఫ్ రూపంలో రావడం జరిగింది. మండల సమాఖ్య నుండి 6,00,000, లక్షల రూపాయలు కలిపి మొత్తం 36,00,000 లక్షల రూపాయలు ఎస్బిఐ ముల్కనూర్ బ్యాంక్ నుండి టి జి ఎస్ ఆర్ టి సి వారి ఖాతాకు బస్ కోసం ట్రాన్స్ ఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం దేవానంద్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ నాగరాజు, మండల సమాఖ్య అధ్యక్షరాలు ఎండి.శభాన, కార్యదర్శి ఎం.రజిత, కోశాధికారి ఎం.హైమావతి, మండల సమాఖ్య అకౌంటెంట్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు రైతు బీమాను వర్తింపజేయాలి

**దామెర, మే 16 (ప్రజాజ్యోతి) :** ఉపాధి హామీ కూలీలకు రైతు బీమాను వర్తింపజేయాలని డిబిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్ డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు రైతు బీమా పథకాన్ని వర్తింపజేయాలని దళిత బహుజన ఫ్రంట్ డిబిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్ డిమాండ్ చేశారు. బుధవారం బొంపల్లి అక్బర్‌పేట మండలం పోతరెడ్డి పేట గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన బ్యాగారి చంద్రవ్వ, దేవవ్వ, గాయపడ్డ లాస్య, కుటుంబాలను డిబిఎఫ్ బృందం పరామర్శించిందని ఈ సందర్భంగా డిపిఎస్ నేత కొమ్ముల కరుణాకర్ తెలిపాడు. కూలీలకు బీమా సౌకర్యం లేక సామాజిక భద్రత కరువైనది అన్నారు. కూలీ బీమాను ప్రవేశపెట్టాలని కోరారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో కనీస సౌకర్యాలను సరిపడ నీరు, నీడ (టెంట్లు) కల్పించాలని డిమాండ్ చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న దూడలు పట్టివేత- వంగర ఎస్సై దివ్య



**భీమదేవరపల్లి మే 16 ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని రాంనగర్ బస్టాండ్ సమీపంలో శుక్రవారం వంగర పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న దూడలను పట్టుకున్నారు. ఎస్సై దివ్య తెలిపిన కథనం ప్రకారం హుస్నాబాద్ వైపు నుండి వస్తున్న మహేంద్ర బొలెరో ట్రాలీ టీఎస్02 యు డి 1852ని తనిఖీ చేయగా 3 దూడలను బక్రీద్ పండుగ సందర్భంగా దూడలను కోసి అధిక ధరలకు మాంసం అమ్ముకొని ఎక్కువ లాభాలు పొందవచ్చనే ఉద్దేశంతో దూడలను అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా దూడలను తరలిస్తున్న జమ్మికుంటకు చెందిన వ్యాపారి ఎండి. జాఫర్, జమ్మికుంట, ఇబ్రహీం, కనకం సదానందం డ్రైవర్ నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దివ్య చెప్పారు. దూడలను ధర్మసాగర్(ముప్పారం) గోశాలకు తరలించిన్నట్లు ఎస్సై తెలిపారు. కాగా పశువులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన ఎస్సై దివ్య, ప్రొబిషనరీ ఎస్సై హేమలత, కానిస్టేబుళ్లు రమేష్, రాజు లను సీఐ రమేష్ అభినందించారు.

## ఖాజీపేట ఏసీపిని సన్మానించిన రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు




**దామెర, మే 16 (ప్రజాజ్యోతి) :** ఖాజీపేట ఏసీపి పింగిలి ప్రశాంత్ రెడ్డి ని రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఏసీపి ని కలిశారు. ఏసీపి ని మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పత్రి సంపత్ రెడ్డి, పోస్టల్ కాలనీ అధ్యక్షులు నల్ల రాజిరెడ్డి, వీసం రమణ రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి, గంగిడి ప్రభాకర్ రెడ్డి, చాడ జగన్ రెడ్డి, విజయ ప్రకాష్ రెడ్డి, బుచ్చిరెడ్డి, కొరల్ల సంజీవ రెడ్డి, గొంది జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణా కార్యక్రమం




**వరంగల్ బ్యూరో, మే 16 (ప్రజాజ్యోతి):** ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణా కార్యక్రమం నిర్వ హించారు. స్థానిక లాల్ బహుదూర్ కళాశాలలో ఎన్సిసి ఆర్మీ పదవ తెలం గాణ బెటాలియన్ ఆధ్వ ర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ప్రకృతి వైపరీత్యాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత ఆర్మీకి రెండవ ఉపసైనిక దళమైన ఎన్సిసి ఆర్మీలో వివిధ సేవా కార్యక్రమాలకు సిద్ధంగా ఉండడం కోసం ఈ శిక్షణను రక్షణ శాఖ మంత్రి ఆజ్ఞ మేరకు వివిధ వైపరీత్యాలు వాటినేలా ఎదుర్కొని ప్రజలకు ప్రమాదాల నుంచి రక్షించే బాధ్యత తీసుకొని సేవ చేయడానికి ముందుకు వచ్చే ఎన్సిసి విద్యార్థులకు ఈ కఠినమైన శిక్షణలు డిఫెన్స్ , ఎన్సిసి అధికారుల సూచన ప్రకారం కళాశాలలో నిన్న, ఈరోజు శిక్షణ ఇచ్చినట్లు మరియు సడన్గా ఉపద్రవం వరద బీభత్సం, అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, యుద్ధ వాతావరణం సంభవిస్తే అక్కడ వైద్యం, రక్తదానం, తక్షణం ప్రజలను ప్రాణాల నుంచి రక్షించే సేవా కార్యక్రమాలను చేపట్టి అందులో పాల్గొనే విధంగా వాలంటరీగా వీర్ శిక్షణ పొందినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడడం ఆర్మీకి సపోర్టు స్టాఫ్ గా సేవలందియ్యడానికి వీరిని సిద్ధం చేయడమే ఈ శిక్షణలో ఒక భాగం అని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, కోట భాగ్యలక్ష్మి జూనియర్ అండ్ ఆఫీసర్, శివాని ఆర్ ఏ,, బి సాయి గణేష్ కంపెనీ కోటర్ మాస్టర్, ఎండి సోహెల్, పి సాహిత్య, యస్. రశ్మిత, ఎస్ మనుష, జి సిరివెన్నెల, వి హరి లోకేష్ ,ఎం కౌశిక్ క్యాడెట్స్ పాల్గొన్నారు. స్వచ్ఛందంగా పాల్గొని సేవ చేయడానికి సిద్ధంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

## రహదారి ఆక్రమించి నిర్మాణం..

### ఆపాలని కమీషనర్‌కు స్థానికుల ఫిర్యాదు

మిర్యాలగూడ, మే16,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని కలాల్ వాడ లో సిమెంటు రహదారిని ఆక్రమించి మారం శ్రీనివాస్ అనే వ్యక్తి గదులు నిర్మిస్తున్నారని వాటిని అడ్డుకోవాలని కోరుతూ స్థానికులు స్థానికులు పురపాలక కమిషనర్ యూసఫ్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్థానికుడు జయిని శ్రీరామ్మోహన్




రావు మాట్లాడుతూ ఏళ్ల తరబడి వినియోగించిన సిమెంటు రహదారిని ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారని, దీనివలన స్థానికంగా నడిచి వెళ్లే వారికి వాహనాల వారికి ఇబ్బందికలుగుతుందన్నారు. గతంలో తాము ఫిర్యాదు చేయడంతో కొంతకాలం నిర్మాణం ఆపేశారని, మళ్లీ తిరిగి నిర్మాణంచేపడుతున్నారని అన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు జోక్యం చేసుకొని నిర్మాణం నిలిపివేయాలని కోరారు. దీని విషయంలో అధికారులు స్పందించకపోతే తాము జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఫిర్యాదు చేసినవారిలో గుండా రమేష్, వెంకటమ్మ మదన్,దుర్గయ్య రాంబాబు లక్ష్మి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు, పుష్పలత కస్తూరమ్మ తదితరులు ఉన్నారు.

## ఎఫ్ సిఐ హమాలి వర్కర్స్ సహకార సంఘం భూమి అమ్మకుండా అధికారులు ఆదేశాలు

మిర్యాలగూడ, మే 16,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ ఎఫ్ సి ఐ హమాలీ కార్మిక సంఘం గతంలో కొనుగోలు చేసిన భూమిని జిల్లా సహకార శాఖ అనుమతి లేకుండా అమ్మరాదని జిల్లా సహకారశాఖ అధికారి పత్యానాయక్ ఆదేశాలు జారీ చేసినట్లు ఐ ఎన్ టి యు సి హమాలీ కార్మిక సంఘ అధ్యక్షుడు ధనావత్ చిన్న పాండు తెలిపారు. మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం ఇండస్ట్రియల్ కాలనీ సమీపంలోని కార్మిక సంఘం భూమిని శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. గతంలో కొనుగోలు చేసిన



భూమిని కార్మిక సంఘ సభ్యులు అనుమతి లేకుండా అమ్మకాలు జరిపడం తో తాను ఈ ఏడాది మార్చిలో జిల్లా కలెక్టర్ కు, జిల్లా సహకార శాఖ అధికారికి ఫిర్యాదు చేశానన్నారు. తన ఫిర్యాదుతో విచారణ చేపట్టిన అధికారులు భవిష్యత్తులో భూములు అమ్మేందుకు కార్మిక సంఘానికి అవకాశం లేకుండా ఆదేశాలు ఇచ్చారన్నారు. హమాలీ కార్మిక సంఘం భూములను ఇక మీదట ఎవరికీ కొనుగోలు చేసే అవకాశం లేదని వారు తెలిపారు. గతంలో ఏకపక్షంగా జరిపిన అమ్మకాల విషయమై తాను మిర్యాలగూడ గ్రామీణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసిన విషయం ఆయన గుర్తు చేశారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఎఫ్సిఐ హమాలీ కార్మిక సంఘం భూముల అమ్మకాల విషయం సమగ్ర విచారణ జరిపి కార్మికులందరికీ న్యాయం చేయాలని కోరారు. అక్రమంగా అమ్మకాలు జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట శంకర్, మాలోత్ శంకర్,తులసిరామ్, చీనా లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## క్రీడా సామాగ్రి అందజేసిన బిఆర్ ఎస్ నాయకులు

భువనగిరి,మే 16(ప్రజాజ్యోతి):

భువనగిరి గవర్నమెంట్ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించ బడుతున్న,ఫ్రీ క్రికెట్ సమ్మర్ క్యాంప్ నందు ఉమ్మడి నల్గొండ,జిల్లా సెక్రటరీ ఆమీన్ బాబా ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సమ్మర్ క్రికెట్ క్యాంపులో పాల్గొంటు న్నటువంటి,150 మంది క్రీడాకారులకు క్రికెట్ క్రీడ పైన అవగాహన కల్పించడం జరిగింది.మరియు ఈ క్యాంపులో బాగా రాణించి నటువంటి క్రీడాకారులను ఎంపిక చేసుకుని జిల్లా స్థాయి





క్రీడా,పోటీల్లో అవకాశం కల్పిస్తానని తెలియజేశారు. అదేవిధంగా,క్రీడాకారులకు క్రికెట్ ఆట సామాగ్రిని భువనగిరి క్రికెట్ కోచ్ లకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబో యిన ఆంజనేయులు,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్,ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్, కౌన్సిలర్ గంగా భవాని,డిస్టిక్ ఇంచార్జ్ రావుల సతీష్ ఆబోతుల కేతన్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతిదేవికి ఘనంగా అభిషేకం

### భక్తి శ్రద్దలతో కుంకుమార్చన

సూర్యాపేట రూరల్,మే 16(ప్రజాజ్యోతి): మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ మహాదేవ నామేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం మూల నక్షత్రం,సంకటహర



చతుర్థి సందర్భంగా శ్రీ సరస్వతి అమ్మవారికి ఘనంగా అభిషేకం చేశారు.అనంతరం శ్రీ చక్ర దేవతకు మహిళా భక్తులచే కుంకుమ పూజ చేసి నీరాజన మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు మేలు చేసేందుకే ‘ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ‘ కార్యక్రమం

### శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలి

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, మే 16,( ప్రజాజ్యోతి ):
రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం వినూత్నంగా



నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆధునిక సాగు విధానాలతో అత్యధిక లాభాలు సాధించాలన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). శుక్రవారం మండలంలోని జప్తి వీరప్పగూడెంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు పేరిట నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇప్పటికే రెండు లక్షల రుణమాఫీ చేసిన ప్రభుత్వం రైతు భరోసా అందిస్తుందని అన్నారు. ధాన్యానికి మద్దతు ధరతో పాటు, క్వింటా కు 500 రూపాయల బోనస్ అందజేసిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ దే నన్నారు. రైతు మేలు కోసం వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇలాంటి కార్యక్రమాలను



రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధంగా పనిచేస్తున్న త్రిపురారం మండలం కంపాసాగర్ లోని కృషి విజ్ఞాన కేంద్రం (కె వి కె ) శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు సాగు విధానంపై, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై వివరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం, ఆరోగ్యకరమైన పంటల కోసం తక్కువ యూరియా వాడాలని, అవసరం మేరకు మాత్రమే రసాయనాలు వినియోగించాలని దీనివలన సాగు ఖర్చు తగ్గటమే కాకుండా నేలతల్లి సారాన్ని కాపాడిన వారవుతారని అన్నారు. కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందేందుకు విత్తనాలు ఎరువుల కొనుగోలు రసీదులను రైతులు భద్రపరుచుకోవాలన్నారు. సాగు నీటిని ఆధా చేసి భవిష్యత్ తరాలకు నీటి సమస్య తలెత్తకుండా చేసేందుకు సూక్ష్మ సాగునీటి పద్ధతులను అవలంబించాలంటూ వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. ఒకే రకమైన పంట సాగు కాకుండా, పంటల మార్పిడి వలన నేల సారం పెరిగి సుస్థిర ఆదాయం లభిస్తుందని అన్నారు. సమగ్ర పురుగుమందుల వినియోగంపై వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు అందించే వివరాలను అవగాహన చేసుకుని పాటించాలన్నారు. ఆయిల్ ఫామ్, పండ్ల తోటల సాగుకు, డ్రిప్ ఇరిగేషన్ సిస్టంకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ అందజేస్తుందని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని హార్టికల్చర్ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో కె వి కె హెడ్ డాక్టర్ లింగయ్య, శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, రాములమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి, మత్స్య శాఖ అధికారి కిషోర్, ఆత్మ ఏటీఎం కృష్ణా నాయక్, చైర్మన్ శ్రీనివాసరావు, రాష్ట్ర విత్తనం విత్తన ఉత్పత్తి సంస్థ అధికారులు రాంబాబు, నరసింహ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి, అభ్యుదయ రైతులు చలపతిరావు, జిందా,మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్, హార్టికల్చర్ అధికారి నసీమా, ఏఈఓలు రమేష్, షఫీ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

### మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న దారుణాలు అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

### జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన

మిర్యాలగూడ, మే 16,( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక సి పి ఐ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ భారత జాతీయ మహిళా సమాఖ్య వర్గ మహాసభను శుక్రవారంనిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన,సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలోఇచ్చినటువంటి అన్ని హామీలను భేషరతుగా అమలు చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల సరుకుల ధరలు అదుపు చేయడంలో విఫలమైందన్నారు. నేటికీ భారతదేశంలో మహిళల మీద అగత్యాలు, దారుణాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తుంది తప్ప అరికట్టలేక పోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీల పేరుతో ప్రపంచ సుందరాంగులందరిని పిలిపించి తెలంగాణ వంటకాలు,తెలంగాణలో ఉన్నటువంటి పుణ్యక్షేత్రాలను తెలంగాణ కట్టు బొట్టు సాంప్రదాయాలను చూపించటం చాలా మంచిదే కానీ తెలంగాణ ఆడపడుచుల మనోభావాలు దెబ్బతినే విధంగా వరంగల్ లో తెలంగాణఆడపడుచులచే సుందరాంగులకు కాళ్లు కడిగీయడం తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతినే విదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకురాలు దాసర్ల దుర్గమ్మ,ఎర్రబోతు పద్మ,ఎస్కే షమీంబీ,శాంతి సిపిఐ మండల కార్యదర్శి లు ఎండి సయ్యద్, దీరావత్ లింగ నాయక్, జిల్లా యాదగిరి,పోలేపల్లి ఉదయ్ కుమార్, ఎర్ర ప్రమీల,పోలేపల్లి మమత,




లింగంపల్లి సైదమ్మ, కోటమ్మ ,మచ్చ శైలజ, సైదమ్మ,రజియా,సుశీల, సీత,ఎస్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9కి వాయిదా

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి

మిర్యాలగూడ, మే 16,( ప్రజాజ్యోతి ):
ఈనెల 20న జరగాల్సిన కార్మిక సంఘాల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9కి వాయిదా వేసినట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలోమాట్లాడారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సార్వత్రిక సమ్మెను అన్ని కార్మిక సంఘాలు వాయిదా వేసినట్టు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడులను ముమ్మరంగా అమలు చేస్తుందని విమర్శించారు. 8 గంటల పని



విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. సమ్మె విషయంపై సంఘటిత అసంఘటిత రంగ కార్మికులలో విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు కోడి రెక్క మల్లయ్య, గుణ గంటి రామచంద్రు, బొచ్చు కోటిరెడ్డి, తేలుకుంట్ల పాపిరెడ్డి,భాష తదితరులు పాల్గొన్నారు.

## విత్తుకు దుక్కులు సిద్ధం

### రోహిణి కార్తె వర్షం కోసం రైతన్నల ఎదురుచూపు

### మూడేళ్లుగా నిండని చెరువులు - ఎండిన బోర్లు

### తాగునీరు మేత లేక వలస పోతున్న గొర్రెలు మేకల కాపర్లు

సంస్థాన్ నారాయణపురం, మే 16, (ప్రజాజ్యోతి) :
రైతన్నలు ఆహార, వ్యాపార, వాణిజ్య పంటలను వేయడానికి భూములను దున్ని దుక్కులను సిద్ధం చేశారు. రోహిణి కార్తెలో వర్షం పడితే విత్తనాలు



విత్తటానికి అనుకూలమైన సమయం అయినందున రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు.
వర్షాలు రోహిణి కార్తెకు ముందు కురిసినా రైతులు మాత్రం ఆ కార్తిలో కురిసిన వర్షాలకు మాత్రమే విత్తనాలు నాటుతారు. రోహిణి కార్తెకు ముందు వర్షాలు కురియక పోయినా పొడి దుక్కిలోనూ కొందరు రైతులు విత్తనాలు నాటుతారు. రైతులు పండించే వరి, పత్తి, జొన్న, సజ్జ, కంది వంటి ఇతర వాణిజ్య పంటలకు రోహిణి కార్తి లో విత్తనాలు నాటితేనే అధిక దిగుబడులకు అవకాశం ఉంటుందని రైతులు, శాస్త్రవేత్తలు అనుభవ పూర్వకంగా చెబుతున్నారు. ఇప్పటికే తమ భూములలో చెత్తాచెదారం తొలగించి దుక్కులను దున్ని, గుంటుకలను తోలి సాగుకు భూములను సిద్ధంగా చేసి పెట్టారు. గత సంవత్సరం మండల వ్యాప్తంగా 26 వేల ఎకరాలలో పత్తి, 6280 ఎకరాలలో వరి, 380 ఎకరాలలో జొన్న, 43 ఎకరాలలో కంది, 100 ఎకరాలలో ఉలువలు, మరో 30 ఎకరాలలో కూరగాయలను సాగు చేశారు. ఈ సంవత్సరం కూడా వర్షాలు అనుకూలంగా కురిస్తే మరిన్ని ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత సంవత్సరం విత్తనాలు విత్తిన తర్వాత సకాలంలో మరిన్ని వర్షాలు కురియక పంటల దిగుబడి తక్కువగా వచ్చినట్లు రైతన్నలు వాపోతున్నారు. ఈ సంవత్సరమైనా సరైన వర్షాలు కురవాలని పంటలు అధికంగా పండాలని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

### 3 ఏళ్లుగా నిండని చెరువులు

సంస్థాన్ నారాయణపురం మండలంతో పాటు మునుగోడు నియోజకవర్గం లోని మెజారిటీ గ్రామాలలోని చెరువులు గత మూడు ఏళ్లుగా నీటితో నిండలేదు. సకాలంలో సరైన వర్షాలు కురువక పోవడంతో చెరువులలో నీరు చేరలేదు. దీనితో భూగర్భ జలాలు పడిపోయి వరి సాగు జూదంగా మారిందనే చెప్పవచ్చు. పెట్టిన పెట్టుబడులు సైతం మట్టిపాలైన సంఘటనలు అనేకం ఉన్నాయి. మూడేళ్లుగా సరియైన వర్షాలు కురియకపోవడంతో మండలంలోని చెరువులన్నీ ఓట్టిపోయాయి. చెరువుల్లో బోరు బావులలో భూగర్భ జలాలు పడిపోయి పశువులు, గొర్రెలు, మేకలకు తాగునీరు సైతం కరువైపోయింది. కొందరు రైతులు వరి పంటలు అంతంత మాత్రమే పండించగలిగారు. మేకలు, గొర్రెల కాపర్లు మేత, తాగునీటి కోసం తమ గొర్రెలు మేకల తో కలిసి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళిపోతున్నారు. మళ్లీ వర్షాలు కురిసిన తర్వాతే సొంత గ్రామాలకు వస్తున్నారు. ఈ సంవత్సరమైనా సకాలంలో వర్షాలు కురిసి చెరువుల్లోకి నీరు రావాలని రైతులు ప్రజలు వరుణ దేవుని కోరుతున్నారు.

## చిట్యాల బుచ్చిరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ

చౌటుప్పల్ మే 16 ( ప్రజా జ్యోతి )
చిట్యాల బుచ్చిరెడ్డి మృతి వామపక్ష పార్టీలకు తీరని లోటు అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం పంతంగి లో అనారోగ్యం తో మృతి చెందిన చిట్యాల బుచ్చిరెడ్డి పార్థివ దేహానికి నెల్లికంటి సత్యం వామపక్ష పార్టీ నాయకులతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీకి చిట్యాల బుచ్చిరెడ్డి చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చన గోని గాలయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే. శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి



గంగాదేవి సైదులు, సిపిఎం, సిపిఐ నాయకులు చీర్కా సంజీవరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, పగిళ్ల మోహన్ రెడ్డి, ఎండి పాషా, కీసరి నర్సిరెడ్డి, ఉడుత రామలింగం, అంతటి అశోక్, కాకి పాండు, తదితరులు పాల్గొన్నారు.

## వైకల్యాన్ని శాపంగా భావించవద్దు... ఆదరించి అండగా నిలవాలి...!

దామరచర్ల, మే 16,( ప్రజాజ్యోతి ):
తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కొందరి పిల్లల్లో జరిగే అంగవైకల్యాన్ని శాపంగా భావించకుండా ఆదరించి మానసిక శారీరక వికాసానికిదోహదపడాలని జిల్లా కో-ఆపరేటివ్ అధికారి పత్యా నాయక్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం దామరచర్ల లోని భవిత కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రాన్ని ఆధునికరించుటకు అవసరమగు ర్యాంపు, రోలింగ్ ఎలక్ట్రిఫికేషన్ గ్రిల్స్ ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపయోగపడే ఆధునిక మరుగుదొడ్లను నిర్మించుటకుప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు శారీరక,మానసిక వికాసానికి దోహదపడే విద్య అందుతుందన్నారు. ఫిజియోథెరపీ డాక్టర్ ద్వారా రెగ్యులర్గా అందించబడే చికిత్సను తల్లిదండ్రులు ఉపయోగిం చుకోవాలని కోరారు. వారి వెంట మండలవిద్యాధికారి బాలాజీ నాయక్, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ టీచర్స్ రవి, లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.



## విద్యార్థుల కై ఏర్పాటు చేయనున్న భవిత కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### నల్గొండ జిల్లా, చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న భవిత కేంద్రం స్థలాన్ని పరిశీలన

నల్గొండ మే 16(ప్రజాజ్యోతి ప్రతినిధి):
ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకై ఏర్పాటు చేయనున్న భవిత



కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న భవిత కేంద్రం స్థలాన్ని పరిశీలించారు. ప్రస్తుతం జడ్పిహెచ్ఎస్ లో ఉన్న గదిలో భవిత కేంద్రం ఏర్పాటుకు నిర్ణయించగా, గది ముందు భాగంలో ఉన్న వరండాకు సైతం గ్రిల్స్ పెట్టించి గదిలా ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ర్యాంప్, టాయిలెట్స్, రైలింగ్, తాగునీరు వంటి కనీస వసతులు ఏర్పాటు చేయాలని, అంతేకాక వారికి తగ్గట్టుగా



కృత్యాధార పద్ధతిలో బోధన ఉండేలా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతిరోజు రెండు, మూడు లారీలను ఏర్పాటు చేసి రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలును పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి సమస్యలు లేవని నిర్వాహకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రైతులు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండూర్ ఆర్డీవో శ్రీదేవి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, ఎంఈఓ, మండల స్థాయి ఆఫీకారులు,తదితరులు ఉన్నారు.

# పుస్తె మట్టెలు అందజేత




**రామారెడ్డి మే 16 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని పోసానిపేట గ్రామంలో గాజుల మల్లేష్ కుమార్తె రమ్య వివాహానికి కొమిరెడ్డి పెద్ద నారాయణ పుస్తె మట్టెలు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమిరెడ్డి నారాయణ కాచి గూడ మెంబెర్ తోట భూమయ్య గ్రామ మున్నూరు కాపు సదర్ సంఘం అధ్యక్షులు గంగ్ర నర్సింలు ఉ పాధ్యక్షులు బండి పోచయ్య మండల గౌరవ అధ్యక్షులు పైడాకుల కృష్ణ మాజీ మండల అధ్యక్షులు బండి ప్రవీణ్ మాజీ కమిటీ కార్యదర్శి గోపు నర్సింలు బండి ప్రవీణ్ (మద్దికుంట) మండల కమిటీ మెంబర్ ఏంబరి లింబయ్య రాములు,సంఘం పెద్దమనుషులు టంకరి లింగం రవి తాడ్వాయి గంగా రాజం ముదాం నర్సింలు సత్యనారాయణ మరియు తదితర మున్నూరు కాపు సభ్యులు పాల్గొనడం జరిగింది.

## రాజంపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

– పారదర్శక అమలుపై చంద్రకాంత్ రెడ్డి హామీ





**రాజంపేట మే 16 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ మరియు ముగ్గు పోయడం జరిగింది. కామారెడ్డి గ్రంథాలయం చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో కేసీఆర్ అసమర్థత వల్ల ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా అందించలేకపోయిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు, రైతు బంధు, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరుతుందని, ఈ పథకం పూర్తి పారదర్శకంగా అమలు చేయబడుతుందని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు ఎవరికీ, ముఖ్యంగా పార్టీ కార్యకర్తలు లేదా అధికారులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వవలసిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురాం, గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాజంపేట మండల అధ్యక్షులు యాదవ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు బెస్త చంద్రం, సీనియర్ నాయకులు కట్టె బాలాజీ, పెద్దపల్లి వీరన్న, మాజీ సర్పంచ్ ఆముద నాగరాజు, ఎన్నారై మండల అధ్యక్షులు జమీల్, మైనార్టీ అధ్యక్షులు షాదుల్, వైస్ ప్రెసిడెంట్ బోయిని రమేష్, సొసైటీ డైరెక్టర్లు సాయి బాబా, శ్రీరామ్ సురేష్, ఉపాధ్యక్షులు మేకల నర్సింలు తదితరులు పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం చంద్రకాంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ పథకాలు పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఆరోగ్యశాఖ జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ




**ఆర్మూర్, మే 16 ఆర్ సి (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలంలోని గోవింద్ పెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పెర్కిట్ వద్ద ఆరోగ్య శాఖ సిబ్బంది జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీని పెర్కిట్ వీధులలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోవిందపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ అనసూయ కుమారి, మాట్లాడుతూ రాబోయేది వర్షాకాలం కావున ఇప్పటినుండే ప్రజలకు డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందే విధానము మరియు దోమల వృద్ధి నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఇంటి పరిసరాలలో కొబ్బరి చిప్పలు, పూల కుండీలు,టీ గ్లాసులు,పాత టైర్లు, పనికిరాని వస్తువులు, ఆట బొమ్మలు, లాంటివి ఉండకుండా ఎప్పటికప్పుడు తీసివేయించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారుఇంటి పైన పనికిరాని వస్తువులు ఏమైనా ఉన్నట్లయితే తొలగించుకోవాలని అదేవిధంగా సెప్టిక్ట్ ట్యాంక్ కు ఉండే పైపు కు సన్నని జాలిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఏస్తేరు రాణి, అరుణ, కవిత, జక్కుల మోహన్, గణేష్, ఆశ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో జోరుగా వరి ధాన్యం కొనుగోళ్లు

– రాష్ట్రంలో తృతీయ స్థానం – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 16.** జిల్లాలో 2024 – 25 రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు జోరుగా కొనసాగుతున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 446 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వార ఇప్పటి వరకు 62,830 మంది రైతుల నుండి 776 కోట్ల విలువైన 3.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ తో రాష్ట్రం లో కామారెడ్డి జిల్లా తృతీయ స్థానం లో నిలిచిందనీ తెలిపారు. దీంట్లో 1.62 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 1.73 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని. ఇప్పటి వరకు 44,495 మంది రైతులకు గాను 660 కోట్ల వరకు డబ్బులు చెల్లింపులు కూడా పూర్తయ్యాయనీ తెలిపారు. గతేడాది పోలిస్తే అనగా రబీ 2023 – 24 ఇదే సమయానికి 50,040 రైతుల నుండి 2.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయగా, అదేవిధంగా ఆ క్రిందటి ఏడాది అనగా రబీ 2022 – 23 సీజన్ లో 30264 రైతుల వద్ద నుంచి 1.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ను కొనుగోలు చేశామన్నారు. గత రెండు సీజన్ లతో పోలిస్తే ఈ రబీ సీజన్ లో ధాన్యం కొనుగోళ్ళు, రైతులకు చెల్లింపులు 40 శాతం అధికంగా చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు సన్న రకం ధాన్యం అమ్మిన 18,570 మంది రైతులకు బోనస్ చెల్లింపులకు రూ.73.96 కోట్లు ప్రభుత్వానికి సిఫార్సు చేశామన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాలను దృష్టి లో ఉంచుకొని కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్ లను ఏర్పాటు చేయాలనీ మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. అలాగే రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునే క్రమములో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## రెండు నెలల జీతాలు చెల్లించాలని మున్సిపల్ కార్మికుల ధర్నా






**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ 16:** కామారెడ్డి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో మున్సిపల్ కార్మికుల రెండు నెలల నుంచి జీతాలు రాకపోవడం వలన ఈరోజు దాదాపు మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి, పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేనందువలన , మున్సిపల్ ఆఫీస్ మేనేజర్ గోపాల్ కీ వేతనాలు ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ 20 తేదీలోగా అకౌంట్లో వేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దీనితో ఈరోజు మేము దాదాపు 150 మంది పైగా మున్సిపల్ ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టినప్పటికీ కమిషనర్, మున్సిపల్ అధికారులు, ఎవరు స్పందించకపోవడం వలన, చివర్న పోలీసు వాళ్ళు వచ్చి మేనేజర్ దగ్గరికి తీసుకెళ్లి జీతాలు వేయించాలి. చెప్పడంతో సమ్మె విరమించడం జరిగింది.

## విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు ప్రధాన లక్ష్యంగా పని చేయాలి



**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 16** విద్యార్థుల అభివృద్ధి ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యంగా పని చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి రాజు సూచించారు. దేవునిపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ రిసోర్స్ పర్సన్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత కాలంలో మార్పులకు అనుగుణంగా విద్యార్థులను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అబ్జర్వర్ ఉషారాణి, పీజీహెచ్ఎం గంగాకిషన్ ఉన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం: 800 లబ్దిదారుల దరఖాస్తుల సమర్పణ, సిబిల్ వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం



**రాజంపేట మే 16 (ప్రజా జ్యోతి)** రాజంపేటలో రాజీవ్ యువ వికాసం పథకం కింద 800 లబ్ధిదారుల దరఖాస్తులను బ్యాంకులకు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా డిపిఎం రమేష్ బాబు రాజంపేటలోని ఎస్‌బిఐ బ్యాంకును సందర్శించి, బ్యాంకు మేనేజర్‌తో సిబిల్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, లబ్ధిదారుల జీవనోపాధి కార్యక్రమాలను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలని సూచించారు. ఇప్పటివరకు 52 మంది లబ్ధిదారుల సిబిల్ వెరిఫికేషన్ పూర్తి చేయగా, వారు ఇతర పథకాలు తీసుకున్నారా లేదా అనే విషయంపై కూడా పరిశీలన జరిగింది. ఈ ప్రక్రియలో ఎంపికైన లబ్ధిదారుల జీవనోపాధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని డిపిఎం రమేష్ బాబు బ్యాంకు మేనేజర్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సాయిలు, సంబంధిత సీసీ సాయిలు తదితరులు పాల్గొన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం యువతకు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు దోహదపడుతుందని, ఈ పథకం పారదర్శకంగా అమలు చేయబడుతుందని డిపిఎం రమేష్ బాబు తెలిపారు.

## రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ



**ఆర్మూర్ మే 16 ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బంటు మహిపాల్, ఆధ్వర్యంలో మామిడిపల్లి, గోవింద్ పెట్, గ్రామాల రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న జీలుగు విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో బొడ్డు రమేష్, గ్రామ వ్యవసాయ అధికారిని, గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బీసీ కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**రాజంపేట మే 16 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని కొత్త బీసీ కాలనీలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు, కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనులకు ఐదు లక్షల రూపాయల అంచనా వ్యయంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఇజిఎస్) నిధులు వినియోగించబడుతున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు కంటి పరీక్షలు



**రాజంపేట మే 16 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్ర బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) వైద్య బృందం ఆధ్వర్యంలో ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి సమస్యలు గుర్తించిన పిల్లలకు చుక్కల మందు అందజేయడంతో పాటు, అవసరమైన వారిని మరింత చికిత్స కోసం రిఫరల్ చేశారని వైద్య బృందం తెలిపింది. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ హరీష్, డాక్టర్ దివ్యభారతి, సహాయ వైద్య సిబ్బంది నీరజ, స్వప్న, ఔషధ నిపుణులు మరియు కంటి వైద్య నిపుణులు రవీందర్ పటేల్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో పేదోడి సొంతింటి కల సాకారం

– రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నెరవేర్చిన షబ్బీర్ అలీ



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మే 16** కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు గౌడ్ కామారెడ్డి/బీబీపేట్,మే:17 తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భారత్ జోడో పాదయాత్రలో భాగంగా ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చిన మాట నెరవేర్చడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో అకాల వర్షాల వల్ల బిక్కునూరు లక్ష్మి, చిట్యాల రాజమణిల కూలిన ఇండ్లను అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చూసి చలించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారన్నారు ఎన్నికల్లో భాగంగా పాదయాత్ర లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి మాట నిలబెట్టుకుని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ చేతుల మీదుగా ఇండ్లకు భూమి పూజ చేయడం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని ప్రజాపాలనకు ఇదే నిదర్శనమన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకుని పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని పేదోడి సొంతింటి కల సాకారమవుతుందని నిరూపించారన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## ముందస్తుగా బడిబాట





**రామారెడ్డి మే 16 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలోనీ రంగంపేట్ గ్రామంలో ముందస్తు బడిబాట నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని అవగాహన కల్పిస్తుంది. పిల్లలను ప్రభుత్వ బడికి పంపించాలని ముందస్తుగా బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ ఆంజనేయులు, సిఆర్పి మహమూద్ పాల్గొన్నారు.

## నాలుగు లక్షలతో సిసిరోడ్డు పనులు ప్రారంభం!



**బీర్కూర్ (ప్రజా జ్యోతి) ఆర్ సి బాన్సువాడ మే 16** బీర్కూర్ మండలం దామరంచ గ్రామంలో. ఎన్ ఆర్ జి ఏస్ ద్వార 4 లక్షల రూపాయల తో %జజ% రోడ్డు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిన్ శంకర్, పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులలో నాణ్యత పాటించాలని అన్నారు ఈ కార్యక్రమములో పి ఎ సి ఏస్ వైస్ చైర్మన్ దొంతురం గంగారం, బోయిని పెద్ద హన్మండ్లు, లక్ష్మీనారాయణ, దొంతురం కాశిరం, హైమద్, పాపయ్య, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ మాల ధరించిన స్వాములకు బిక్ష ఏర్పాటుచేసిన ముస్లిం యువకుడు

చేర్యాల,మే16 (ప్రజాజ్యోతి):
చేర్యాల మండలంలోని వీరన్న పేట గ్రామంలో హనుమాన్ మాల ధరించిన స్వాములకు ముస్లిం యువకుడు శుక్రవారం రోజున భిక్ష ఏర్పాటు చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. వీరన్న పేట గ్రామానికి



చెందిన అన్వర్ పాషా హనుమాన్ మాల ధరించి దీక్షలో ఉన్న స్వాములకు వడ్డించిన అనంతరం అన్వర్ పాషా మాట్లాడుతూ హిందూ ముస్లిం అనే మత భేదాలు లేకుండా అందరు సోదర భావంతో మేలగాలని మా తల్లిదండ్రుల తీరును చూసి నేను ఈ రోజు అదే విధంగా నడుచుకుంటున్నా అని తెలిపారు. మత పరంగా ముస్లిం అయినప్పటికి సర్వ మతాలు చెప్పే సారం ఒక్కటే భక్తి మార్గం ఉత్తమం, కులమాతాలు వేరైనా అందరూ చేసేది శాంహనుమాన్ మాల ధరించిన స్వాములకు బిక్ష ఏర్పాటుచేసిన ముస్లిం యువకుడు చేర్యాల,మే16 (ప్రజాజ్యోతి):చేర్యాల మండలంలోని వీరన్న పేట గ్రామంలో హనుమాన్ మాల ధరించిన స్వాములకు ముస్లిం యువకుడు శుక్రవారం రోజున భిక్ష ఏర్పాటు చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. వీరన్న పేట గ్రామానికి చెందిన అన్వర్ పాషా హనుమాన్ మాల ధరించి దీక్షలో ఉన్న స్వాములకు వడ్డించిన అనంతరం అన్వర్ పాషా మాట్లాడుతూ హిందూ ముస్లిం అనే మత భేదాలు లేకుండా అందరు సోదర భావంతో మేలగాలని మా తల్లిదండ్రుల తీరును చూసి నేను ఈ రోజు అదే విధంగా నడుచుకుంటున్నా అని తెలిపారు. మత పరంగా ముస్లిం అయినప్పటికి సర్వ మతాలు చెప్పే సారం ఒక్కటే భక్తి మార్గం ఉత్తమం, కులమాతాలు వేరైనా అందరూ చేసేది శాంతిని కోరుకొనేవారయి ఉంటేనే, సోదర బావంతో ఉంటే కలిసి మెలసి ముందుకు సాగవచ్చు అని తెలిపారు. మన మతాన్ని పూజించు ,పరమతాన్ని గౌరవించు అనే సత్యాన్ని నిజం చేస్తున్నందుకు అన్వర్ పాషాను గ్రామస్తులు,స్నేహితులు అభినందిస్తున్నారు.తిని కోరుకొనేవారయి ఉంటేనే, సోదర బావంతో ఉంటే కలిసి మెలసి ముందుకు సాగవచ్చు అని తెలిపారు. మన మతాన్ని పూజించు ,పరమతాన్ని గౌరవించు అనే సత్యాన్ని నిజం చేస్తున్నందుకు అన్వర్ పాషాను గ్రామస్తులు,స్నేహితులు అభినందిస్తున్నారు.

## మీ అమూల్యమైన ఓటు 2 వ నెంబర్ వేయండి

నంగునూరు( ప్రజా జ్యోతి)
నంగునూరు మండలం నుండి నర్మెట్ట గ్రామానికి చెందిన ముడికే పర్శా రాములు సిద్దిపేటలో శ్రీ కృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ కు నంగునూర్



మండలము నుండి మండల డైరెక్టర్ గా పోటీ లో ఉన్నడు ఈ సందర్భంగా ముడికె పర్షరాములు మాట్లాడుతూ ఈ రోజే శనివారం 17న ఉదయం 8 గంటల నుండి మధ్యాహనం1గంట వరకు ఎలక్షన్లు ఉన్నవి కావున శ్రీ కృష్ణ యాదవ సంఘం లో సభ్యత్వం కలిగిన ప్రతి సభ్యుడు కూడా 2 నెంబర్ కు వేసి. నన్ను డైరెక్టర్ గా గేల్పిస్తారని ఆశిస్తూ మండలంలోని యాదవులందరూ ఓటు వేసి నాకు సపోర్ట్ చేయాలన్నానీ గెలిచి న వెంటనే మండల యాదవులకు నా వంతు బాధ్యత నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్నానీ కోరుచున్నాను..

## చేర్యాల ప్రాంత అభివృద్ధికై సీపీఐ రాజీలేని పోరాటం

### చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలి

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

### వీరన్నపేటలో సీపీఐ 2వ మహాసభలు

చేర్యాల మే16,(ప్రజాజ్యోతి):
చేర్యాల ప్రాంత అభివృద్ధికి, చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం సిపిఐ రాజిలేని పోరాటం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సీపీఐ వీరన్నపేట గ్రామ శాఖ 2వ మహాసభ సందర్భంగా శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సీపీఐ జెండాను పొన్నబోయిన శ్రీనివాస్ ఎగురవేశారు. అనంతరం సీనియర్ నాయకుడు దండబోయిన వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. చేర్యాల ఒకప్పుడు నియోజకవర్గంగా, తాలూకా కేంద్రంగా ఉ ఒడి నేడు అస్తిత్వాన్ని కోల్పోయిందని, అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని గత పది సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసినా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈప్రాంతాన్ని పట్టించుకోలేదని అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించి చేర్యాల ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని కోరారు. చుంచనకోట వయా వీరన్నపేట మీదుగా జనగామ రాజీవ్ రహదారి వరకు బీటీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని, చేర్యాలలో సమీకృత భవనాల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని పలు సమస్యలపై ఈ




సభలో తీర్మానం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకలైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాస పథకాలను నిరుపేదలను గుర్తించి పారదర్శకంగా ఫలాలు అందించాలని కోరారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల నాయకులు నంగి కనకయ్య, పొన్నబోయిన మహేందర్, నంగి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ వీరన్నపేట గ్రామ కమిటీ ఎన్నిక.. గ్రామ శాఖ కార్యదర్శిగా పొన్నబోయిన శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా చిగుళ్ల నరేష్, బింగి లింగం, కోశాధికారిగా చిగుళ్ల నాగరాజు, సోషల్ మీడియా అధ్యక్షుడిగా పిల్లికండ్ల నర్సింహులు, కార్యవర్గ సభ్యులుగా పోకల కనకయ్య, జూకంటి చంద్రం, చింతల నకులుడు, సిద్దిరాం భద్రయ్య, కుక్కల ప్రశాంత్, కౌన్సిల్ సభ్యులుగా పబ్బల్ల నరేష్, పొన్నబోయిన మహంకాళీ, దండబోయిన కనకయ్య, చిగుల్ల శ్రీశైలం, పొన్నబోయిన ప్రభాకర్, పొన్నబోయిన నాగార్జున ఎన్నికయ్యారు.

## ఇటీవల మృతి చెందిన షాదుల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన 2009 ,2010 సంవత్సరం చదువుకున్న తోటి మిత్రులు

రాయపోల్ మే 16 ప్రజా జ్యోతి
స్నేహితులంటే కలిసి తిరగడం చదువుకోవడమే కాదు స్నేహితులు, స్నేహితుల కుటుంబాలు ఆపదలో ఉన్నప్పుడు మేమున్నామంటూ ఆదుకోవడమే నిజమైన స్నేహానికి నిదర్శనం. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన పదవ తరగతి 2009- 2010 బ్యాచ్ స్నేహితులలో ఒకరైన రాయపోల్ గ్రామానికి చెందిన మహమ్మద్ షాదుల్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకొని ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న స్నేహితులు. శుక్రవారం వారి కుటుంబ సభ్యులను స్నేహితులు పరామర్శించి షాదుల్ సోదరికి ఆర్థిక సహాయం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతోపాటు కలిసి చదువుకున్నహోమహమ్మద్ షాదుల్ చికెన్ సెంటర్, వాటర్ ప్లాంట్ వ్యాపారాలు ప్రారంభించాడు. వాటి కోసం అప్పులు చేశాడు. వ్యాపారాలు అంత లాభసాటిగా లేకపోవడంతో అప్పులు తీర్చలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.మా స్నేహితుడు షాదుల్ లేని లోటు తీర్చలేనిది,



కానీ మా స్నేహానికి గుర్తుగా వారి కుటుంబానికి బాసటగా నిలువడానికి మా వంతు సహకరంగా రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. షాదుల్ కి భార్య సల్మా బేగం,ఇద్దరు ఆడ బిడ్డలు ఉన్నారు. వీరిది అసలే నిరుపేద కుటుంబం తండ్రి లేని పిల్లలతో బ్రతుకు పోరాటం సాగించడం సల్మా బేగంకు తలకు మించిన భారంగా మారింది.వారికి ఇక ముందు కూడా చేదోడు వాదోడుగా ఉంటామని మనోధైర్యం కల్పించడం జరిగిందన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన షాదుల్ చిన్నతనంలో మృతి చెందిన చాలా బాధాకరం అన్నారు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాయపోల్ 2009-2010 బ్యాచ్ స్నేహితులు బ్యాగరి స్వామీ,కొంగరి శ్రీనివాస్, తుడుం ఇంద్ర కరణ్,అరికెల యాదగిరి, ఇప్ప నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు.

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

**- హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు**

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 16.

యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై శుక్రవారం జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు.భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియాలో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తలపై స్పందించాలని, సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.
కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగ్ లు, టార్పాలిన్ కవర్లు అందుబాటు లో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. 2025, జనవరి 26 తర్వాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57,467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, మీసేవ కేంద్రాలు, ప్రజాపాలన కేంద్రాల




ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ధాన్యం పెండింగ్ లో ఉన్నదని, కొనుగోలు సజావుగా పూర్తి చేయాలని, మిల్లర్ల వద్ద తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి నిర్దేశించిన మేర వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని అన్నారు.
వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రైస్ మిల్లుల వద్ద తరుగు లేకుండా చూడాలని అన్నారు. గన్ని బ్యాగులు సమస్య రాకుండా చూసుకోవాలని, రవాణా సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్దంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే చిన్న, చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతిపై మీడియాకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియ జేయాలని అన్నారు.
వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర క్రింద చెల్లించామని అన్నారు. గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, 2024-25 రబీలో 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను



తిప్పికొట్టాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోక పోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు ఏర్పాటు, టార్పాలిన్ లను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ఆకాల వర్షాల కారణంగా ప్రతి కొనుగోలు కేంద్రం లో టార్పాలిన్ లను రైతులకు ఇచ్చేందుకు సిద్ధంగ ఉంచు కోవాలని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని కొనుగోలు చేసిన ధాన్యం ను ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లులకు తరలించేవిధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. వార్తా పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఏరోజు కారోజు రిజాయిండర్ లను పంపించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి కష్టం కలుగకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, రైతుల సంఖ్య, చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు పత్రిక ప్రకటనలు జారీచేయాలని తెలిపారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్, డిపిఎం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతర బండ్ల ఊరేగింపు

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):
మండల పరిధిలోని బొడ్మట్ పల్లి లో గత నాలుగు రోజులుగా శ్రీ భద్రకాళి వీరభద్ర సమేత ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా శుక్రవారం రోజున వీరభద్రుడి



గుట్ట చుట్టూ జాతర బండ్ల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. సన్నాయి డప్పు ,బ్యాండ్ మేళాల చప్పుల్లకు చిన్నారులు, పెద్దలు, డాన్స్ లు చేస్తూ ఎంతో ఆనందంగా గడిపారు.ఈ ఉత్సవాలను తిలకించడానికి ఆయా గ్రామాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు బస్వరాజ్ మాట్లాడుతూ బండ్ల ఊరేగింపు కార్యక్రమానికి సహకరించిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు కుస్తీ పోటీలు నిర్వహించబడతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు: నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడడ్:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధి పొందుతున్న ఇళ్ల నిర్మాణాలను నారాయణఖేడ్



శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శుక్రవారం పరిశీలించారు. నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామ తండాలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను ఆయన ప్రత్యక్షంగా సందర్శించి, చోట్ రామ్ నాయక్, రాములు నాయక్, గణపతి, మున్య నాయక్ గారు నిర్మిస్తున్న ఇండ్ల వివరాలు తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “ఇందిరమ్మ ఇండ్ల పథకం ముఖ్య లక్ష్యం %-% నిరుపేదలకు భద్రత కలిగిన నివాసాలు కల్పించడం. అందుకే ఈ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి. అన్ని అర్హులకూ ఈ పథకం ప్రయోజనం చేకూరేలా చూడాలి,” అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, గణపతి నాయక్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్‌లో జాతీయ డెంగ్యూ దినోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహణ

నారాయణఖేడ్, మే 16:
జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలో శుక్రవారం రోజు అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ప్రజల్లో డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహన కల్పించేందుకు ఆరోగ్య శాఖ




ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టబడింది. డెంగ్యూ వ్యాధి దోమల వల్ల సంక్రమించే ప్రమాదకర వ్యాధి అని, దాని నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అవసరమని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారు పట్టణంలో పలు చోట్ల ప్రజలకు దోమల నివారణపై సమాచారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ %ూఎజ% మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తరని, తుర్కపల్లి %ూఎజ% మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిణి, మునిసిపల్ మేనేజర్ వెంకట శివయ్య, %మీూవూ%లు, హెల్త్ అసిస్టెంట్లు (పురుషులు మరియు మహిళలు), సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందనను లభించింది.

## జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం

ప్రజాజ్యోతి వర్గల్

వర్గల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జాతీయ డెంగు నివారణ దినోత్సవాన్ని వైద్యాధికారిణి డాక్టర్ హరిత ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ డెంగ్యూ వ్యాధి నుంచి బయటపడుటకు తగు సూచనలు చేస్తూ గ్రామాలలో ర్యాలీ నిర్వహించామని అలాగే ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి ఇంట ఇంటి చుట్టు ప్రాంతాలలో పాత డబ్బాలు నీటి నిలువ పాత కుండలు ఇలాంటి ఉండకుండా శుభ్రతగా ఇల్లు ఉంచుకున్నట్లయితే డెంగ్యూ వ్యాధిని నివారించేందుకు మార్గాలు ఉన్నాయని అందరికీ ఈ మార్గాలను తెలియజేస్తూ డెంగీ వ్యాధి నుంచి సురక్షితంగా ఉండేందుకు పలు సూచనలు చేశారు అలాగే ప్రతి గ్రామంలో డ్రై డే నిర్వహించాలని గ్రామపంచాయతీలలో ఉన్నటువంటి ఆశా వర్కర్లకు ప్రతి ఒక్కరూ అధికారికంగా నిర్వహించాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష ఆయుష్ అలాగే హెచ్ ఈ ఓ సూపర్వైజర్లు ఆసుపత్రి సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మిషన్ వాత్సల్యపై అవగాహన కార్యక్రమం




**పరిగి, మే 16 (ప్రజాజ్యోతి) :** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలోని, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, అలాగే ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిగి ఆధ్వర్యంలో మిషన్ వాసల్య పథకం, స్పాన్సర్షిప్ చిన్నారులు, వారి సంరక్షకులతో పరిగి ప్రాజెక్టు పరిధిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిడబ్ల్యూసి చైర్ పర్సన్ వెంకటేశం తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల సంరక్షణ బాధ్యత సంరక్షకులు తీసుకోవాలని సూచించారు. పిల్లలందరూ చదువుకునేలా చూడాలని అదేవిధంగా బాల్యవివాహాలు చేయవద్దని, ఒకవేళ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని సూచించారు. తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు సంరక్షణ అవసరమైన పిల్లలు సంరక్షణ గృహాలు, సేవలకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా సేవలు పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఇన్చార్జి డిసిపిఓ శ్రీకాంత్, ఐసిడిఎస్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ మెహర్ నిసబేగం, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆంజనేయులు, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ రాజు నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, పిల్లలు తల్లిదండ్రులు, సంరక్షకులు పాల్గొన్నారు.

## ఈనెల 20న జరగవలసిన దేశవ్యాప్త సమ్మె వాయిదా

**- డివిజన్ కేంద్రాలలో నిరసన ర్యాలీలు కొనసాగుతాయి**
**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ వెల్లడి**



**తాండూర్ మే 16 ప్రజాజ్యోతి :** ఈ నెల 20న దేశవ్యాప్తంగా వివిధ కార్మిక సంఘాల ద్వారా తలపెట్టిన సమ్మెను దేశంలో నెలకొన్న అనుచిత పరిస్థితుల రీత్యా అట్టి సమ్మెను వాయిదా వేస్తున్నట్లు జాతీయ కార్మిక సంఘాలు నిర్ణయించాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాపాడేందుకుగాను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడం కోసం ఈనెల 20 న దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్న విషయంపై క్లారిటీ ఇచ్చారు.దేశంలో అనుకోని ఘటనల రీత్యా అట్టి సమ్మెను వాయిదా వేస్తూ అదే రోజు డివిజన్ కేంద్రాలలో నిరసన ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. అలాగే జూలై 9న దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తామనే ఆశభావం వ్యక్తం చేశారు. ఇట్టి సవరణను కార్మిక సంఘాలు గమనించాలని కోరారు.

## క్రీడాకారులకు అండగా నిలుస్తా

**: కే.ఏస్.ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మ రెడ్డి శరత్ కుమార్ రెడ్డి**




**పరిగి, మే 16 (ప్రజాజ్యోతి) :** పరిగి నియోజకవర్గ కేంద్రంలో న్యూ బ్రిలియంట్ హై స్కూల్ ఆవరణలో16వ రోజు కొనసాగుతున్న కబడ్డీ శిక్షణ శిబిరాన్ని సందర్శించి క్రీడా కారుల బాగోగులను తెలుసుకొని కే.ఏస్.ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మ రెడ్డి శరత్ కుమార్ రెడ్డి అత్యవసరల నిమిత్తం ఖర్చుల కోసం 20,000 రూపాయలు దాతగ ముందుకు రావడం జరిగిందని సమ్మర్ క్యాంప్ అసోసియేషన్ పరిగి కమిటీ సభ్యులు జరుప్ల శ్రీను నాయక్, విస్లావత్ రమేష్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కే ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ కొమ్మారెడ్డి శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని క్రీడాకారులందరూ నైతిక విలువలతో కలిగి ఉండాలని మీపై ఉంచుకున్న మీ తల్లీ దండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని అని అన్నారు. మీకు ఎలాంటి సమస్య వచ్చిన నాకు తెలియపరచాలని వచ్చే సంవత్సరం నుండి క్రీడాకారులకు మ్యాట్ పైనే ఆటలు ప్రాక్టీస్ చేసుకోవాలని క్రీడాకారులకు ఉద్దేశించి అన్నారు. ఈ మ్యాట్ ని తనే స్వయంగా అందిస్తానని ఒప్పుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జరుపల శ్రీను నాయక్, విస్లావత్ రమేష్ నాయక్, శ్రవణ్ ముదిరాజ్, శివకుమార్, రిషి, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



**బషీరాబాద్ మే 16 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలో కాశీంపూర్ ఐకెపి, మైల్వార్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రోజు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంలో ఇంతవరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను, మిల్లులకు తరలించిన వివరాలు, మద్దతు ధరకు సంబంధించిన విషయాలపై వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. కొనుగోలు కేంద్రంలో పలు రికార్డులను పరిశీలించి, లారీలు, గోనె సంచులు, రైస్ మిల్ వారు సహకరిస్తున్నరా లేదని రైతులతో అడిగి తెలుసుకున్నారు. ఇంతవరకు సుమారు 12 లారీల ధాన్యాన్ని కొనుగోలు చేసి పంపించామని లారీల సమస్య, మిల్లర్లు కూడా సహకరిస్తున్నారని స్థానిక అధికారులు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం దగ్గర శుభ్రంగా ఉంచేటట్లు చూడాలి రైతులకు తాడిపత్రిలను అందుబాటులో ఉండేటట్లు చూడాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వై వెంకటేష్, ఏపీ ఓ పద్మారావు, సిసి రాములు, నర్సమ్మ, ఐకెపి సంఘం అధ్యక్షులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్‌తో సమావేశమైన కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ ..



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ 16 (ప్రజా జ్యోతి) :** సీతాఫల్ మండి కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ శ్రీనివాస్ నగర్ లోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ వినోద్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ లోని పలు సమస్యలు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఎండాకాలంలో పవర్ బోర్స్ రిపేర్ లలో భాగంగా కొన్ని చోట్ల రిపేర్ చేయలేదని వాటిని రిపేర్ చేయాలని కోరారు అలాగే మ్యాన్ హోల్స్ మెయింటెన్ సరిగ్గా లేదని అసంతృప్తి చెందారు. రానున్నది వర్షాకాలం సందర్భంగా డ్రైనేజీ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తుగా నాలా పూడికతీత లు తీసి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ జనరల్ మేనేజర్ వినోద్,మేనేజర్లు నవ్య,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో బీసీలు జనాభాలో మిన్న... అధికారంలో, అవకాశాలలో సున్నా...!



**- భారత రాజ్యాంగ మూల సత్యాన్ని మరిచిన రాజకీయ పార్టీలు**
**- బీసీలను బానిసత్వంలోకి నెట్టేస్తున్న బానిస బీసీ రాజకీయ నేతలు**
**- ముకుంద నాగేశ్వర్, టిజేఏసీ-చైర్మన్, వికారాబాద్ జిల్లా**

**పరిగి, మే 16 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లాలో బీసీలు ఇప్పటికైనా సోయిలోకి రండి లేకపోతే భవిష్యత్ తరాలు అంతరించి పోవడమే కాక క్షమించవని టిజేఏసీ-చైర్మన్ ముకుంద నాగేశ్వర్ అన్నారు. మాటల్లోనే జై భారత, రాజ్యాంగం, సామాజిక న్యాయం అంటున్న రాజకీయ పార్టీలు చేతల్లో చూపకపోవడం బాధాకరం అని వికారాబాద్ జిల్లా టిజేఏసీ-చైర్మన్ ముకుంద నాగేశ్వర్ శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలన్న భారత రాజ్యాంగ మూల సత్యాన్ని మరిచిన రాజకీయ పార్టీలు అని, వికారాబాద్ జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలలో బీసీ నాయకత్వం కనిపించడం లేదని అన్ని పార్టీలలో పెట్టుబడిదారీ కులాల బానిసత్వంలో బీసీ నాయకత్వం వుందని తెలిపారు. గెలిచినా ఓడిన పార్టీలు మారి పదవులలో ఉంటూ అధికారాన్ని కాపాడుకుంటున్న పెట్టుబడిదారీ సామాజిక వర్గం నేతలు, పార్టీలు మారినా, పార్టీ జెండాలే మోస్తూ, గుండుగుత్తగా ఓట్లు వేయిస్తూ అధికారాన్ని పెట్టుబడిదారులకు అప్పగిస్తూ బీసీలను బానిసత్వంలోకి నెట్టేస్తున్న బానిస బీసీ రాజకీయ నేతలు అని అన్నారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో రిజర్వుడ్ స్థానంలో గెలిచిన సభ్యులు తప్ప మిగిలిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అందరూ ఒకే ఒక సామాజిక వర్గం అభ్యర్థులే నని, వికారాబాద్ జిల్లాలో తమ ఓట్లు తాము వేసుకుంటే వార్డు మెంబెర్ నుండి ఎంపీ వరకు అన్ని జనరల్ స్థానాలు గెలిచే సత్తా ఉన్న 60 శాతం జనాభా ఉన్న బీసీలకు అన్ని పార్టీలలో జిల్లాలో కనీసం రాజకీయ ప్రాతినిధ్యం దక్కడం లేదని అన్నారు. జిల్లాలో వలస వచ్చిన నేతలకే పార్టీలలో అధిక ప్రాధాన్యంమని, పార్టీ పదవులు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులు కట్టబెడుతూ స్థానిక నాయకత్వాన్ని ప్రధాన రాజకీయ పార్టీలు కనీసం పట్టించుకోవడం లేదని అన్నారు. అచ్చంపేట, చేవెళ్ల శాసనసభ నియోజకవర్గాలు ఎస్సీ రిజర్వుడు కావడంతో కొడంగల్ కు రేవంత్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి వలస వచ్చారని అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే స్థానం రిజర్వుడు కావడంతో దశబ్దాలుగా తాండూరులో కొనసాగుతున్న పట్నం మహేందర్ రెడ్డి గత రెండు శాసనసభ ఎన్నికలలో ఒక ప్రధాన రాజకీయ పార్టీ నుండి తాండూరులో ఎమ్మెల్యే స్థానం బీసీ నేత నిరాకరిస్తే తిరిగి బీసీ నేతలలో ఒకరికి కేటాయిచాల్సింది పోయి గతంలో రోహిత్ రెడ్డికి ప్రస్తుతం జిల్లా డీసీసీబి చైర్మన్ గా కొనసాగి పరిగి నుంచి వలస వెళ్లిన మనోహర్ రెడ్డికి కేటాయించడం అనేది రాజకీయ పార్టీల పెట్టుబడి దారి కుల ఆధిపత్య స్వభావానికి నిదర్శనం ఆగ్రహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కూడా రెండుసార్లు గత ఉమ్మడి రంగారెడ్డి అలాగే వికారాబాద్ జిల్లాలో కూడా రెండు పర్యాయములు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికే కేటాయించడం, అత్యధిక జనాభా ఉన్న బీసీలను విస్మరించారని అన్నారు. జిల్లాలో 22 పిఏసిఎస్ చైర్మన్ లలో 21 మంది ఒకే సామాజిక వర్గానికి చెందినవారు ఉండటం, రాజకీయ పార్టీల కుల ఆధిపత్యం మరియు బీసీల అణచివేతకు నిదర్శనం అని అన్నారు. గతంలో మండల స్థాయి పదవులలో పరిగిలో ఐదు జడ్పిటిసి లలో ఒక రిజర్వుడు స్థానం పోను మిగిలిన నాలుగు స్థానాలు, ఎంపీపీలలో ఒక రిజర్వుడు స్థానం పోను నాలుగింటిలో ఒక్కటి మాత్రమే బీసీలకు కేటాయించటం బీసీలపై అణిచివేతకు నిదర్శనం అని, రాజ్యాధికారానికి రాని జాతులు అంతరించిపో తాయి కావున రాజకీయ పార్టీలు బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు కనిపించట్లేదు కాబట్టి బీసీలు ఓటు చైతన్యంతో రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని వికారాబాద్ జిల్లా టిజేఏసీ-చైర్మన్ ముకుంద నాగేశ్వర్ కోరారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్

**సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్‌తో కలిసి రోడ్ సేఫ్టీ ఫైనాన్షియల్ సెక్యూరిటీ అవేర్నెస్ ఈవెంట్ నిర్వహించింది**



**శేరిలింగంపల్లి, మే 16 (ప్రజాజ్యోతి):** నానక్రమ్గూడ, సైబరాబాద్ 2047 నాటికి అందరికీ ఇన్సూరెన్స్ ప్రయత్నంలో భాగంగా,ఫైనాన్షియల్ సెక్యూరిటీని అందించడంలో 20 సంవత్సరాల అంకితభావాన్ని జరుపుకునే నేపథ్యంలో,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ నానక్రమ్గూడ ట్రాఫిక్ క్రాసింగ్ వద్ద రోడ్ సేఫ్టీ మరియు ఫైనాన్షియల్ సెక్యూరిటీ అవేర్నెస్ ఈవెంట్ నిర్వహించింది.ఈ ప్రభావవంతమైన కార్యక్రమం సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ తో కలిసి నిర్వహించబడింది. తెలంగాణకు లీడ్ ఇన్సూరర్గా, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఇన్సూరెన్స్ అవగాహనను వ్యాప్తి చేయడమే కాకుండా సమాజం యొక్క శ్రేయస్సు మరియు సురక్షితత్వానికి దోహదపడే కార్యక్రమాలను కొనసాగిస్తోంది. ఈ లక్ష్యంతో, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రయాణికులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేసింది, ఇది రోడ్ సేఫ్టీ మరియు అందరికీ రక్షణ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నుండి లీడర్షిప్ టీం, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా,సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ యొక్క సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లీడ్ నాన్-లైఫ్ ఇన్సూరర్, రాయల్ సుందరం, తెలంగాణలో పనిచేస్తున్న ఇతర లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులతో పాటు ఎల్ఐ సి ఆఫ్ ఇండియా యొక్క ప్రతినిధులు కూడా హాజరయ్యారు, ఇది కుటుంబాలను సురక్షితంగా ఉంచడంలో ఇన్సూరెన్స్ పరిశ్రమ యొక్క సామూహిక నిబద్ధతను హైలైట్ చేసింది. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఇంతకు ముందు కూడా ఇలాంటి రోడ్ సేఫ్టీ కార్యక్రమాలను నిర్వహించింది, ఇది దాని కోర్ ప్రయోజనాన్ని ప్రతిబింబిస్తుంది.భారతీయ సమాజంలోని ప్రతి కుటుంబాన్ని, ప్రత్యేకించి ఒక వర్షదాతను కోల్పోయిన ఆర్థిక ప్రభావాలకు ఎక్కువగా గురవుతున్న వర్గాలను, లైఫ్ ఇన్సూరెన్స్ యొక్క సేఫ్టీ నెట్లోకి తీసుకురావడం. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ యొక్క మేనేజింగ్ డైరెక్టర్ సీఈవో, మిస్టర్ కాస్పరస్ జె.హెచ్. క్రోమౌట్ అన్నారు.జీవితాలను, కుటుంబాలను రక్షించడంలో రోడ్ సేఫ్టీ, ఫైనాన్షియల్ ప్రొటెక్షన్ ఒకే నాణె యొక్క రెండు ముఖాలు.ఈ ప్రయత్నం ద్వారా, మేము పౌరులకు గుర్తుచేస్తున్నాము హెల్మెట్ రోడ్ మీద జీవితాలను రక్షించగలిగినట్లే, లైఫ్ ఇన్సూరెన్స్ కుటుంబాలకు ఒక ఫైనాన్షియల్ హెల్మెట్ లాగా పనిచేస్తుంది. రెగ్యులేటరీ బాడీలు,సహ ఇన్సూరర్లతో కలిసి మన దేశాన్ని సురక్షితంగా ఆర్థికంగా సుస్థిరంగా మార్చడంలో మాకు గర్వంగా ఉంది.



## భూగర్భ జలాల పెంపుకై నీటి నిల్వ గుంతలు

**- ఇన్చార్జి ఎంపీడీఓ శైలజ - ఉపాధి హామీ పథకంతో నీటి నిల్వ గుంతల పనులు**
**- ఫాంపాండ్ పనులు, నర్సరీ పరిశీలన**



**యాచారం, మే 16 (ప్రజాజ్యోతి):** మండలంలోని అన్ని గ్రామాల్లో నీటి నిల్వ గుంతల పనుల్ని వేగవంతం చేయాలని ఇన్చార్జి ఎంపీడీవో శైలజ అన్నారు. శుక్రవారం స్థానిక యాచారంలోని ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి హామీ కూలీలచే కొనసాగుతున్న నీటి నిలువ గుంతల (ఫాంపాండ్) పనుల్ని ఇన్చార్జి ఎంపీడీవో సంబంధిత అధికారులతో పరిశీలించారు. ఏటవాలుగా ఉన్న ఎత్తైన ప్రాంతాల్లో నుంచి దిగువ ప్రాంతాల్లో ఉన్న ఫాంపాండ్ లలో వర్షాకాలంలో వర్షం నీరు వచ్చి చేరడంతో పరిసర ప్రాంతాల్లోని బోరు బావుల్లో భూగర్భ జలాల నీటిమట్టం పెరిగే అవకాశం ఉంటుందని శైలజ అన్నారు. నీటి నిల్వ గుంతలతో మూగజీవాలు దప్పికను తీర్చుకునేందుకు మెరుగైన అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇప్పటికే దాదాపు 100కు పైగా నీటి నిలువ గుంతల పనులు పూర్తయినట్లు పేర్కొన్నారు. కొలతల ప్రకారం పనులు నిర్వహించడంతోపాటు పనుల వివరాలు రికార్డుల్లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని అధికారులకు సూచించారు. అనంతరం నర్సరీని పరిశీలించి ఎండాకాలంలో ఏ ఒక్క మొక్క ఎండిపోవడానికి వీలు లేదని ప్రతి మొక్కకు క్రమం తప్పకుండా నీళ్ల అందించి సంరక్షించాలని క్షేత్ర సహాయకులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఇంజనీరు శివ శంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు ఉన్నారు.

## మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

**- జన శిక్షణ సంస్థాన్ జిల్లా ఫీల్డ్ కో ఆర్డినేటర్ అంజలీదేవి**
**- మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయిడరీల్లో శిక్షణ**
**- శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేత**



**యాచారం, మే 16 (ప్రజాజ్యోతి):** స్వయం ఉపాధి రంగాల్లో మహిళలు మరింత ఆర్థికంగా రాణించాలని జన శిక్షణ సంస్థాన్ జిల్లా ఫీల్డ్ కో ఆర్డినేటర్ అంజలీదేవి అన్నారు. మాల్ గ్రామపంచాయతీలో జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో 80 మంది మహిళలకు గత మూడు నెలలుగా టైలరింగ్, ఎంబ్రాయిడరీ పనుల్లో నైపుణ్యాలతో కూడిన శిక్షణను ఇచ్చారు. శిక్షణ కాలం పూర్తవ్వడంతో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో శిక్షణ పొందిన 80 మంది మహిళలకు టైలరింగ్ ఎంబ్రాయిడరీ సర్టిఫికెట్లను అందజేశారు. నేడు మార్కెట్లో టైలరింగ్, ఎంబ్రాయిడరీ పనులకు చాలా డిమాండ్ ఉందని డిమాండ్ కు అనుగుణంగా మహిళలంతా శిక్షణ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూనే ఉపాధి అవకాశాలను పొందుతూ తద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని అంజలి దేవి పేర్కొన్నారు. కార్యక్రమంలో సిహెచ్ జ్యోతి, మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, మాజీ వార్డ్ సభ్యులు దేరంగుల ఈశ్వర్, మహిళలు పాల్గొన్నారు.

## పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు - వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, మే 16 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పేదల ప్రయోజనం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ నివాసి అనారోగ్యం కారణంగా చికిత్స నిమిత్తం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి, శుక్రవారం వారికి మంజూరు అయిన ఎల్.ఓ.సీ రూ. 1,50,000/- లెటర్ ను నియోజకవర్గ నాయకులతో కలిసి బాధితుడుకి అందచేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది నిలుస్తుందని వివిధ వ్యాధులతో బాధపడుతున్న పేదలకు వైద్య సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయంఅందిస్తోందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు నాయకత్వంలో పేదల ప్రయోజనం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు సయ్యన్న,బిసి నాయకులు, చందర్ యాదవ్, మల్లేష్,రెహ్మాన్,సుధాకర్,యాదయ్య,కోటేశ్వర రావు,లక్ష్మణ్,రామ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత తోనే డెంగ్యూను అరికట్టవచ్చు

**: రాగం నాగేందర్ యాదవ్**




**శేరిలింగంపల్లి, మే 16 (ప్రజాజ్యోతి):** డెంగ్యూ ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ర్యాలీని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడే తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు.డెంగ్యూ నివారణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఇంట్లో,పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు.డెంగ్యూపై ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించాలని,ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించడం తప్పనిసరి అన్నారు.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగ్యూ కిట్లు అందుబాటులో ఉంచామని ఎలిజా పరీక్ష ద్వారా డెంగ్యూని పూర్తిగా నిర్ధారించేందుకు సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏంటమోలజీ ఎస్సీ వెంకటమనికరణ్,ఎఈ తనూజ, సీనియర్ నాయకులు పురం విష్ణువర్ధన్ రెడ్డి,రవి,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,ఏంటమోలజీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ ఇంటర్నేషనల్ డెంగ్యూ డే అవగాహన కార్యక్రమం

**- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో వరల్డ్ ఇంటర్నేషనల్ డెంగ్యూ డే సందర్భంగా ఆరోగ్య శాఖ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వద్ద నుండి అవగాహన ర్యాలీతో పాటు డెంగ్యూ నివారణకు చంద్రపురి కాలనీ కమిటీ హాల్ లో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మరయు ఎంటమాలజీ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మనం పాటించి మంచి పద్ధతులు పాటించడం ద్వారానే డెంగ్యూ దోమల ఉత్పత్తిని నియంత్రించవచ్చు అని సూచించారు. ప్రజలందరూ ప్రతి శనివారం 'డ్రై డే'గా పాటించి, కూలర్లలో, ప్లాస్టిక్ బాటిల్స్ పాత డబ్బాల్లో నిల్వ నీటిని తొలగించాలి. పారిశుద్ధ్యంపై అవగాహన పెంచుకుంటేనే మనం డెంగ్యూ వంటి వ్యాధులను నియంత్రించగలం అని తెలిపారు. వివిధ కాలనీ వాసులు ప్రత్యక్ష చర్చల ద్వారా డెంగ్యూ నివారణపై అవగాహన కల్పించారు. డెంగ్యూ అనేది ఒక తీవ్రమైన వైరల్ వ్యాధి. ఇది ప్రధానంగా ఏడిస్ ఈజిప్టీ' అనే దోమ ద్వారా వ్యాపిస్తుంది. ఈ దోమలు ఎక్కువగా మన ఇళ్లలో నిల్వ నీటి ప్రాంతాల్లో వృద్ధి చెందుతాయి. అందుకే మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అవగాహన కోసం మాత్రమే తెలిపారు. మన నగరాన్ని డెంగ్యూ రహితంగా మార్చడం మనందరి బాధ్యత. జిహెచ్ఎంసి తరఫున నుండి ప్రతిరోజు వివిధ కాలనీలో మేము మబ్బు ప్రదేశాల్లో వివిధ పద్ధతుల ద్వారా స్ప్రేలు చేస్తున్నాం. కానీ ప్రజల సహకారం లేకుండా దీన్ని పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదు కాబట్టి, ప్రతి ఒక్కరూ పద్ధతులు పాటించాలి, వారి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అని అందువలన దోమల నివారణతో పాటు డెంగ్యూ వ్యాధిని అరికట్టగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎంటమాలజీ అధికారులు మాధవ్ రెడ్డి,రవీంద్రనాథ్ రెడ్డి, ఎంటమాలజీ సిబ్బంది మరయు చంద్రపురి కాలనీ, సూర్యోదయం నగర్ కాలనీ,సరస్వతి నగర్ కాలనీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, సోమిరెడ్డి,వేమారెడ్డి మరయు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా, జైలు శిక్ష తప్పదు

### మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 05 రోజులు జైలు శిక్ష

జగిత్యాల, మే16,ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచనల మేరకు ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ తమ సిబ్బందితో కలిసి న్యూ బస్టాండ్ చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో దేవాండ్ల శ్రీధర్ , తండ్రి: పుల్ల రావు , 27%ఎతీం% , భీమవరం, ఆంధ్ర ప్రదేశ్ అను వ్యక్తి 482 %ఎస్త్ర/100ఎశ్రీ% ఆల్కహాల్ స్థాయి ద్వారా పట్టుబడగా , అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి. కరుణాకర్ ముందు హాజరుపరుచగ అతనికి 05 రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది.

ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుంది, కావున దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని సూచించారు.

## ఘనంగా సరస్వతి మాత మూల నక్షత్రం పూజలు

### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

### భక్తుల చే సరస్వతి హెూమం

జగిత్యాల, మే16, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణం సమీపంలో లోని నూకపెల్లి అర్బన్ కాలనిలో కోలువై ఉన్న చదువుల తల్లి సరస్వతి దేవి ఆలయంలో ప్రతినెల



విశేషంగా జరిగే మూల నక్షత్రం పూజలు,హెూమంను ఘనంగా నిర్వహించారు మూల నక్షత్రం సందర్భంగా ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు చేసి తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు తదుపరి ఉదయం 10 గం లకు సరస్వతీ హెూమంను ఘనంగా వేద పండితుల చే నిర్వహించారు హెూమం అనంతరం విచ్చేసినటు వంటి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న మహమ్మద్ లాలాభాయ్

ఎల్లారెడ్డిపేట ప్రజాజ్యోతి మే 16

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ముద్ర కోల శంకర్-నాగమణి దంపతుల రెండవ కూతురు ముద్రకోల అంజలి గత బుధవారం రోజున అనారోగ్య కారణంగా ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన విషయాన్ని



తెలుసుకున్న ఎన్ఆర్ఐ,జీడబ్ల్యూఎసి మండలాధ్యక్షుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ లాలాబాయ్ శంకర్ కుటుంబ దయానీయస్థితిని గుర్తించి తన వంతు ఆర్థిక సహాయంగా ఐదువేల రూపాయలను రిపోర్టర్ పందిర్లరవికాంత్ గౌడ్ ద్వారా వారి కుటుంబానికి అందించి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా లాలాభాయ్ మాట్లాడుతూ శంకర్ కుటుంబానికి మానవతామూర్తులు అండగా ఉండాలని కోరారు.. అండగా నిలిచిన లాలాబాయ్ కి శంకర్ కుటుంబ సభ్యులు పూసల సంఘం నాయకులు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెళ్ళికొడుకు జంప్... ఆగిన పెళ్లి

### - ఠాణా మెట్లెక్కిన వధువు బంధువులు

హుజురాబాద్, మే16 ( ప్రజాజ్యోతి ) :

పెళ్ళి ఏర్పాట్లు పూర్తయ్యాయి... మరి కొన్ని గంటల్లో వివాహం... చుట్టూ బంధు మిత్రుల కోలాహలం... అంతా బానే జరుగుతుందనే సమయంలో ఊహించని ట్విస్ట్... సకుటుంబ సపరివార సమేతంగా మంగళ వాయిద్యాల నడుమ పెళ్లి జరుగుతుంది అనుకునే సమయంలో పెళ్లి కొడుకు జంప్ అయ్యాడన్న వార్త ఒక్కసారి అందరినీ షాక్ కు గురి చేసింది. వివరాల్లోకి వెళితే... హుజురాబాద్ మండలం రంగాపూర్ చెందిన కుంట శ్రీనివాస్ రెడ్డి చిన్న కుమారుడు మధుకర్ రెడ్డికి కాట్రపల్లికి చెందిన ఓ యువతితో పెళ్లి నిశ్చయమైంది. వీరికి నిశ్చితార్థం కూడా జరిగింది. వివాహ సమయం లో ఇరవై గుంటల భూమి ఇచ్చేందుకు ఒప్పుకొని, పది లక్షల విలువచేసే బంగారం, ఆరు లక్షల నగదు కట్నం కింద ముట్టజెప్పారు... అయితే పెళ్లి శుక్రవారం ఉండగా గురువారం పెళ్ళి కొడుకు వేరే అమ్మాయిని వివాహం చేసుకొని చేసుకున్న పెళ్లి ఫొటోలు వీడియో లు పెళ్లి కూతురు తరపు వాళ్ళకు పంపాడు. దీంతో పెళ్లికూతురు కి అన్యాయం జరిగిందని గుర్తించిన పెళ్లికూతురు వైపు బంధువులు న్యాయం కోసం పోరాటం చేస్తున్నారు.. పెళ్ళికొడుకు ఇంటికి వెళ్లి చూడగా పెళ్లికొడుకు తల్లిదండ్రులు ఇంటికి తాళం వేసుకొని పరారీలో ఉన్నారు. దీంతో పెళ్లికూతురు తల్లిదండ్రులు, బంధువులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# భూభారతి సదస్సుల్లో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- ప్రజలు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, మే 16, (ప్రజాజ్యోతి):

భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం అమల్లో భాగంగా పైలెట్ మండలం సైదాపూర్ లోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన అర్జీలను వెనువెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.

శుక్రవారం వి. సైదాపూర్ మండలంలోని సైదాపూర్ గ్రామపంచాయతీలో, వెన్నపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పరిష్కారానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైదాపూర్ మండలాన్ని పైలట్




ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో, భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తులు స్వీకరించి నూతన చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ రెవెన్యూ బృందాలను ఆదేశించారు. భూ భారతి పైలెట్ ప్రాతిపదికన గ్రామాలలో నిర్వహించిన రైతు సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా భూ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతిలోని నిబంధనలపై అధికారులు పరిపూర్ణమైన అవగాహనను కలిగి ఉన్నప్పుడే, తప్పిదాలకు తావులేకుండా ఉంటుందని తెలిపారు. పూర్తి అవగాహనతో దరఖాస్తుల పరిశీలన, విచారణ, పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సదస్సులో తహసిల్దార్లు కనుకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వం మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలి

### ప్రజా సంఘాలు, సింగరేణి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఖనిలో శాంతి ర్యాలీ

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి),, మే 15 :

కేంద్రప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతిచర్చలు జరపాలని, ఛత్తీస్గఢ్ అటవీ ప్రాంతంలో అమలు చేస్తున్న కగార్ ఆపరేషన్ ను






నిలిపివేయాలని కోరుతూ ప్రజాసంఘాలు, సింగరేణి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గోదావరిఖనిలో ప్లకార్డులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ గోదావరిఖని చౌరస్తా నుంచి రీగల్ షూ మార్ట్ సెంటర్, లక్ష్మీనగర్ కూడళ్ల మీదుగా చౌరస్తా వరకు సాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం 2021 జనవరి 1 నుంచి ప్రారంభించిన ఆపరేషన్ కగార్తో ఇప్పటి వరకు 510మంది ఆదివాసీలు, మావోయిస్టులు ఎన్ కౌంటర్లు, దాడులలో హత్యకు గురయ్యారన్నారు. కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు జరపాలనే డిమాండ్ మేరకు శాంతి చర్చలకు సిద్ధమని, ఆరు నెలల వరకు కాల్పుల విరమణ పాటిస్తున్నామని మావోయిస్టులు ప్రకటించారన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ కూడా శాంతి చర్చలు జరగాలని కేంద్రానికి లేఖలు రాస్తామన్నారు. వామపక్షాలు కొన్ని నెలలుగా శాంతి చర్చలు జరగాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించలేదని, దేశవ్యాప్తంగా శాంతి చర్చలకు వస్తున్న ప్రజల ప్రజాస్వామిక డిమాండ్ మేరకు తక్షణమే కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు జరపాలన్నారు. ఆదివాసీల పోరాట సంఘ ఐక్యవేదిక నాయకులు ముడిమడుగుల మల్లయ్య, తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, సమతా సైనిక్ దళ్ నాయకులు దుర్గం నగేష్, సురేష్, గూడూరు లవన్ కుమార్,మహమ్మదీన్, రహీం, ఉప్పులేటి పర్వతాలు, రత్నకుమార్, వేల్పుల కుమారస్వామి, ఎస్ సమ్మక్క, ఎస్కే పైముదా, లలిత, , యాదయ్య, పాల్గొన్నారు.

## సైదాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించిన జిల్లా కలెక్టర్

కరీంనగర్ బ్యూరో, మే 16, (ప్రజాజ్యోతి)

సైదాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరమ్మతు పనులను పరిశీలించారు. మరమ్మతులు పూర్తయిన తర్వాత పెయింటింగ్ వేయించాలని అన్నాను. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటాలని, పచ్చదనం కనిపించేలా తీర్చిదిద్దాలని సూచించారు.అనంతరం ఇక్కడి ఓపి రికార్డును తనిఖీ చేశారు. ఈ



సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల ఆధార్, ఫోన్ నెంబర్ సేకరించి ఆయుష్మాన్ భారత్ లో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని అన్నారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మాత్రలు నిరంతరం అందుబాటులో ఉంచాలని అన్నారు. మహిళలకు మల్టీ విటమిన్ టాబ్లెట్లు, క్యాల్షియం ఐరన్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షల బోర్డును కేంద్రంలో ప్రదర్శించాలని సూచించారు. కలెక్టర్ వెంట మెడికల్ ఆఫీసర్ కృష్ణారావు ఉన్నారు.

## చౌడాలమ్మ కళ్యాణ మహెూత్సవం

కోనరావుపేట: మే.16(ప్రజా జ్యోతి)

నిమ్మపెల్లి గొల్లపల్లె గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో చౌడాలమ్మ కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఇట్టి కళ్యాణ మహెూత్సవానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా



నిర్వహించిన ప్రత్యేక పూజలో ఆయన పాల్గొన్నారు అతని వెంట కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ ప్రభాకర్ డైరెక్టర్లు నాగరాజు అజీమ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా నాయకులు మానుక సత్యం నాగండ్ల భూమేష్ దర్ల తిరుపతి మహేష్ దేవయ్య తదితరులు పాల్గొన్నారు

## జాబ్ మేళా పై సింగరేణి ఆర్జీ1 జిఎం సమీక్ష

గోదావరిఖని , మే 16 (ప్రజా జ్యోతి)

గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సింగరేణి ఆదివారం నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా పై ఆర్జీ1 జిఎం లలిత్



కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు.శుక్రవారం ఆర్జీవన్ జిఎం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఆర్జీవన్ అధికారులు హాజరై జాబ్ మేళా పై చర్చించారు.జాబ్ మేళాకు సంబందించిన పనులు,చేపట్టాల్సిన ప్రణాళికల పై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ గోదావరిఖని పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సింగరేణి సి అండ్ ఎండి బలరాం సూచనల మేరకు పెద్ద ఎత్తున నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.జాబ్ మేళా కు సంబందించి హైదరాబాద్ కు చెందిన 80 నుంచి 100 ప్రైవేటు కంపెనీలు హాజరవుతాయని తెలిపారు.ఈ కంపెనీలలో వివిధ రకాల ఉద్యోగ అవకాశాలకు సంబందించి కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని,ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల వసతులు,ఏర్పాట్లను పకడ్బందిగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఎక్కడ కూడా ఇబ్బందులు కలుగకుండా సజావుగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిఎం క్వాలిటి భైద్య,యస్ఓటు జిఎం గోపాల్ సింగ్,డిజియం పర్సనల్ కిరణ్ బాబు,అధికారులు దాసరి వెంకటేశ్వర్ రావు,చిలక శ్రీనివాస్,ఆంజనేయులు,కర్ణ,ఆంజనేయ ప్రసాద్,జితేందర్ సింగ్,వరప్రసాద్,రవీందర్ రెడ్డి,డెనిల్ కుమార్,వీరారెడ్డి,శ్రావణ్ కుమార్,హనుమంత రావు,అశోక్ రావు,శ్రీహర్ష పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు మారండి మంచిగా బతకండి

### మారకపోతే పీడీ యాక్ట్ అమలు చేస్తాం

### రౌడీ షీటర్లకు సీఐ నిరంజన్ రెడ్డి వార్నింగ్

కరీంనగర్ క్రైం,మే 16 ,ప్రజాజ్యోతి:

తీరౌడీ షీటర్లు మారి మంచిగా బతకాలని తమ ప్రవర్తన మార్చుకోకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ






యాక్టు నమోదు చేస్తామని కరీంనగర్ రూరల్ సీఐ ఎ.నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. శనివారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు.రౌడీషీటర్ల నేర చరిత్ర, వారిపై ఉన్న కేసులు,ప్రస్తుత జీవన విధానంపై అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ క్షణికావేశాలకు లోనై అనాలోచిత విధానంతో గతంలో వివిధ రకాల నేరాలకు పాల్పడిన హిస్టరీ షీటర్లు సత్ప్రవర్తనతో మెదిలినట్లయితే వారి పేర్లను పోలీసు రికార్డుల నుండి తొలగిస్తామన్నారు.రౌడీషీటర్లు ఇప్పటికైనా పద్ధతులు మార్చుకుని తమపై ఆధారపడిన కుటుంబాలను పోషించేందుకు జీవనోపాధి కోసం మార్గాలను అన్వేషించాలని తెలిపారు.నేరస్తులు సత్ప్రవర్తన చెందకపోయినట్లయితే వారితో స్నేహం చేసేందుకు ఎవరు కూడా ముందుకు రాకపోవడమే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు వారిని అసహ్యించుకుంటూ బహిష్కృతులను చేస్తారని పేర్కొన్నారు. గతంలో నేరాలకు పాల్పడి గత ఐదు సంవత్సరాల నుండి ఏలాంటి నేరాల్లో భాగస్వాములు కాకుండా ఉ ండటమే కాకుండా అనారోగ్యం,సత్ప్రవర్తనతో ఉన్న వారి పేర్లను పోలీసు రికార్డుల నుండి తొలగించేందుకు పరిశీలిస్తున్నామని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరచరితులు మారాలని సూచించారు.పాత నేరస్తులు మారక పోయినట్లయితే వారి ప్రభావం వారి పిల్లలపై పడుతుందనే విషయాన్ని గుర్తించాలని సూచించారు,హిస్టరీ సీటర్లు మారకపోయినట్లేయితే తమ పిల్లలతో స్నేహం చేసేందుకు తోటి పిల్లలు ముందుకు రాకపోవడమే కాకుండా వివాహాది శుభకార్యాలకు కూడా ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. రౌడీ షీటర్ల పై నిరంతరం నిఘా కొనసాగుతోందని అన్నారు.శాంతి భద్రతల పరిరక్షణ కోసం రేయింబవళ్ళు శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని, ప్రజలు ఇదేవిధంగా తమ వంతు సహకారాన్ని కొనసాగిస్తూ పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మారెడ్డి,టౌన్ సిబ్బంది,25 మంది హిస్టరీ షీటర్లు పాల్గొన్నారు,

## రామగుండం సిపి ని కలిసిన ఎమ్మెల్యే

గోదావరిఖని , మే 16 (ప్రజా జ్యోతి)

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ను రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ కలిశారు.నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ను శక్రవారం కమిషనరేట్ లో



మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతపెల్లి ఎల్లయ్య,మహంకాళి స్వామి,బాలరాజ్ కుమార్,ముస్తఫా ఉన్నారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధితురాలికి నాలుగు వేల ఆర్థిక సహాయం

### డాక్టర్ జనగామ రవి

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 15

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన సురేష్ అనే నిరుపేద



కూతురు అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందు తుంది విషయం తెలుసుకున్న డాక్టర్ జనగామ రవి చికిత్స ఖర్చులకోసం 4000 రూపాయలు శు క్రవారం రోజున బాధితురాలు తండ్రి సురేష్ కు అందజే సి మానవత్వాన్ని చాటుకున్నాడు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు

## ఖమ్మం ఎగ్జిబిషన్‌లో కాశ్మీర్ అందాలు జలకన్యల వ్యాసాలు

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

స్థానిక ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ లో ఆధ్యాత్మిక పరికరాలతో ప్రతిరోజు ప్రజాదారణ పొందుతుంది.అవుతుంది. ఇప్పుడు ఖమ్మం ఎగ్జిబిషన్లో ఉన్న ప్రత్యేకత ఏమిటంటే కాశ్మీ ర్ అందాలు,జలా కన్యల విన్యాలు, ఇవి కాకుండా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన స్ట్రాల్స్ చాలా సుందరంగా ఉన్నవి. పిల్లలకు పెద్దలకు అందరికీ ఉపయోగపడేలా అన్నిస్రాలు ఉన్నవి. ముఖ్యంగా ఖమ్మం ఎగ్జిబిషన్ ప్రత్యేకత జలకన్యల






విన్యాసాలు , కాశ్మీర్ అందాలు ఒక ఆకర్షణీయంగా నిలిచింది. ఇవి చూసిన ప్రతి ఒక్కరి మన్నులని పొందుతున్నారు. సందర్శనానికి వచ్చిన ప్రతి ఒక్కరూ కాశ్మీర్ అందాలు జలకన్యల విన్యాసాలు చూసి ఎంతో సంతోషం, ఆనందంతో ఉ ప్పొంగిపోయి. మేము పెట్టిన ప్రతి రూపాయికి అర్థం ఉందని సంతోషంతో ఇంటికి వెళుతున్నారు.

## వనమహోత్సవం 2025-26 నాలుగు లక్షల మొక్కల నాటింపు లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక వనమహోత్సవం 2025-26 లో భాగంగా ప్రకృతిని పరిరక్షించడమే లక్ష్యంగా నాలుగు లక్షల మొక్కలను నాటే లక్ష్యాన్ని సాధించేందుకు ముందస్తు



చర్యలలో భాగంగా. కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడానికి హార్టికల్చర్ ఆఫీసర్ గార్డెన్ విభాగంలోని సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. హార్టికల్చర్ ఆఫీసర్,గార్డెన్ విభాగానికి సంబంధించిన సూపర్వైజర్లతో మాట్లాడుతూ. ప్రత్యేకించి, మొక్కలు నాటడానికి అనువైన ప్రదేశాలు ఎక్కడ ఉన్నాయి అలాగే, బల్క్ ప్లాంటేషన్ గుంపులుగా మొక్కల నాటింపు చేయగలిగే ప్రాంతాలు ఎక్కడ వున్నాయి. అనే అంశాలపై చర్చించారు.మొక్కలు ఎక్కడైతే లేవు ఆ ప్రదేశాలు అంతే ఇంత ముందు వేసిన మొక్కలు చనిపోయిన ప్రదేశాలు గుర్తించి అక్కడ నాటడం మొక్కల కోసం తీసుకోవాల్సిన సంరక్షణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, అత్యంత అనువైన ప్రదేశాల ఎంపికకు ప్రాధాన్యం ఇస్తూ , ప్రతి డివిజన్ స్థాయిలో మొక్కల నాటింపును విజయవంతంగా నిర్వహించేందుకు రెడీగా ఉండాలని సూపర్వైజర్లకు సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ సమతుల్యతను మెరుగుపరచడంతో పాటు, నగరాల హరితవనాల విస్తరణకు కూడా ఉపకారం చేకూరుతుంది. అని అన్నారు.

## భద్రత నియమాలు పాటించాలి

### విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రీనివాస చారి

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:

స్థానిక విద్యుత్ శాఖలో భద్రత వార్షికోత్సవాలు జరిగాయని దీని ద్వారా అనేకమందికి విద్యుత్ పట్ల సిబ్బందికి, ప్రజలకు, రైతులకు, సమావేశాలు నిర్వహించి భద్రత నియమాలు వివరించడం జరిగిందని ఆయన తెలియజేశారు.నిన్న బోధనలో



ప్రమాదవశాత్తు మరణించిన మహేందర్ కు నివాళులు అర్పించారు. సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు నివాళులు అర్పించి సంతాప సమావేశం జరిగినదని తెలియజేశారు.విద్యుత్ శాఖలో జీరో ప్రమాదాలకు ప్రతి ఒక్క అధికారి ,ఉద్యోగి స్టాఫ్ ప్రజలని చైతన్యవంతం చేయాలని ,తప్పనిసరిగా హెల్మెట్, లైన్ క్లియర్, ఎర్త్ చేసుకోవడం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం తదితర నియమాలను విధిగా పాటించాలని తెలియపరిచరు. విద్యుత్ మాత్రమే కాకుండా డ్రైవింగ్, గ్యాస్, పరిశ్రమలలోను,ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ డివిజనల్ ఇంజనీర్.టి. వెంకటేశ్వర్లు, సివిల్ ఇంజనీర్. జి. వెంకటేశ్వర్లు, రెవిన్యూ అకౌంట్స్ ఆఫీసర్ .కే శ్రీధర్, పలువురు ఇంజనీర్లు అకౌంట్స్ ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ టి విద్యుత్ వినియోగదారుల సదస్సు

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:



స్థానిక విద్యుత్ -నార్త్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అఫ్ తెలంగాణ లిమిటెడ్, ఖమ్మం సర్కిల్ పరిధిలో హెచ్ టి విద్యుత్ వినియోగదారుల నెలవారి సదస్సు నేడు ఉదయం 11.00 నుండి 13.00 గంటల వరకు ఖమ్మం సర్కిల్ ఆఫీస్ మామిళ్ళగూడెం, సాయిబాబా గుడి దగ్గర జరుగును. ఈ సమావేశం లో సూపరింటెండింగ్ ఇంజనీర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, డివిజనల్ ఇంజనీర్స్ మరియు అకౌంట్స్ స్టాఫ్ హాజరై సంబంధిత వినియోగదారుల సమస్యలను పరిష్కరిస్తారు. కావున జిల్లా హెచ్ టి విద్యుత్ వినియోగదారులు ఈ సదావకాశము వినియోగించుకోగలరు.

## పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా ,రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు

### పశువుల రవాణా విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలుః: పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని జిల్లా, రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.శుక్రవారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. 24%ఇ%7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా జిల్లా, రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో పనిచేస్తాయని, పశువులను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు.ప్రధానంగా బక్రీద్



పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు,దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు.పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా మతపెద్దలతో శాంతి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు.పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తారని అన్నారు.

## పందిళ్ళపల్లి మత్స్య సహకార సొసైటీ అక్రమాలను అరికట్టాలి

### సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీని రద్దు చేయాలి

### కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న మత్స్య శాఖ ఏడి

### విలేకరుల సమావేశంలో బాధితులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి (పెద్దచెరువు) మత్స్య సహకార సొసైటీలో గత 12 ఏండ్లుగా జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, వారసత్వ సభ్యత్వం పేరుతో వసూళ్లకు పాల్పడిన సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీని రద్దు చేయాలని బాధితులు సింగారపు వీరమల్లు, సింగారపు వీరభద్రం, లింగం సైదులు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... పందిళ్ళపల్లి (పెద్దచెరువు) మత్స్య సహకార సొసైటీలో సుమారు 149 మంది సభ్యులు ఉన్నారన్నారు. సొసైటీ అధ్యక్ష కార్యదర్శులుగా లింగబోయిన వెంకటేశ్వర్లు(బుజ్జి), షేక్ సైజాని, 9 మంది సభ్యులు ఉన్నారన్నారు. సొసైటీ 149 మంది సభ్యులలో సుమారు 48 మంది తండ్రులు చనిపోతే వారసత్వంగా వారి కొడుకులకు సభ్యత్వం పేరుతో రూ. 6వేల నుండి ఎక్కువ మొత్తంలో వసూలు చేసి సభ్యత్వం ఇవ్వకుండా మత్స్య శాఖ ఏడికి ఇతరులకు ఇచ్చామని 12 ఏళ్లుగా కాలయాపన చేస్తూ మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై మత్స్య శాఖ ఏడికి మూడుసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. గ్రీవెన్స్ లో కలెక్టర్కు ఫిర్యాదు చేశామని, కలెక్టర్ ఆదేశాలు కూడా మత్స్యశాఖ ఏడి బేఖాతర్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారసత్వ సభ్యత్వం పేరుతో నాలుగైదు లక్షలు, అదేవిధంగా కొత్త సభ్యుల పేరుతో 50 మంది దగ్గర రూ.50 వేల రూపాయలను పందిళ్ళపల్లి మత్స్య శాఖ సహకార సొసైటీ, మత్స్యశాఖ ఏడి సహకారంతోనే ఈ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో అక్రమాలకు




పాల్పడిన ఏడి సస్పెండ్ అయిన అధికారులకు బుద్ధి రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితులు వేడుకున్నారు.

## డిఐసిఎస్‌సి ప్రాజెక్ట్ ఖమ్మం జిల్లా పాయిలట్‌గా ఎంపిక

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక దేశవ్యాప్తంగా 10 జిల్లాల్లో ప్రారంభమైన డి ఐ సి ఎస్ సి ప్రాజెక్టలో ఖమ్మం జిల్లాను ముఖ్యంగా (పాయిలట్‌గా) ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 137 మంది ఎస్ హెచ్ జి (స్వయం సహాయక



సంఘాల) మహిళలు ఎంపికయ్యారు. ఎస్ ఇ ఆర్ పి, సి ఎస్ సి కలిసి, ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ మహిళలకు మోడల్ సి ఎస్ సి కేంద్రాలు స్థాపించేందుకు అవకాశం కల్పిస్తున్నారు. ఈ కేంద్రాలు రాజీవ్ యువ వికాసం మరియు డి ఐ సి ఎస్ సి ద్వారా మంజూరవుతాయి.ఈ కార్యక్రమంలో 70 మంది మహిళలు ఆర్ ఎస్ ఇ టి ఐ సంస్థలో వ్యాపార శిక్షణ పొందారు.పీడీ డి ఆర్ డి ఓ సన్యాసయ్య ప్రాజెక్ట్ నుంచి వచ్చిన సభ్యులు మహిళలతో మాట్లాడి, అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు ఐ డి ఓ సి కార్యాలయాన్ని సందర్శించి, డి ఆర్ డి ఓ కి కృతజ్ఞతలు తెలిపారు మరియు శిక్షణలో పాల్గొన్న మహిళలకు అభినందనలు చెప్పారు. ప్రభుత్వం తీసుకుంటున్న మంచి కార్యక్రమాలకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఐ సి ఎస్ సి రాష్ట్ర ఇంచార్జి హరికృష్ణ కుమార్, సి ఎస్ సి జిల్లా కోఆర్డినేటర్ ఫయాజ్, జిల్లా మేనేజర్ సురేష్, ఆర్ఎస్ఇటిఐ సిబ్బంది, ఎస్ హెచ్ జి మహిళలు పాల్గొన్నారు.

## రైతుల ముంగిట్లోకి శాస్త్రవేత్తలు

### పంటలసాగులో మెలకువలు, జాగ్రత్తలపై అవగాహన

టేకులపల్లి, మే16, ప్రజాజ్యోతి :

వానాకాలం సాగు రైతులను సన్నద్ధం చేసేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు రైతుల ముంగిట్లోకి



శాస్త్రవేత్తలు అను కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా జూన్ 13వ తేదీ వరకు ఎంపిక చేసుకున్న గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయంలో, ప్రభుత్వ పాఠశాలలో, రైతు వేదికలలో రైతులకు అవగాహన కల్పిస్తారు.

అందులో భాగంగా శుక్రవారం బేతంపూడి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రైతులకు అవగాహన కలిగించే కార్యక్రమానికి డాక్టర్ ఎస్ నవీన్ కుమార్, డాక్టర్ ఆర్. శ్రీనివాస్ రావు, ఏడిఏ లాల్ చంద్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధిక యూరియా వాడటం వలన చీడపీడలు పెరిగి , పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి. రైతులు తక్కువ యూరియాను వాడి సాగు ఖర్చును తగ్గించుకోవాలి అని వారు తెలిపారు. నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాడానికి అవసరం మేర మాత్రమే రసాయనాలను విని యోగించుకోవాలి అని వారు తెలిపారు. పచ్చిరొట్ట పైర్లు వేసుకొని నేలలో కలయ దున్నుకోవడం వలన భూమిలో కర్బన శాతాన్ని పెంచుకోవచ్చని వారు తెలిపారు. వరిలో ఎక్కువగా నీరు అందించడం కాకుండా ఆరు తడి ద్వారా సాగు చేయడం



వలన సాగునీటిని ఆదాచేసే బావి తరాలకు అందించాలి అని వారు తెలిపారు. వాణిజ్యపంటలైన మిరప, ప్రత్తి, మొక్కజొన్న పంటలను పంట మార్పిడి చేసి కంది, పెసర, మినుము పంటలను సాగు చేయడం వల్ల భూసారం పెరుగుతుందని వారు తెలిపారు. రైతులు పామాయిల్, మునగ పండ్లతోటలు పెంచడం వలన రైతులు అధిక లాభాలు పొందవచ్చు అని వారు తెలిపారు. రైతులు తమ పొలంలో నీటి కుంటను ఏర్పాటు చేసుకోవడం వల్ల వర్షపు నీరు ఇంకేటట్టు చేయడం వలన భూగర్భ జలాలను పెంచుకోవడమే కాక దానిలో కొర్రమేను, చేపపిల్లలు పెంచడం వల్ల రైతులకు అదనపు ఆదాయం పొందవచ్చు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ స్రవంతి, ఎంఏవో అన్నపూర్ణ, ఎంఈఓ లు ఎం ప్రవీణ్,పి. రమేష్, జె. శ్రావణి, జె భాగ్యశ్రీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువును ఆక్రమించారంటు పిర్యాదు..

పెనుబల్లి, మే 16, (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని చౌడారం గ్రామం లో ఉన్న రేగుల కుంట చెరువు అక్రమణకు గురి అవ్వడంతో నీటి



నిల్వ సామర్థ్యం తగ్గి వర్షాకాలం లో చెరువు అలుగు నుండి నీరు వృధాగా పోతుందని శుక్రవారం రైతులు చెరువు లోతట్టున ఉన్న భూమిని కొంతమంది ఆక్రమించారంటు తహసీల్దార్ కు పిర్యాదు చేశారు. చెరువును ఆక్రమించిన వారు ఉపాధి హామీ పనులు జరగకుండా అడ్డుకుంటున్నారని, దాని వల్ల చెరువు కట్ట పక్కనే పనులు చేయడం వల్ల కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని, ఇరిగేషన్ అధికారులు కూడా పట్టించుకోవడం లేదని వెంటనే చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని పెనుబల్లి మండల తహసీల్దార్ రమేష్ కు రైతులు పిర్యాదు చేశారు.

## బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

### హిందువులకు, ముస్లింసులకు గొడవలు పెట్టించే వాటిని పట్టించుకోవద్దు

### గోవధ చేస్తే కఠినమైన చర్యలు తప్పవు - డీఎస్పీ చంద్రబాను

టేకులపల్లి, మే16, ప్రజాజ్యోతి :

బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంతంగా జరుపుకోవాలని ఇల్లందు డీఎస్పీ ఎన్. చంద్రబాను అన్నారు. శుక్రవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముస్లిం, హిందూ మత పెద్దలతో డీఎస్పీ చంద్రబాను కలిసి మాట్లాడారు. బక్రీద్ సందర్భంగా గోవధ చేయవద్దని, ప్రభుత్వం గోవధను నిషేధించిందని తెలిపారు. మతాలను గౌరవించుకుంటూ పండుగలను నిర్వహించుకోవాలని, శాంతియుతంగా ఆనందోత్సాహాలతో జరుపుకొని మత సామరస్యానికి పాటు పడాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో మత ఘర్షణలను ప్రేరేపించే వార్త ఏమైనా వస్తే నమ్మవద్దని కోరారు. ఎవరైనా జంతువుల అక్రమ వధకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పశువుల అక్రమ రవాణా చేస్తే ఊర్లో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు పోలీసులకు 100 నెంబర్ కు దయల్ చేసి సమాచారం ఇవ్వగలరు అని వారు తెలిపారు. చిన్న సంఘటన జరిగినా





పోలీసులకు, దయ ల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ముస్లిం మత పెద్దల సలహాలు, సూచనలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్సై ఏ. రాజేందర్, బోడు ఎస్సై పి శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, ముస్లిం పెద్దలు అఫ్రోజ్ పాషా, ఖాజా, షకీల్, అహ్మద్ పాషా, షఫీ, రఫీ, నయీం, అనీఫ్, జానీ, బిజెపి నాయకులు మండల అధ్యక్షుడు శంభు నాయక్, బోడ పుణ్య నాయక్, బాలాజీ, సురేష్, నాగేందర్, సురేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడిస్ ఈజిప్టై దోమ కాటు పెను ప్రమాదం

ఇల్లందు, మే 16, ప్రజాజ్యోతి :

ఏడిస్ ఈజిప్టై దోమ చిన్నదే కానీ దాని కాటు పెను ప్రమాదమని వైద్యాధికారి డాక్టర్ మురళి కృష్ణ పేర్కొన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నిల్వ ఉన్న మంచినీటిలో వృద్ధి చెంది పెరిగే ఈ ఏడిస్ దోమ డెంగ్యూ వైరస్ ఉన్న వ్యక్తులను కుట్టి ఆరోగ్యవంతులను కుట్టడం ద్వారా ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి త్వరగా వ్యాపిస్తుందని తెలిపారు. తలనొప్పి, అధిక జ్వరం, కండరాలు కీళ్ల నొప్పులు, కంటి వెనకాల నొప్పి, వాంతులు వికారం, నీరసం చర్మంపై దద్దుర్లు లాంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. పై లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ నిర్ధారణ కొరకు చేసే ఎలిసా పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ వ్యాధి నిర్ధారణ జరిగితే వెంటనే ఆలస్యం చేయకుండా చికిత్స తీసుకోవాలని, వ్యాధి తీవ్రత అధికం అయితే శరీరంలో ప్లేట్ లెట్ల సంఖ్య పడిపోయి అంతర్గత రక్తస్రావం జరిగి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడవచ్చని పేర్కొన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా వ్యాధి వచ్చిన తర్వాత బాధపడే కంటే వ్యాధి రాకుండా ఉండడానికి అన్ని రకాల నివారణ చర్యలు ప్రజలు స్వచ్ఛందంగా తీసుకోవాలని కోరారు. దోమ పెరగడానికి అవకాశం ఉన్న ఇంటి లోపల, ఇంటి చుట్టూ ఉన్న నీటి నిల్వలు నిరంతరం తొలగించాలని, ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో ఉన్న మురికి కాల్వల్లో చెత్తా, చెదారం వేయడం ద్వారా నీటి నిల్వలు పెరిగి వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఈ వ్యాధిపై ఇంటిలో ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. పెరిగిన దోమలు కుట్టకుండా ఉండడానికి దోమ తెరలు వాడడం దోమ రసాయనాలను వాడడం కిటికీలకు తలుపులకు దోమ జాలీలను అమర్చుకోవడం, నిండుగా బట్టలు ధరించడం చేయాలని, అలాగే వైద్య సిబ్బందికి సహకరించి వారు ఇచ్చే సూచనలు, సలహాలు పాటించి వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, హెల్త్ ఎడికేటర్ పరింగిని, ఎస్టిఎస్ శంకర్, ఎల్టి రాజేష్, ఏఎన్ యం, ఆశా, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం..

- ముస్తాబైన సీతారామాంజనేయ స్వామి ఆలయం
- మాలాధారణ ధరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు
- మూడు రోజులపాటు ఉత్సవాలు

హాలియా,మే16(ప్రజా జ్యోతి) :
అనుముల మండల పరిధిలోని చల్మారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు విగ్రహ



ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు ప్రారంభమైనాయి.బ్రహ్మశ్రీ కాటేపల్లి రామలింగేశ్వర శర్మ,ఆలయ పూజారి బ్రహ్మశ్రీ కాటేపల్లి రమేష్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.శుక్రవారం విఘ్నేశ్వర పూజ పుణ్యాహ వాచనం,పంచగవ్య ప్రాసన, రక్షాబంధనం,దీక్ష దారుణ, యాగశాల ప్రవేశం,శనివారం యంత్రాలు విగ్రహలకు పంచామృత నివేదన,సుగంధ పూజలు, హెూమాలు,ఆదివారం గర్త న్యాసం, బీజ న్యాసం,ధ్వజస్తంభం,విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా పలువురు భక్తిశ్రద్ధలతో మాలధారణ ధరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## హరీష్ రావు నివాసానికి కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..

మాజీ మంత్రి హరీష్‌రావు నివాసానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. ఈ మధ్య కాలంలో పార్టీలో లుకలుక ఉన్నాయని పుకార్లకు అన్ని వైపుల నుంచి వస్తున్నాయి. మొన్న వరంగల్ సభ కోసం జరిగిన ప్రిపరేషన్‌లో హరీష్‌రావును పక్కన పెట్టారనే చర్చ మాత్రం పార్టీలోనే జరిగింది. నేరుగా ఎవరూ దీనిపై మాట్లాడకపోయినా గుసగుసలు మాత్రం గట్టిగానే వినిపిస్తున్నాయి. మరోవైపు కవిత కూడా తన కార్యక్రమాలు జాగృతి సమితి పేరుతో చేసుకుంటున్నారు. ఇలా ఒక్కొక్కరు ఒక్కో మార్గంలో వెళ్తుండటంతో కచ్చితంగా అనేక అనుమానాలు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఈ ఆరోపణలు ఎక్కువయ్యాయి. దీనిపై కవిత కూడా వాటికి ఆజ్యం పోసేలా మాట్లాడారు. ఇలాంటి పుకార్లకు పార్టీ అధినాయకత్వమే చెక్ పెట్టాలని అన్నారు. తామంతా కేసీఆర్ సైనికులం అని చెప్పుకొచ్చారు. కొన్ని రోజుల తర్వాత ప్రెస్‌మీట్ పెట్టిన హరీష్‌రావు కూడా అదే సమాధానం చెప్పారు. తామంతా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజల కోసం పోరాడుతున్నామని అన్నారు. కేసీఆర్ ఏం చెబితే దాని కోసం పని చేస్తామని అన్నారు. కేటీఆర్‌కు నాయకత్వం అప్పగించినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన నాయకత్వంలో వర్క్ చేస్తామన్నారు.
హరీష్‌రావు, కవిత స్టేట్మెంట్స్ అలా ఇవ్వడమే కాకుండా కేటీఆర్ కూడా మరో అడుగు ముందుకేశారు. నేరుగా హరీష్‌రావు ఇంటికెళ్లి సమావేశమయ్యారు. పార్టీలో ఎలాంటి బేధాభిప్రాయాలు లేవని కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే దీనిపై దుష్ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ఇచ్చిన హామీలపై చర్చ జరగకుండా, మొన్న వరంగల్ సభ విజయవంతపై చర్చ జరగకుండా ఉండేందుకు ఇలాంటి ఎత్తులు వేస్తున్నారని అంటున్నారు.
ఇప్పుడు కేటీఆర్, హరీష్‌రావు సమావేశంపై కూడా కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. ఎప్పుడూ లేనంత ప్రేమ ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నిస్తోంది. ప్లీనరీలో హరీష్‌రావు పక్కన పెట్టారని దాన్ని కవర్ చేసుకోవడానికే కేటీఆర్ వెళ్లాలన ఆరోపిస్తున్నారు. హరీష్‌రావు, కవిత వేర్వేరు పార్టీలు పెడతారనే ప్రచారంలో ఉన్నందునే సడెన్‌గా కేటీఆర్ చర్చలు జరిపారని అన్నారు. గతంలో ఫంక్షన్‌లు జరిగినా ఎలాంటి వేడుకలు జరిగినా కేటీఆర్ వెళ్లలేదని గుర్తు చేస్తున్నారు. బీఆర్ఎస్‌పై వస్తున్న ఆరోపణలను తమకు అనుకూలంగా మార్చుకుంటోంది బీజేపీ. కచ్చితంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారని.... సమీప భవిష్యత్‌లో కచ్చితంగా సీఎంగా కేసీఆర్ ప్రమాణం చేయబోతున్నారని అందుకు కాంగ్రెస్‌తో ఒప్పందం జరిగిందని ఆరోపిస్తోంది బీజేపీ.

## ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

మొదటిపేజీ తరువాయి..



మోడీ హెచ్చరించారని అన్నారు. ప్రధాని మోదీ ఉగ్రవాదుల అంతు చూస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పాక్‌తో పోరులో భారత సైన్యం చరిత్ర రాసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. భాజపా నిర్వహించే తిరంగా యాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచే ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసింది. పాక్ ఆర్మీకి చెందిన 11 కీలకమైన స్థావరాలను మన దేశ సైనికులు ధ్వంసం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో శనివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అంబేడ్కర్ విగ్రహం నుంచి మిలటరీ ట్యాంక్ వరకు ఈ యాత్ర ఉంటుందన్నారు. అనేక మంది ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొనబోతున్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్రలో ఎమ్మెల్యేలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇది సైనికులకు ఆత్మస్థయిర్యం నింపేలా, వారికి మద్దతుగా చేస్తున్నదని అన్నారు. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. ఇకపోతే ఈ దాడితో భారత సైనికపాటవాన్ని ప్రపంచం గుర్తించిందని అన్నారు.

# జిల్లా యంత్రాంగం పూర్తిగా ధాన్యం సేకరణ పై దృష్టి పెట్టాలి

### రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాడ ఉత్తంకుమార్ రెడ్డి

### జిల్లాలో 8 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొత్తం పూర్తి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మే 16(ప్రజాజ్యోతి ప్రతినిధి):
నల్గొండ జిల్లాలో గత రబీతో పోలిస్తే ఈ రబీలో 160 శాతం ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్



ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాడ ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో రబీ ధాన్యం సేకరణ పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లాలో ధాన్యం సేకరణ వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ జిల్లాలో ఈ రబీలో 5 లక్షల 57 వేల మెట్రిక్ టన్ను ధాన్యం వస్తుందని అంచనా వేయడం జరిగిందని, ఇప్పటివరకు 70 నుండి 80% ధాన్యాన్నీ కొనుగోలు చేశామని, సుమారు 5 లక్షల 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు తెలియజేశారు. మరో 22,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉందని చెప్పారు. గత సంవత్సరం ఇదే సమయానికి రబీలో 3 లక్షల 3498 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 5 లక్షల 14 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 160 శాతం ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులు, టార్పాలిన్ల సమస్యలు లేవని, మొదట్లో రైతులు ధాన్యాన్ని తూర్పారబట్టకుండా తీసుకురావడం వల్ల సమస్య ఉండేదని, ఇప్పుడు ఎలాంటి సమస్యలు లేవని వెల్లడించారు. జిల్లాలో 8 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొత్తం పూర్తికానున్నట్లు తెలిపారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఒకే మిల్లుకు పంపించకుండా జిల్లాలోని అన్ని మిల్లులకు సమానంగా పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల మిల్లర్లకు ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ధాన్యం సేకరణ పై పత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలకు ఎప్పటికప్పుడు వివరణలు ఇస్తున్నామని, అంతేకాక తనతో పాటు, అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారులు, తహసిల్దారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. అంతకుముందు రాష్ట్ర పౌరసరఫరాలు, ఇరిగేషన్ శాఖ మంత్రి నాలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకించి ఈ రబీ సీజన్లో మాత్రం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అందువలన రైతులెవరు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లుగానే రబీలో ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని ,ఈ సంవత్సరం రబీలో 57 లక్షల ఎకరాలలో వరి ధాన్యం సాగు చేయటం జరిగిందని, సన్నధాన్యం పండించిన రైతులను ప్రోత్సహించేందుకు గాను సన్నధాన్యానికి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నదని, ధాన్యం అమ్మిన రైతుల వివరాలను



ట్యాబ్ ఎంట్రీ చేసిన 48 గంటల్లో వారి బ్యాంకు ఖాతాలో ధాన్యం అమ్మిన డబ్బులు జమ చేస్తున్నామని చెప్పారు. రానున్న పది, పదిహేను రోజులు జిల్లా యంత్రాంగం పూర్తిగా ధాన్యం సేకరణ పై దృష్టి పెట్టాలని, అవసరమైన చోట అదనపు లారీలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా అవసరం అయితే స్థానికంగా కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, అలాగే మధ్యంతర గోదాంలను సైతం ఉపయోగించుకోవాలని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు ఎదురవకుండా జిల్లా కలెక్టర్లు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, రానున్న వారం, పది రోజులు పూర్తి అప్రమత్తంగా ఉండి ధాన్యాన్ని సేకరించాలని చెప్పారు. వాతావరణాన్ని బట్టి జిల్లా అధికారులు ముందుగానే చర్యలు చేపట్టాలన్నారు. మిల్లర్లు తరుగు పేరుతో ధాన్యాన్ని తీయకుండా చూడాలన్నారు.కొన్నిచోట్ల ట్రాన్స్పోర్ట్ సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీని ద్వారా ధాన్యం కొనుగోలు జాప్యం జరగడానికి వీలులేదని అన్నారు. జిల్లా కలెక్టర్లు , అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దాన్యం సేకరణను జిల్లా అధికారులు సీరియస్ గా తీసుకోవాలని, 40 కేజీల బ్యాగు తక్కువగా వస్తున్నదని ఆరోపణలు ఉన్న దృష్ట్యా ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ట్రాన్స్పోర్ట్ సమస్యలు లేకుండా ట్రాన్స్పోర్ట్ శాఖ తరఫున తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ ధాన్యం సేకరణకు సంబంధించి పత్రికలలో వ్యతిరేక వార్తలు వచ్చినప్పుడు తక్షణమే స్పందించి వివరణలు ఇవ్వాలని తెలిపారు. అంతేకాకుండా ముందుగానే ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ప్రెస్ నోట్, ప్రెస్ మీట్ ల ద్వారా సమాచారం అందించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, యజ్ఞంలా దాన్యం సేకరణ పెద్ద ఎత్తున చేయడం జరుగుతున్నదని, దీని ద్వారా ఎన్నో వేల మంది రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నదని, ఇందుకుగాను పెద్ద ఎత్తున నిధులు కూడా ఖర్చు చేస్తున్నదని, ఏవైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని, అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు ఇబ్బంది పడకుండా ముందే సిద్ధంగా ఉండాలని, రాష్ట్రప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని సైతం ఈ సీజన్లో కొనుగోలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, రైతులు పండించిన ప్రతి గింజను కొనడమే కాకుండా, చెల్లింపులు కూడా వెంటనే చేయించడం జరుగుతున్నదని, రానున్న 15 రోజుల్లో పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, మార్కెటింగ్ శాఖ ఏ డి ఛాయదేవి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపాం

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ అధికారులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ.. ’ ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. ఇప్పటి వరకు చూసిందంతా ట్రైలర్ మాత్రమే. సరైన వైమానిక దళ సైనికులతో సమావేశమైన కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి వచ్చిన నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలో ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తుందన్నారు. అప్పు చేసి మరీ దాయాది దేశం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు రూ.14 కోట్ల ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టు-కొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని కోరారు.



సమయం వచ్చినపుడు ప్రపంచం మొత్తానికి పూర్తి సినిమా చూపిస్తాం. పాకిస్తాన్‌ను ఇప్పుడు ప్రొబేషన్ పీరియడ్‌లో పెట్టాము. పాక్ తన బుద్ధి మార్చుకుంటే పర్లేదు. లేకపోతే కఠినమైన శిక్షలు వేస్తాం’ అని అన్నారు. ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏయిర్‌ఫోర్స్ అధికారుల పని తీరును పొగడటానికి తనకు మాటలు సరిపోవటం లేదన్నారు. యావత్ దేశం తరపునుంచి మరోసారి ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాకిస్తాన్ గడ్డమీద ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను మీరు ఎలా ధ్వంసం చేశారో ప్రపంచం మొత్తం చూసింది. తర్వాత కూడా వారి ఏయిర్‌బేస్‌లను ధ్వంసం చేశారు. భారత్ యుద్ధ నియమాలు, టెక్నాలజీ మారిందని ప్రపంచానికి మీరు చాటి చెప్పారు. ధైర్య, సాహసాలకు ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ ప్రతీకగా నిలిచింది. ఏయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌కు నా కృతజ్ఞతలు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు’ అంటూ పొగడ్తల వర్షం కురిపించారు.గురువారం జమ్మూకాశ్మీర్ పర్యటనలో భాగంగా పాకిస్తాన్‌పై ఫైర్ అయ్యారు. పాకిస్తాన్ దగ్గర ఉన్న అణు బాంబులను లాక్కోవాలని ఇంటర్ నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశారు. పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తుందని.. తేడా వస్తే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గుజరాత్‌లోని భుజ్ భవిష్యత్తులోనూ ఆ దేశానికి ఎలాంటి సహాయం అందించొద్దని కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌కు భారత్ అర్థరాత్రి ఉదయపు వెలుగు ఎలా ఉంటు-ందో చూపించిందని.. మన సైనికుల పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారని రాజ్‌నాథ్ అన్నారు. ఈ ఆపరేషన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణి శక్తిని దాయాది దేశం కూడా అంగీకరించిందని పేర్కొన్నారు. భుజ్ వైమానిక స్థావరం అనేక పాకిస్థాన్ డ్రోన్‌లను కూల్చడాన్ని ప్రస్తావిస్తూ..సైన్యాన్ని ప్రశంసించారు. 1965లోనూ పాకిస్థాన్‌పై మన విజయానికి భుజ్ సాక్షిగా నిలిచిందని గుర్తు చేశారు. ఇదిలావుంటే ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ. 8,540 కోట్లు-) ఆ దేశానికి మంజూరయ్యాయి. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు-ప్రకటించారు. భారత్ చేసిన వైమానిక దాడుల్లో 14 మంది మసూద్ కుటు-ంబసభ్యులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని ఆ దేశ ప్రధాని పేర్కొన్నారు. ఈ క్రమంలో కేవలం మసూద్ కుటు-ంబానికి రూ.14 కోట్లు- చెల్లించే అవకాశం ఉంది. అదనంగా భారత్ దాడుల్లో ధ్వంసమైన ఇళ్లను పునర్నిర్మిస్తామని పాక్ ప్రధాని హామీ ఇచ్చారు.

## 2025లో భారత్ జీడీపీ వృద్ధి 6.3 శాతం అంచనా

మొదటిపేజీ తరువాయి..

చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉంది’ అని %ఖచీ% ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం పేర్కొంది. వాణిజ్య ఉద్రిక్తతలు పెరగడం, విధానపరమైన అనిశ్చితి నెలకొనడం లాంటి సమస్యలు తలెత్తడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రమాదకర పరిస్థితిలో ఉంది. ఇటీవల %ఖూ% సుంకాల రేటును పెంచడంతో.. ఉత్పత్తి ఖర్చులు పెరిగాయి. ఇది గ్లోబల్ సప్లై చైన్‌ను



దెబ్బ తీసింది. అలాగే ఆర్థిక సంక్షోభం ముప్పు వాటిల్లింది.రిపోర్ట్ ఓ అంచనా అయినప్పటికీ.. భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉందని.. దీనికి స్థిరమైన వినియోగం, ప్రభుత్వ వ్యయం మద్దతు ఇస్తోందని నివేదిక పేర్కొంది. 2024లో 7.1 శాతంగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ 2025లో 6.3 శాతం వృద్ధి చెందుతుందని అంచనా. ‘యునైటెడ్ స్టేట్స్ సుంకాలు వస్తు ఎగుమతులపై ప్రభావం చూపుతున్నప్పటికీ, ప్రస్తుతం మినహాయింపు పొందిన రంగాలు %-% ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఎనర్జీ, రాగిగా ఉన్నాయి. ఇవి ఆర్థిక ప్రభావాన్ని పరిమితం చేయవచ్చు. అయితే ఈ మినహాయింపులు శాశ్వతంగా ఉండకపోవచ్చు’ అని ఐరాస పేర్కొంది.2025లో భారతదేశానికి 6.3 శాతం వృద్ధి అంచనా.. ఈ సంవత్సరం జనవరిలో ప్రచురించబడిన %ఖచీ% ప్రపంచ ఆర్థిక పరిస్థితి ప్రాస్పెక్ట్స్ 2025(6.6 శాతం) కంటే కొంచెం తక్కువే అయినప్పటికీ.. 2026కి భారతదేశ %+ఱూ% వృద్ధి 6.4 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. భారతదేశంలో స్థిరమైన ఆర్థిక పరిస్థితుల మధ్య నిరుద్యోగం చాలావరకు స్థిరంగా కొనసాగుతోంది. భారతదేశంలో ద్రవ్యోల్బణం 2024లో 4.9 శాతం నుంచి 2025లో 4.3 శాతానికి తగ్గుతుందని కేంద్ర బ్యాంకు టార్గెట్ రేంజ్‌లోనే ఉంటుందని నివేదిక పేర్కొంది. తగ్గుతున్న ద్రవ్యోల్బణం దక్షిణాసియా ప్రాంతంలోని చాలా కేంద్ర బ్యాంకులు 2025లో ద్రవ్య సడలింపును ప్రారంభించడానికి లేదా కొనసాగించడానికి అనుమతించింది. ఫిబ్రవరి 2023 నుంచి తన పాలసీ రేటును 6.5 శాతం వద్ద స్థిరంగా ఉంచిన భారత రిజర్వ్ బ్యాంక్, ఫిబ్రవరి 2025లో తన సడలింపు సైకిల్ ప్రారంభించిందని నివేదిక పేర్కొంది. అదే సమయంలో, బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంక ప్రభుత్వాలు %×వీఖీ% మద్దతు ఉన్న కార్యక్రమాల కింద ఆర్థిక ఏకీకరణ, ఆర్థిక సంస్కరణలను కొనసాగించాలని భావిస్తున్నాయి. ప్రపంచ %+ఱూ% వృద్ధి ఇప్పుడు 2025లో కేవలం 2.4 శాతంగా అంచనా వేస్తుండగా.. ఇది 2024లో 2.9 శాతంగా ఉంది. ప్రపంచ ఆర్థిక వృద్ధి 2025కి 2.4 శాతంగా, 2026కి 2.5 శాతంగా అంచనా వేసింది ఐరాస. ఇక అమెరికాలో వృద్ధి 2024లో 2.8 శాతం నుంచి 2025లో 1.6 శాతానికి గణనీయంగా తగ్గుతుందని అంచనా వేశారు. అధిక సుంకాలు, విధాన అనిశ్చితి ప్రైవేట్ పెట్టుబడి, వినియోగంపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. ఈ సంవత్సరం చైనా వృద్ధి 4.6 శాతానికి మందగించవచ్చని అంచనా. ఇది వినియోగదారుల సెంటిమెంట్‌ను, ఎగుమతి ఆధారిత తయారీలో అంతరాయాలు, కొనసాగుతున్న ఆస్తి రంగ సవాళ్లను ప్రతిబింబిస్తుంది. బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికాతో సహా అనేక ఇతర ప్రధాన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు కూడా వాణిజ్యం బలహీనపడటం, పెట్టుబడులు మందగించడం, వస్తువుల ధరలు తగ్గడం వల్ల వృద్ధి తగ్గుదలలను ఎదుర్కొంటున్నాయి. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలకు, ఈ ఆర్థిక అనిశ్చిత ఉద్యోగాలను సృష్టించడం, పేదరికాన్ని తగ్గించడం, అసమానతలను పరిష్కరించే అవకాశాలను దెబ్బతీస్తుందని ఐరాస పేర్కొంది. 2024లో 4.5 శాతం నుంచి 2025లో 4.1 శాతానికి వృద్ధి మందగించవచ్చని అంచనా వేశారు.

## ఇస్రో మరో ముందడుగు..

మొదటిపేజీ తరువాయి..

(%జుూూ..09) =×ూూు-1దీ% ఉపగ్రహాన్ని నింగికి పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు అన్ని పనులు పూర్తి చేశారు. పిఎస్ఎల్వీ సి 61 రాకెట్ ను నాలుగు దశలుగా శాస్త్రవేత్తలు నిర్మించారు. ఈ ప్రయోగం ద్వారా భారత దేశానికి చెందిన %జుూూ-09 (=×ూూు-1దీ) జ+ఖ ాూు, ాజుూ్రూ%-1 అనబడే మూడు ఉపగ్రహలను, అంతేకాకుండా %ఖూ% కు చెందిన %్ూనూజుచీ×శ ాూు% అదేవిధంగా %్ూూూాచీణ% దేశానికి చెందిన %ూూఔూ%-1 ఉపగ్రహాలను 529 కిలోమీటర్ల ఎత్తున ఉన్న %ాఖచీ ర్చీజఎ=ాచీూ ా=దీ×ు% సూర్యానువర్తన కక్ష లోకి ఈ ఉపగ్రహాలను విజయవంతం గా పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు పనులు పూర్తి చేసి ఇస్రో 101 వ రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు..అయితే గత ఏడాది చివరలో పిఎస్ఎల్వీ సి 60 రాకెట్ ప్రయోగం జరిగిన తర్వాత ఇన్నాళ్లకు ఇస్రో మరో %జూంశ్రీజ%61 రాకెట్ ను షార్ లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుండి ఈ నెల 18న ఉదయం 5.59 నిమిషాలు కు ఈ రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా ప్రయోగించేందుకు ఇస్రో సర్వం సిద్ధమైంది. అయితే ఇస్రో 100 వ రాకెట్ ప్రయోగం ద్వారా జిఎస్ఎల్వి ఎఫ్ 15 ప్రయోగించి ఘనవిజయాన్ని



సాధించి ఉంది. ఇది ఇలా ఉంటే 101 వ రాకెట్ ప్రయోగం ద్వారా పిఎస్ఎల్వీ సి 61 రాకెట్ ప్రయోగాన్ని ప్రయోగించి దేశ సరిహద్దుల్లో ఇటీవల నెలకొన్న కొన్ని ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇస్రో ఈ నిఘా ఉపగ్రహమును అవసరాన్ని గుర్తించి చకచకా పనులు పూర్తిచేసి ఈ నెల 18వ తేదీన ఉదయం 5.59 ని,,లకు తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుండి ఈ %జూంశ్రీజ% 61 రాకెట్ ప్రయోగాన్ని జరిపేందుకు ఇప్పటికే ఇస్రో శాస్త్రవేత్తలు రాకెట్ ప్రయోగ పనులను పూర్తి చేశారు .ఇస్రో ప్రస్తుతం 1710 కేజీలు బరువు కలిగిన ఈ ఓ ఎస్ 09 ఉపగ్రహంను ఇస్రో శాస్త్రవేత్తలు నిర్దేశిత కక్ష్యలోకి పంపనుంది. %జుూూ%.09 పేరుతో ప్రయోగిస్తున్న %=×ూూు..1దీ% భూ పరిశీలన ఉపగ్రహం కూడా అత్యంత శక్తివంతంగా దేశ సరిహద్దు ప్రాంతాలను అందులో ఉగ్రవాద కదలికలను రాత్రి పగలు తేడా లేకుండా పసికట్టే సామర్థ్యం కలిగి ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికే వెల్లడించారు. వచ్చే ఐదేళ్లలో ఇస్రో దేశ రక్షణ కోసం కనీసం 52 నిఘా ఉపగ్రహాలను భూకక్షలోకి ప్రవేశపెట్టి భారతీయ రక్షణ రంగానికి విలువైన సేవలు అందించేందుకు ఇస్రో సైంటిస్టులు అహర్నిశలు శ్రమిస్తున్నారు.. శత్రువుల పనితీరును పసిగట్టేందుకు, సరిహద్దులను పర్యవేక్షించేందుకు ,సైనిక కార్యకలాపాల సమయంలో త్రివిధ దళాలకు సాయపడేందుకు ఈ %జుూూ-09 ాూు% ఉపయోగపడుతుందని ఇస్రో వర్గాలనుంచి సమాచారం. అందుకే ప్రస్తుతం ఈ %జుూూ%..09 ఉపగ్రహ ప్రయోగంపై దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industri
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967